ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

24-11-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 296 పేజీలు: 8+4 వెల: 8.00

26న 'మహా' సిఎం ప్రమాణ స్వీకారం 5

15 రాష్ట్రాల ఉప ఎన్నికల్లో ఎన్డీయేదే హవా 7

# ఎవరిది వారికే

## అన్న మెజారిటీని బ్రేక్ చేసిన ప్రియాంక

వయనాడ్‌లో 4.08 లక్షల ఓట్ల మెజారిటీతో గెలుపు



**వాయనాడు, నవంబరు 23:** ఎన్నికల రాజకీయాల్లోకి ప్రవేశించి అరంగేట్రంలోనే అపూర్వ విజయం సాధించి ప్రియాంక గాంధీ వాద్రా పార్లమెంటులోకి అడుగుపెడుతున్నారు. గాంధీనెహ్రూ కుటుంబం వారసురాలిగా రాజకీయాలకు పరిచయమైన ప్రియాంక తొలిసారి ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీచేసి ఘనవిజయం సాధించారు. నానమ్మ ఇందిరాగాంధీ పోలికలతో నేత చీరల్లోప్రచారకర్తగా ప్రారంభించిన ఆమె రాజకీయ ప్రయాణం >>2



## ఏక్‌హైతో సేఫ్‌హై

అదే ఇపుడు దేశంలో మహామంత్రం

బిజెపి నేతల సంబురాల సభలో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,నవంబరు 23:** దేశవ్యాప్తంగా ఇపుడు మహామంత్రంగా ఏక్‌హైతో సేఫ్‌హై నినాదం పనిచేస్తోందని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. మహారాష్ట్రలో బిజెపి భారీ మెజార్టీతో విజయం సాధించడంతో బిజెపి కేంద్ర కార్యాలయంలో జరిగిన ఆనందోత్సాహాల సభకు మోడీ హాజరయ్యారు. బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపినడ్డా అధ్యక్షతన జరిగిన ఈ సభలోమోడీ మాట్లాడుతూ మహారాష్ట్రలో అభివృద్ధి, సుపరిపాలన, నిజమైనసామాజిక న్యాయమే >>2



## మహాయుతికే మళ్లీ 'మహా' పట్టం

మూడింట రెండు వంతుల మెజారిటీతో ఎన్డీయే కూటమి మహా ప్రభంజనం

**బిజెపికి అత్యధికంగా 132 సీట్లు, రెండు, మూడు స్థానాల్లో షిండే శివసేన, అజిత్ ఎన్సీపి.. కాంగ్రెస్ 10 సీట్లకే పరిమితం**

| | |
|---|---|
| మహారాష్ట్ర | 288 |
| మహాయుతి | 235 |
| మహావికాస్ అఘాడి | 49 |
| ఇతరులు | 4 |

**ముంబయి, నవంబరు 23:** మహారాష్ట్ర ఎన్నికల్లో అందరి ఎగ్జిట్‌పోల్స్ అంచనాలకు అనుగుణంగానే మహాయుతి హవా చాటిచెప్పింది. కూటమిలోని అన్ని పార్టీలకంటే బిజెపిఅత్యధిక స్థానాలు గెలిచింది.మొత్తం 288 స్థానాలకుగాను మహారాష్ట్రలో బిజెపి ఆద్వర్యంలోని >>2



## గిరిజన కోట సోరెన్‌దే

56 స్థానాలతో మెజార్టీ మార్కు దాటిన జెఎంఎం కూటమి.. బిజెపి 24 సీట్లకే పరిమితం

ఎగ్జిట్ పోల్స్‌ను తారుమారు చేసిన ఫలితాలు

**రాంచి, నవంబరు 23:** గిరిజన కోటలో మళ్లీ జార్ఖండ్‌ముక్తిమోర్చా అధినేత జయకేతనం ఎగురవేసారు. మొత్తం 81 అసెంబ్లీ స్థానాలున్న జార్ఖండ్ రాష్ట్రంలో రెండు విడతలుగా జరిగిన ఎన్నికల్లో జెఎంఎం కూటమి 56 స్థానాల్లో గెలిచి మ్యాజిక్‌మార్కునుసైతం దాటేసింది. బిజెపి కేవలం 24 స్థానాలకే పరిమితం కాగా ఇతరులు ఒక్కస్థానంలో మాత్రమే గెలిచారు. ఎన్నికలకుముందు ఈడీకేసులతో అరెస్టు అయి తర్వాత బెయిల్‌పై వచ్చి మళ్లీ సీఎం పగ్గాలుచేపట్టిన జార్ఖండ్ సీఎం హేమంత్‌సోరెన్ రాష్ట్రంపై తన పట్టును మరోసారి నిరూపించారు. ఈడీ కేసులు అరెస్టులు తిరుగుబాట్లు, ప్రత్యర్థుల వ్యూహాలు వంటి అనేక సవాళ్లు ఎదుర్కొన్న జెఎంఎం ఎగ్జిట్‌పోల్ అంచనాలను తల్లకిందులుచేసూనత సూపర్‌హిట్‌కొట్టింది. హేమంత్, కల్పనాల జోడీ అనూహ్య విజయం సాధించింది. భాగస్వామ్య ప్రధాన పార్టీ కాంగ్రెస్ ఆశించిన మద్దతు ఇవ్వకున్నా సంక్షేమపథకాలు, ఆదివాసి సెంటిమెంట్‌పైనే విశ్వాసం పెంచుకున్న సోరెన్‌ప్రభుత్వం అనుకూల ఫలితాలుసాధించింది. హేమంత్‌అరెస్టును రాజకీయ ప్రేరేపితచర్యగా ఆరోపించి విజయం సాధించింది. ఆదివాసి సెంటిమెంట్ తనవైపునకు తిప్పుకోవడంతోపాటు మహిళలకు నెలనెలా వెయ్యిరూపాయలు ఇచ్చే ముఖ్యమంత్రి మైయ్యాసమ్మాన్‌యోజన భారీ లాభం చేకూర్చింది. ఈ మొత్తం 2500కు పెంచుతామని సోరెన్‌ప్రకటించింది. సర్నాను ప్రత్యేక మతంగా గుర్తించాలని కేంద్రానికి లేఖరాయడం కూడా కలిసొచ్చింది. >>2

| | |
|---|---|
| జార్ఖండ్ | 81 |
| జెఎంఎం + కాంగ్రెస్ | 56 |
| బిజెపి కూటమి | 24 |
| ఇతరులు | 1 |

1 నుంచి 9వ తేదీ దాకా ప్రజాపాలన

# విజయోత్సవాలు

4న పెద్దపల్లిలో నిరుద్యోగ యువతతో భారీ సభ

7, 8, 9 తేదీల్లో సెక్రెటేరియట్, ట్యాంక్‌బండ్, నెక్లెస్‌రోడ్‌లో వేడుకలు

నిర్వహణ, ఏర్పాట్లపై సమీక్ష జరిపిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



శనివారం హైదరాబాద్‌లో విజయోత్సవాలపై నిర్వహించిన సమీక్షలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబరు23:** డిసెంబర్ 1వ తేదీ నుంచి 9వ తేదీ వరకు రాష్ట్రమంతటా పండుగ వాతావరణం వెల్లివిరిసేలా ప్రజా పాలన విజయోత్సవాలు జరుపుకోవాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. విజయోత్సవాల నిర్వహణకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అన్ని శాఖలు ఈ ఉత్సవాల్లో భాగస్వామ్యం పంచుకోవాలని చెప్పారు. తొలి ఏడాదిలో ప్రభుత్వం సాధించిన విజయాలతో పాటు భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాల ప్రణాళికను ప్రజలకు వివరించాలని సూచించారు. శనివారం సాయంత్రం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలన విజయోత్సవాల నిర్వహణ, ఏర్పాట్లపై అన్ని శాఖల ముఖ్యకార్యదర్శులు, ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు.విజయోత్సవాల్లో భాగంగా వరంగల్లో ఈనెల 19న మహిళా శక్తి సంఘాలతో ఏర్పాటు చేసిన సభ విజయవంతమైందని సిఎం... అధికారులను అభినందించారు. ఈనెల 30వ తేదీన మహబూబ్‌నగర్‌లో ఏర్పాటుచేసే రైతుసదస్సుకు అవసరమైనఏర్పాట్లు చేయాలని >>2



## చిన్న కాళేశ్వరానికి 571 కోట్లు

రెండేళ్లలో 45 వేల ఎకరాలకు సాగునీరు: మంత్రి ఉత్తమ్

**హైదరబాద్, నవంబరు 23,ప్రభాతవార్త:** చిన్న కాళేశ్వరంలోని ముక్తేశ్వర్ ఎత్తిపోతల పథకం పనులకు రూ. 571.57 కోట్ల పరిపాలన అనుమతి లభించినట్టు సమీక్ష అనంతరం మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. శనివారం ఎర్రమంజిల్ జలసౌథలో నీటి పారుదల, పౌరసరఫరాల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబుల సమక్షంలో ఉన్నతాధికారులతో సమీక్ష జరిగింది. మొత్తం 45వేల ఎకరాలకు సాగునీరు, అర టీఎంసీ నీటినిమంచి నీటి సరఫరాకోసం వినియోగించనున్నట్టు ఆయన తెలిపారు. గోదావరి నుంచి అప్రోచ్ కెనాల్ ద్వారా నీటిని తరలించి కన్నెపల్లి వద్ద ఒకటో పంప్ హౌజ్ ద్వారా 4.2 టిఎంసీల నీరు దిగువన రెండో పంప్ హౌజ్ కు నీరు సరఫరా అవుతుంది. మొదటి పంపు హౌజ్ సెకనుకు 600 క్యూబిక్ ఫీట్ల నీటిని ఎత్తిపోస్తుంది. అక్కడి నుంచి మందిరం చెరువు, ఎర్ర చెరువుకు నీటి సరఫరా జరుగుంది. మిగిలిన నీరు రెండో పంపు హౌజ్ కు చేరుతుంది. కాటారంలో ఏర్పాటు చేసే రెండో పంపుహౌజ్ ద్వారా గారెపల్లి,పోలారం,తాండ్ర, యెల్లాపూర్, కొత్తపల్లి, రుద్రారం, ధన్వాడ, ఆదివారం పేట, గుమ్మలపల్లి, వీరాపూర్, గూడూర్ చెరువులకు గోదావరి జలాలు చేరతాయి. ఈ పథకంలో భాగంగా ఎర్ర చెరువు సామర్థ్యాన్ని పెంచుతారు. వరదకు తెగిపోయిన రుద్రారం చెరువు గండిని పూడ్చి బలోపేతం చేసే పనులు కూడా పూర్తి కావచ్చాయి ఆచప తెలిపారు.మంథని శాసనసభ నియోగవర్గం పరిధిలోని 63 గ్రామాలను సస్యశ్యామలం చేయగల చిన్న కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో మిగిలిపోయిన పనులను పూర్తి చేసేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. 2007లో ప్రారంభమైన ఈ ప్రాజెక్టు పనులు ఇప్పటిదాకా 75శాతం పూర్తయ్యాయి. ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చొరవతో రాష్ట్ర ప్రభుత్వం ఈ ఎత్తపోతల పథకాన్ని తక్షణం పూర్తి చేయాలసిన ప్రాజెక్టుల జాబితాలో చేర్చింది అని అన్నారు. రానున్న రెండేళ్లలో చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేసి చెరువుల ద్వారా సాగునీరు అందించాలని నీటి పారుదల శాఖ లక్ష్యంగా పెట్టుకుంది. శ్రీరాంసాగర్ నీటితో 28 వేల ఎకరాల ఆయకట్టు ప్రస్తుతం మంథని నియోజకవర్గంలో శ్రీరాంసాగర్ జలాలతో 28,800 ఎకరాలకు సాగునీరు అందుతోంది. డి83 డిస్ట్రిబ్యూటరీ కెనాల్ ద్వారా గుండారం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ లోకి గోదావరి జలాలు చేరుకుంటాయి. >>2

## హైదరాబాద్‌కు 20 టిఎంసిల గోదావరి నీరు

వచ్చే నెల 1వ తేదీలోగా టెండర్లు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు23:** హైదరాబాద్ నగరానికి 20 టీఎంసీల గోదావరి జలాలు అవసరమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఇందుకు సంబంధించి సమగ్ర నివేదిక తయారు చేయాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. శనివారం జూబ్లీహిల్స్ నివాసంలో జలమండలి, ఇరిగేషన్ ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. సమీక్షలో మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిషోర్, జలమండలి ఎండీ అశోక్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ సెక్రటరీ ప్రశాంత్ జె. పాటిల్ తదితరులు పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కొండపోచమ్మ, మల్లన్న సాగర్ ప్రాజెక్టుల నుంచి నీటి తరలింపు పైన సమగ్ర నివేదిక తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. ఏప్రాజెక్టునుంచి నీటి తరలింపునకు ఎంత వ్యయం అవుతుంది, నీటి లభ్యత పైన పూర్తి అధ్యయనం చేయాలని సూచించారు. వచ్చే నెల ఒకటో తేదీ వరకు టెండర్లకు వెళ్లేలా కార్యాచరణ రూపొందించాలన్నారు. మిషన్ భగీరథ అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు.

## హిందీ మహావిద్యాలయ కాలేజీకి గుర్తింపు రద్దు



అటానమస్ హోదాను రద్దు చేయాలని యుజిసికి సిఫారసు

కాలేజీ అక్రమాలపై నిగ్గు తేల్చిన ఒయు విచారణ కమిటీ

విద్యాప్రమాణాలు, నిబంధనల విషయంలో రాజీలేదు

స్పష్టం చేసిన ఒయు విసి ప్రొఫెసర్ కుమార్

**హైదరాబాద్, నవంబరు 23, ప్రభాతవార్త:** ఉస్మానియా విశ్వవిద్యాలయం పరిధిలోని ఒక అటానమస్ హోదా కలిగిన ప్రైవేటు కాలేజీపై యూనివర్సిటీ సీరియస్ యాక్షన్ తీసుకుంది. యూనివర్సిటీ అనుబంధ గుర్తింపును రద్దు చేస్తూ .. 2025-26 విద్యాసంవత్సరంలో ఈ కాలేజీకి యూజీ కోర్సులకు అనుమతి ఇవ్వకుండా నిర్ణయం తీసుకుంది. దాంతోపాటు కాలేజీకి ఉన్న అటానమస్ హోదాను రద్దు చేయాలని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్‌కి సిఫారసు చేయాలని ప్రభుత్వానికి లేఖ రాయాలని నిర్ణయించింది. నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థుల విద్యా ధృవీకరణ పత్రాలను పోర్జరీ చేసిన హిందీ మహావిద్యాలయ కళాశాలపై ఓయూ కఠిన చర్యలకు దిగింది. నిబంధనలకువిరుద్ధంగా ఉత్తీర్ణులైన విద్యార్థులను ఫెయిలైనట్లుగా, ఫెయిలైన విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు తప్పుడు సమాచారాన్ని అందించిన హిందీ మహావిద్యాలయ అనుబంధ గుర్తింపును రద్దు చేస్తూ ఉస్మానియా విశ్వవిద్యాలయం సంచలన నిర్ణయం తీసుకుంది. 2019 -2022 విద్యాసంవత్సరానికి సంబంధించి యూజీ ఆరో సెమిస్టర్ పరీక్షల్లో ఫెయిలైన 49మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లుగా, ఉత్తీర్ణులైన 5గురు విద్యార్థులు ఫెయిలైనట్లుగా తారుమారు చేసిన జాబితాను ఓయూ పరీక్షల నియంత్రణ(సీవోఈ) కార్యాలయానికి హిందీమహావిద్యాలయ సమర్పించింది.సదరు విద్యాసంస్థ టీఆర్(ట్యాబులేషన్ రికార్డ్స్) రికార్డులపై అనుమానం రావటంతో... ఓయూ అధికార యంత్రాంగం సమగ్ర విచారణకు ఆదేశించింది. మూడు దఫాలుగా >>2

## పోలీసులు కొట్టారా?

ఏమని బెదిరించారు?

రోటిబండ తండాను సందర్శించిన ఎన్‌హెచ్‌ఆర్‌సి బృందం

భూ సేకరణ పేరుతో తమను వేధించారని ఫిర్యాదు చేసిన బాధితులు



శనివారం రోటిబండ తండాలో బాధితుల నుంచి వివరాలు సేకరిస్తున్న ఎన్‌హెచ్‌ఆర్‌సి బృందం

**దుద్యాల్, నవంబర్ 23, ప్రభాతవార్త:** వికారాబాద్ జిల్లా దుద్యాల మండలంలోని లగచర్ల, హకీంపేట్, పోలేపల్లి, పులిచర్లకుంట తండా, రోటిబండ తండా గ్రామాలలో ఫార్మా కంపెనీ కోసం భూసేకరణ పేరుతో ప్రజాభిప్రాయ సేకరణకు ఈ నెల11న లగచర్ల గ్రామానికి జిల్లా కలెక్టర్, మిగతా అధికారులు వెళ్లిన సందర్భంగా అధికారులపై రైతుల దాడి ఘటన పాఠకులకు విదితమే. ఈ నేపథ్యంలో జాతీయ మానవ హక్కుల కమిషన్ కేసును సుమోటోగా స్వీకరించడం జరిగింది. ఘటన జరిగిన రోజు రాత్రి పోలీసులు కరెంటు, నెట్‌ఆఫ్ చేసి తమతండాకు వచ్చారని, తమపట్ల అసభ్యంగా ప్రవర్తించారని తమ కుటుంబీకుల ు అన్యాయంగా అరెస్టు చేసి కొట్టారని మహిళా రైతులు ఢిల్లీ వెళ్లి జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యులు ముఖేష్, డిప్యూటీ రిజిస్టర్ ఆఫ్‌లా, రోహిత్ సింగ్, యతి ప్రకాష్ శర్మ ఇన్స్పెక్టర్స్ ఆఫ్ ఎన్‌హెచ్‌ఆర్‌సిల బృందం రోటిబండ తండాను శనివారం సందర్శించి బాధిత మహిళల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఘటన రోజు రాత్రి భూ నిర్వాసితులను, రైతులను అరెస్ట్ చేసిన విధానాన్ని, మహిళలతో ప్రవర్తించిన తీరును గూర్చి బాధితులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మీ భూమి పోతుందని ఎలా తెలుసు..? నోటీసులు ఇచ్చారా..? ఆరోజు రాత్రి పోలీసులు ఏ సమయంలో వచ్చారు..? ఏ విధంగా >>2

## కార్పొరేట్ కళాశాల విద్యార్థి ఆత్మహత్య

మృతిపై అనుమానం వ్యక్తం చేసిన కుటుంబ సభ్యులు



కౌశిక్‌రాఘవ(ఫైల్)

**సైబరాబాద్ ప్రతినిధి, నవంబరు 23 ప్రభాతవార్త:** ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటిసంవత్సరం చదువుతున్న విద్యార్థి అనుమానాస్పద స్థితిలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డ సంఘటన మియాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు, కుటుంబసభ్యులు తెలిపిన ప్రకారం ఈఘటన వివరాలు ఇలావున్నాయి. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌కు చెందిన గౌరిశెట్టి శ్రీనివాస్, మాధవిల కుమారుడు కౌశిక్‌రాఘవ(16) మియాపూర్ సమీపంలోని కల్వరిటెంపుల్ ఎదురుగావున్న ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్మీడియట్ ఎంపిసి మొదటి సంవత్సరం చదువుతున్నాడు. కాగా శనివారం ఉదయం ఆరున్నర గంటలకు కళాశాల ప్రిన్సిపల్ మాధవికి ఫోన్‌చేసి రాఘవ ఉన్నట్టుండి అస్వస్థతకు గురికావడంతో సమీపంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించామని అక్కడికి రావాలని తెలిపాడు. తల్లి దండ్రులు వెంటనే ఆసుపత్రికి చేరుకోగా అప్పటికే రాఘవను >>2

## ఆస్పత్రుల తనిఖీల కోసం 10 బృందాలు 7



బిజెపి కూటమి విజయానంతరం శనివారం థానేలో విజయకేతనం చూపుతున్న సీఎం ఏక్‌నాథ్ షిండే

# మహాయుతికే మళ్లీ 'మహా' పట్టం

>> మహాయుతి కూటమి 234 స్థానాలు గెలుచుకుని ప్రభుత్వం ఏర్పాటుచేసే మ్యాజిక్‌మార్కు 145 స్థానాలను దాటేసింది. వాటిలో 132 స్థానాల్లో బిజెపి గెలుపుసాధించింది. షిండే శివసేన 57 స్థానాల్లో గెలిస్తే అజిత్‌పవార్ ఎన్సీపీ 41స్థానాల్లో గెలిచి ప్రభుత్వం ఏర్పాటుదిశగా కదిలాయి. గత పార్లమెంటు ఎన్నికల్లో శరద్‌పవార్ కూటమి ఎంవిఎకు అత్యధిక స్థానాలు కట్టబెట్టిన మరాఠా ప్రజలు ఈసారి ఆదరించలేదు. అదేవిధంగా శివసేన థాక్రేకు కూడా మొండిచెయ్యిచూపించారు. ఉద్దవ్‌థాక్రే సేన కేవలం 20 స్థానాలకే పరిమితమైంది. కాంగ్రెస్ పార్టీకి 16 స్థానాలు మాత్రమే లభించాయి. శరద్‌పవార్ నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీకి 10స్థానాలు లభించాయి. సమాజ్‌వాదిపార్టీకి రెండు,జనసురాజ్యశక్తిజెఎస్ఎస్ పార్టీకి రెండు, రాష్ట్రీయ యువ స్వాభిమాన్ పార్టీకి ఒకస్థానం చొప్పున లభించాయి. ఇవన్నీ కూడా బిజెపి మహాయుతికి మద్దతు పలికే పార్టీలుగానే గెలిచాయి. అలాగే మజ్లిస్ పార్టీ ఒకస్థానం, సిపిఎం ఒకస్థానం, రాజర్షి షాహువికాస్ అఘాడీ ఒకస్థానంలో గెలిస్తే స్వతంత్రులు నాలుగుస్థానాలకే పరిమితం అయ్యారు. మొత్తం 288 స్థానాల్లో బిజెపి కూటమి 234 స్థానాలు సాధించింది. ఇక శివసేన థాక్రే ఆధ్వర్యంలోనిమహా వికాస్ అఘాడీ 52 స్థానాలకే పరిమితం అయింది. రాజ్‌థాక్రే స్థాపించిన ఎంఎన్ఎస్ ఒక్కస్థానంలో కూడా గెలవలేకపోయింది. స్వతంత్రులు నలుగురు గెలిచారు. పార్లమెంటు ఎన్నికల్లో ఎంవిఎ కూటమికి అత్యధిక స్థానాలు కట్టబెట్టిన మహారాష్ట్ర ఓటర్లు ఈసారి దేవేంద్రఫడ్నవిస్ ఆధ్వర్యంలోని మహాయుతికే పట్టం కట్టారు.

అయితే శివసేనను చీల్చి మరోసారి తన పట్టునునిరూపించుకున్న షిండే మెజార్టీస్థానాలు దక్కించుకోగలిగారు. అలాగే అజిత్‌పవార్‌సైతం తాను అనుకున్న లక్ష్యాలు సాధించడంతో ఇపుడు మహారాష్ట్ర సీఎం రేసులో ఈ ముగ్గురునేతలున్నారు. మహారాష్ట్రలో కాంగ్రెస్ పార్టీ రానురాను పతనావస్థకు చేరుకుంటున్నది. రాష్ట్రం ఆవిర్భవించినప్పటినుంచి ఇప్పటివరకూ సొంతంగా ప్రభుత్వం ఏర్పాటుచేయలేకపోయింది. శరద్‌పవార్ సాయంతోనే ప్రభుత్వం ఏర్పాటుచేస్తూ వచ్చింది. ఇపుడు పవార్ ప్రాభవం కూడా మహారాష్ట్రలోమసకబారుతోంది.

## కార్పొరేట్ కళాశాల విద్యార్థి ఆత్మహత్య

>> గాంధీ ఆసుపత్రికి తరలించామని కళా శాల ప్రిన్సిపల్ బదులిచ్చాడు. దీంతో కుటుం బ సభ్యులు గాంధీ ఆసుపత్రికి వెళ్లగా అక్కడ రాఘవ మృతదేహం అంబులెన్స్‌లో ఉండ టాన్ని చూసి దిగ్భ్రాంతికి లోనయ్యారు. అయితే మృతదేహం వద్ద ఒక్కరు కూడా లేర ని ఈవిషయమై కళాశాల ప్రిన్సిపల్‌కు కాల్‌చే యగా తాము దారిలోఉన్నామని వెంటనే వచ్చేస్తామని సమాధానమిచ్చారు. అనంతరం జరిగిన విషయాన్ని నిలదీయగా బాబు ఉద యం 5:15కు అపస్మారక స్థితికి చేరుకోగా దగ్గర్లోని ఆసుపత్రికి తీసుకెళ్లడంతో ఆరున్న రకు మృతిచెందాడని తెలిపారు. ఈవిషయమై మాధవి పోలీసులకు ఫిర్యాదు చేస్తూ బాబుమృతివల్ల తమకు ఎన్నోఅనుమానాలు ఉన్నాయని పేర్కొన్నారు.అయితే రాఘవ శుక్రవారం రాత్రిహాస్టల్‌గదిలో ఉరివేసుకొని చనిపోయాడని తెలిసింది. తల్లిదండ్రులఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు పోస్టుమార్టం నివేదిక ఆధారంగా దర్యాప్తు చేపట్టనున్నారు.

## పోలీసులు కొట్టారా?

>> నిద్ర లేపారా..? మిమ్మల్ని తిట్టారా..? కొట్టారా..? అసభ్యంగా ప్రవర్తించారా..? వంటి ప్రశ్నలువేస్తూ బాధితులను వేదడం జరిగింది. కొంత మంది రైతులు అభిప్రాయాలు రికార్డు చేసుకున్నారు. తమ గ్రామాలపై ప్రతిరోజు సాయంత్రం డ్రోన్లు తిరిగేవని, బ్యాంకుకు వెళితే మీ భూములు ఫార్మ కంపెనీకి పోతున్నాయని లోన్లు ఇవ్వమని చెప్పారని, దాంతో మేము పలుమార్లు నిరసనలు ధర్నాలు చేశామని కమిషన్ సభ్యులకు వివరించారు. తమకు ఎలాంటి నోటీసులు ఇవ్వలేదని, ఆరో జు అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో పోలీసులు తమ తలుపులు కొట్టారని, కొందరి తలుపులు పగలగొట్టి తమ పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ కొందరిని కొడుతూ లాక్కెళ్లారని తెలిపారు. కమిషన్ సభ్యులు మాట్లాడుతూ, భయాందోళనకు గురి కావద్దని, ఇకనుండి పోలీసులు మిమ్మల్ని ఇబ్బంది పెట్టరని, మీ తండాల్లోకి పోలీసులు రారని ధైర్యంగా ఉండ దని చెప్పారు. ఎఫ్ఐఆర్‌లో పేర్లు ఉండి పరా రీలో ఉన్నవారు ముందస్తు బెయిల్ కోసం కోర్టుకు వెళ్ళొచ్చని, పోలీస్ స్టేషన్‌లో లొంగిపోతే బెయిల్ వస్తుందని, సేకరించిన వివరాలను జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు నివే దించి మీకు న్యాయం జరిగే విధంగా చూస్తా మన్నారు. పరిగి డీఎస్పీ శ్రీనివాస్, కొడంగల్ సిఐ శ్రీధర్‌రెడ్డి రైతులతో మాట్లాడుతూ, కొంతమంది పరారీలో ఉన్నారని, వారు పోలీస్ స్టేషన్‌లో లొంగిపోతే మిగతా వారికి కూడ 14 రోజుల తర్వాత బెయిల్ రావడానికి అవకాశం ఉంటుందని, లేనిపక్షంలో ఎఫ్ఐఆర్ లో పేర్లు ఉండి పరారీలో ఉన్నవారు లాయర్ ద్వారా కోర్టులో ముందస్తు బెయిల్ కోసం వెళ్లొచ్చన్నారు. ఎఫ్ఐఆర్‌లో పేర్లు ఉన్నవారు అందరూ లొంగిపోతే లాయర్ ని పెట్టుకునే స్తోమత లేని వారికి లీగల్ ఎయిడ్ సౌకర్యం కల్పిస్తామన్నారు. జాతీయ మానవ హక్కుల కమిషన్‌తో పాటు స్థానిక తహసీల్దార్ కిషన్‌నాయక్, ఎస్సై రవూఫ్, డిప్యూటీ ఎమ్మార్వో వీరేశ్‌బాబు, ఆర్ఐ రవికిషోర్, పంచాయతీ సెక్రెటరీ ఉన్నారు.

## కాళేశ్వరానికి 571 కోట్లు

>> అక్కడి నుంచి 24 మైనర్ కాల్వల ద్వారా మొత్తం 28.800 ఎకరాలకు సాగునీరు అందేది అని ఆయన చెప్పారు. కాలక్రమేణా మైనర్లలో పూడిక చేరడం లాంటి పలుకారణాల వల్ల నిర్దేశిత ఆయకట్టుకు నీరు అందడం లేదు. గుండారం చెరువు నుంచి మైనర్ల చివరి వరకు మరమ్మతులు జరిపి నీటి సామర్థ్యాన్ని పెంచాలని మంత్రి శ్రీధర్ బాబు శ్రీరాంసాగర్ ఇంజనీర్లను ఆదేశించారు.

# ఏక్‌హైతో సేఫ్‌హై

>> గెలిచాయని అబద్దాలు మోసం ఘోరంగా ఓడిపోయాయన్నారు. మహారాష్ట్ర అన్ని రికార్డులను బ్రేక్‌చేసిందన్న ప్రధానిమోడీ గత 50 ఏళ్లలో ఏపార్టీకానీ ఎన్నికల ముందు ఏర్పాటయిన కూటమిగాని ఇంతటిఘన విజయం సాధించలేదన్నారు. వరుసగామూడుసార్లు బిజెపి అధికారం అందించిన ఆరోరాష్ట్రంగా మహారాష్ట్ర నిలిచిందని తెలిపారు. హర్యానా ఎన్నికల తర్వాత మహారాష్ట్రనుంచి వచ్చిన అతిపెద్ద సందేశం ఐక్యతేనని పేర్కొన్నారు. ఐక్యంగా ఉంటేనే సురక్షితంగా ఉంటాం అనేదే ఇపుడు దేశానికి మహామంత్రంగా పనిచేస్తోందన్నారు. కాంగ్రెస్ అర్బన్ నక్సలిజం దేశానికి సవాలుగా మారిందని, దాని రిమోట్ కంట్రోల్ దేశం వెలుపల ఉందని విమర్శించారు. అధికారం కోసం దురాశతో కులతత్వం అనే విషాన్ని వ్యాపింపచేస్తోందని మండిపడ్డారు. మహారాష్ట్రలో అస్థిరతను సృష్టించేందుకు యత్నించిన ద్రోహానికి పాల్పడిన కొందరిని ఓటర్లే శిక్షించారని ప్రధాని అన్నారు. దేశానికి ప్రథమ స్థానం ఇచ్చేవారితోనే తప్ప కుర్చీకి ప్రాధాన్యం ఇచ్చే వాళ్లతో ఓటర్లు ఉండరని గుర్తుచేశారు. దేశ ప్రజల ఆకాంక్షలు ఇండియా కూటమికి అర్థం కాలేదన్నారు. బాబాసాహెబ్ అంబేడ్కర్ రాజ్యాంగం మాత్రమేప్రజలకు ఆమోదనీయమైందని, ప్రపంచంలోని ఏశక్తి 370వ అధికరణం పునరుద్ధరించలేదని వక్కాణించారు. కాంగ్రెస్ ప్రకాశం తగ్గిపోతోందని, సొంతంగా ప్రభుత్వం ఏర్పాటుచేయలేని స్థితిలో ఉందన్నారు. కాంగ్రెస్ బుజ్జగింపు రాజకీయాలకు వక్ఫ్‌బోర్డే ప్రత్యక్ష నిదర్శనం అన్నారు.

## అన్న మెజారిటీని బ్రేక్ చేసిన ప్రియాంక

>> అప్రతిహతంగా కొనసాగింది. వాయనాడులో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసిన ఆమె తన సోదరుడు రాహుల్ గాంధీ సాధించిన 3.64 లక్షల మెజార్టీనిసైతం అధిగమించి రికార్డుసాధించారు. వాయనాడు ఉప ఎన్నికల్లో ఎంతో ధృఢవిశ్వాసంతోముందుకు దూసుకునిపోయారు. తన నానమ్మ ఇందిరాగాంధీ లాగనే అట్టడుగు ప్రజలతో సంభాషిస్తూ వారితో మమేకం అయ్యారు. అందుకే వాయనాడుప్రజలు ఆమెకు అపూర్వ విజయం అందించారు. తన సమీప ప్రత్యర్థి సిపిఐ అభ్యర్థి సత్యన్ మెకూఏరిపై 4,08,036 ఓట్ల ఆధిక్యంతో ఆమె భారీ విజయం సొంతంచేసుకున్నారు. అతిక్లిష్టమైన సమయంలో కాంగ్రెస్ పార్టీకి ఆశాదీపంలా వెలుగులు పంచారు. పార్టీ కార్యకర్తలకు చుక్కానిలా నిలిచారు. తల్లిసోనియా సోదరుడు రాహుల్‌తోపాటు పార్టీ దిగ్గజాలకు అండగా నిలిచారు. భారత్‌జోడోయాత్ర, వివిధ రాష్ట్రాల పార్లమెంటు ఎన్నికల్లో ప్రియాంక గాంధీ పాత్ర కాంగ్రెస్ పార్టీకి జీవం పోసిందనే చెప్పాలి. ఇపుడు ఇక పార్లమెంటులో వాయనాడు ప్రజల గొంతుకనే ఉంటానని ప్రియాంక ప్రకటించారు. తల్లి సోనియా గాంధీతోకలిసి తమిళనాడులోని ఎన్నికల ప్రచారంనుంచి తన రాజకీయ జీవితం ప్రారంభించారు. ఆనాడు తమిళంలో అందరూ కాంగ్రెస్‌కు ఓటేయండి అంటూ తమిళంలో చెప్పి అందరినీ ఆకర్షించారు. ఆనాడు సోనియాకంటే ఎక్కువ మందిని ప్రియాంక ఆకర్షించారు. 2004లో ప్రియాంక తొలిసారి రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. ఆఏడాది సార్వత్రిక ఎన్నికల్లో తల్లిసోనియా, సోదరుడు రాహుల్‌గాంధీ తరపున ప్రచారాలుచేసారు. యుపి వెలుపలా కొన్ని చోట్ల రానయలీల్లో ఉన్నారు. 2019లోనే క్రియాశీలక రాజకీయాల్లోకి వచ్చారు.ఉత్తరప్రదేశ్ తూర్పు విభాగానికి కాంగ్రెస్‌ప్రధాన కార్యదర్శిగా వచ్చారు. ఆ మరుసటిఏడాది మొత్తంయుపికి ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలుచేపట్టారు.

ఒకదశలో సోనియా తర్వాత ప్రియాంక ఐఏసిసి బాధ్యతలుచేపట్టాలన్న డిమాండ్లు వచ్చినా ఆమె సున్నితంగా తిరస్కరించారు. 2022లో యుపి అసెంబ్లీ ఎన్నికల బాధ్యతలు తీసుకుని ప్రజలను ఆకర్షించారు. 2022 చివరిలో హిమాచల్ అసెంబ్లీ ఎన్నికలతోప్రియాంక యావత్‌దేశందృష్టిని ఆకర్షించారు. ఆ ఎన్నికల్లో తెరవెనుక ఆమె అన్నీ తానై పార్టీని నడిపించి విజయం సాధించారు. 2024 సార్వత్రిక ఎన్నికలకు ముందు తల్లి సోనియా ప్రత్యక్ష ఎన్నికలనుంచి వైదొలుగుతున్నట్లుప్రకటించారు. దీనితో రాయ్‌బరేలినుంచి ప్రియాంక పోటీచేస్తారన్న ప్రచారంసాగినా అక్కడినుంచి రాహుల్ బరిలోకి దిగారు. లోక్‌సభ ఎన్నికల్లో ప్రచారంకోసమే ఆమె పోటీకి దూరంగా ఉన్నారు. సమర్థమైన ప్రచారకర్తగా ఎదురుచూస్తున్న తరుణంలోప్రధానిమోడీకి బలమైననేతగా ప్రియాంక మారారు.



మహారాష్ట్రలో బిజెపి కూటమి విజయానంతరం శనివారం నాగ్‌పూర్‌లో పార్టీ శ్రేణుల సంబరాలు

# గిరిజన కోట సోరెన్‌దే

>> సోరెన్ దంపతులిద్దరూ రాష్ట్రంలోసుమారు 200కిపైగా సభల్లో ప్రచారంచేసారు. బంటీ ఔర్ బబ్లీగా పేరుపొందిన వీరి జోడీ రాష్ట్రరాజకీయాల్లో ప్రధాన ఆకర్షణగా మారింది. 81స్థానాల్లో 43 చోట్లపోటీ చేసిన జెఎంఎం 33 స్థానాల్లో విజయం సాధించింది. 30చోట్ల పోటీచేసిన కాంగ్రెస్ 16 స్థానా లకే పరిమితం అయింది. ఆర్జేడి,సిపిఐఎంఎల్ పార్టీలు అంతగానెగ్గుకు రాలేకపోయాయి. సోరెన్ అరెస్టు తర్వాత బెయిల్‌పై విడుదలయి వచ్చినతర్వాత సీఎంగా ఉన్న చంపయిసోరెన్ రాజీనామాచేయడంతో తీవ్ర అసంతృప్తికి లోనయి బిజెపిలో చేరారు. హేమంత్ వదిన సీతా సోరెన్ కూడా కాషాయ కండువా కప్పుకోవడం జెఎంఎంకు ఎదురుదెబ్బగా మిగిలింది. ఆదివాసీ ప్రాంతాల్లో చంపయికి ఉన్న ప్రజాదరణ ఆవర్గం ఓట్లను చీలుస్తుందని జెఎంఎం కాంగ్రెస్‌కూటమికి విఘాతం కలుగుతుందని భావించినా ఫలితాలు ప్రతికూలంగా రావడం విశేషం. మొత్తం రాష్ట్రంగా ఆవిర్భవించినప్పటినుంచి రాజకీయ అస్థిరతకు కేరాఫ్‌గా నిలిచిన జార్ఖండ్‌లోమరోసారి స్పష్టమైన మెజార్టీసాధించి సుస్థిర పాలన అందించేది మేమే అని జార్ఖండ్‌ముక్తిమోర్చా అధినేత ప్రజలకు చాటిచెప్పారు.

## ప్రజాపాలన విజయోత్సవాలు

>> ఆదేశించారు. రెండు రోజుల ముందు నుంచే.. 28వ తేదీ నుంచే రైతులకు అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించాలని, వారికి అవసరమైన ఎగ్జిబిషన్ స్టాళ్లను ఏర్పాటు చేయాలని చెప్పారు. రైతు రుణమాఫీ, రైతు భరోసాతో పాటు పంటల బీమా, సన్న వడ్లకు బోనస్.. రైతుల సంక్షేమమే ధ్యేయంగా తొలి ఏడాదిలో ప్రజా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అన్నారు. డిసెంబర్ 4వ తేదీన పెద్దపల్లి జిల్లాల్లో నిరుద్యోగ యువతతో విజయోత్సవ సభ జరపాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. అదే వేదికగా గ్రూప్ 4 తో పాటు వివిధ రిక్రూట్మెంట్ల ద్వారా ఎంపికైన 9 వేల మందికి నియామక పత్రాలు అందించేలా ఏర్పాట్లు చేయాలని చెప్పారు. డిసెంబర్ 1వ తేదీ నుంచి శాఖల వారీగా నిర్దేశించిన కార్యక్రమాలు చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. వివిధ అభివృద్ధి కార్యక్రమాలతో పాటు శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలన్నీ ఈ వారం రోజుల్లో జరిగేలా ప్రణాళికను రూపొందించుకోవాలని చెప్పారు. తమ శాఖల వారీగా రోజుకో మంత్రి తొలి ఏడాదిలో చేపట్టిన కార్యక్రమాల ప్రగతి నివేదికతో పాటు భవిష్యత్తు ప్రణాళికను మీడియా ద్వారా ప్రజలకు వివరించాలని ముఖ్యమంత్రి సూచించారు. డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో రాష్ట్రమంతటా పండుగ వాతావరణం వెల్లివిరిసేలా ఉత్సవాలు నిర్వహించాలని అన్నారు. ఈ మూడు రోజుల పాటు హైదరాబాద్లో సెక్రెటేరియట్ పరిసరాలు,ట్యాంక్ బండ్, నెక్లెస్ రోడ్ ప్రాంతమంతా తెలంగాణ వైభవం వెల్లివిరిసేలా ఉత్సవాలకు ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. మూడు రోజుల పాటు తెలంగాణ సంస్కృతి, కళారూపాలు ఉట్టి పడే కార్యక్రమాలతో పాటు మ్యూజికల్ షోలు, ఎయిర్‌షో, కన్నుల పండువలా ఉండే డ్రోన్ షోలను నిర్వహించాలని సూచించారు. అన్ని వర్గాలను ఇందులో భాగస్వాములను చేయాలని చెప్పారు.రాష్ట్రమంతటా అన్ని పాఠశాలలు, హాస్టళ్లు, కాలేజీల్లోనూ ప్రజా పాలన విజయోత్సవ వేడుకలు జరిగేలా ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఉత్సవ వాతావరణం ఉట్టిపడాలని చెప్పారు. డిసెంబర్ 9వ తేదీన సెక్రెటేరియట్ ముఖద్వారం ఎదుట తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. ఆ రోజు సాయంత్రం జరిగే ఈ వేడుకలకు తెలంగాణ ఉద్యమకారులను, మేధావులను, విద్యావంతులను, వివిధ రంగాల్లో ప్రతిభ సాధించిన వారందరినీ ఆహ్వానించాలని ముఖ్యమంత్రి సూచించారు. ఈ సమావేశంలో మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారులు కె.కేశవరావు, వేం నరేందర్ రెడ్డి, శ్రీనివాసరాజు, సీఎస్ శాంతికుమారి, డీజీపీ జితేందర్ పాల్గొన్నారు.

## మహారాష్ట్ర ఫలితాలు అనూహ్యం.. విశ్లేషణ చేస్తాం: రాహుల్

**న్యూఢిల్లీ, నవంబరు 23:** మహారాష్ట్ర ఎన్నికలఫలితాలపై ఎఐసిసి నాయకుడు రాయ్‌బరేలి ఎంపి రాహుల్ స్పందించారు. ఈ ఫలితాలు అనూహ్యమని సమగ్రంగా విశ్లేషిస్తామని అన్నారు. ఝార్ఖండ్‌లో ఫలితాలపై మాట్లాడుతూ రాజ్యాంగంతోపాటు నీరు, అడవులు,భూమిపై విపక్ష కూటమి సాధించిన విజయం అనిఅన్నారు. వయనాడ్‌లో ప్రియాంక గాంధీని స్థానిక ఓటర్లు భారీ మెజార్టీతో గెలిపించినందుకు గర్విస్తున్నానన్నారు. ఈ ప్రాంత సర్వతోముఖాభివృద్ధికి ప్రియాంక పాటుపడుతుందని ఆశాభావం వ్యక్తంచేసారు. అలాగే ఎఐసిసి ప్రధాన కార్యదర్శి జైరామ్‌రమేష్ మాట్లాడుతూ ఎన్నికల పారదర్శకతపై తాము ముందునుంచి ప్రశ్నిస్తూనే ఉంటామన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 24-11-2024, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, కృష్ణపక్షం,
నవమి రా.10.20
పుబ్బ రా.10.16
వర్జ్యం : లేదు
దు.సా.4.05-4.50
రాహుకాలం - సా.4.30-6.00

## వారఫలం

**మేషం :** వృత్తి, వ్యాపారాలలో స్వల్పమైన ఒడిదుడుకులు చోటు చేసుకుంటాయి. సహనానికి పరీక్షలు.

**వృషభం:** క్రయ విక్రయాలను సాగిస్తారు. స్థిరాస్తులను కొనుగోలు చేయాలనే ఆలోచనలు బలపడతాయి.

**మిథునం:** సోదర వర్గం వలన లబ్ది పొందుతారు. ఎక్కువగా ఇతరుల నుండి సలహాలను, సూచనలను పాటిస్తారు.

**కర్కాటకం :** ఋణాలు ఇవ్వడం తీసుకోవడం రెండూ అనుకూలంగా పరిణమించవు. పనులు నిదానంగా పూర్తి.

**సింహం:** ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా ఉంటుంది. గృహనిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి.

**కన్య :** పనులలో పురోగతి ప్రయత్న కార్యసిద్ధి లభిస్తుంది. ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి.

**తుల :** పోటీపరీక్షలు, ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. ఋణబాధలు చాలా వరకు తీరుతాయి.

**వృశ్చికం:** కొత్త బాంధవ్యాలు ఏర్పడతాయి. శత్రువులు ప్రయోజనాలను ఆశించి మీతో తాత్కాలికంగా రాజీయత్నాలను సాగిస్తారు.

**ధనుస్సు:** వ్యాపారస్తులకు రొటేషన్లు బాగుంటాయి. ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. పనులు సకాలంలో పూర్తి.

**మకరం:** నూతన ప్రయత్నాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. వివాదాలకు దూరంగా వుండండి.

**కుంభం:**జీవిత భాగస్వామి నుండి సహాయం అందుకుంటారు. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలు.

**మీనం :** ఉద్యోగాలలో మంచి మార్పులు వుంటాయి. షేర్లు, భూముల క్రయ విక్రయాలలో స్వల్పలాభాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## కాలేజీకి గుర్తింపు రద్దు

>> హిందీ మహావిద్యాలయ విద్యాసంస్థను సందర్శించిన కమిటీ విస్తుపోయే అంశాలను గుర్తించింది. స్వయంప్రతిపత్తి కలిగిన హిందీ మహావిద్యాలయ స్వయంగా పరీక్షల నిర్వహణ, పేపర్ ఎవాల్యూషన్ తమ అధ్యాపకులతోనే నిర్వహిస్తోంది. ఇదే అదనుగా అక్రమాలకు పాల్పడ్డట్టు కమిటీ గుర్తించింది. కమిటీ విచారణలో కంప్యూటర్ సైన్స్ అధ్యాపకులు కామర్స్ సమాధాన పత్రాలను దిద్దినట్లుట్లుగా తేలింది. విద్యార్థుల మార్కుల జాబితాలన్నీ ఫోర్జరీ చేసినట్లుగా కమిటీ గుర్తించింది. పరీక్ష పత్రాలు, ఎవాల్యుయేషన్, అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షకు సంబంధించిన నోటిఫికేషన్ వివరాలు కళాశాల యాజమాన్యం కమిటీకి సమర్పించలేదు. యూనివర్సిటీ నిబంధనలను పూర్తిగా తుంగలో తొక్కిన కళాశాల నిర్లక్ష్యంపై పూర్తి స్థాయిలోవిచారణ చేపట్టాల్సిందిగా కమిటీ నిర్ణయించింది. మరో దఫా కళాశాలను సందర్శించిన ఓయూ విచారణ కమిటీ యూజీ 2023-24 బ్యాచ్ టీఆర్ రికార్డుల్లో ప్రిన్సిపల్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ సంతకాలు, స్టాంపులు లేనట్లు గుర్తించింది. హిందీ మహా విద్యాలయ యాజమాన్యం.. 13 మంది బీకాం, 27 మంది బీఎస్సీ, 9 మంది బీబీఏ విద్యార్థులు పాసైనట్లుగా యూనివర్శిటీకి తప్పుడు సమాచారాన్ని ఇచ్చినట్లు కమిటీ గుర్తించింది. కాలేజీ పంపించిన విద్యార్థుల్లో నలుగురు బీకాం, ఒక బీబీఏ విద్యార్థి ఉత్తీర్ణులైనప్పటికీ ఫెయిలైనట్లుగా రికార్డులు తారుమారు చేశారు. ఈ విషయమై వివరణ ఇచ్చిన కళాశాల యాజమాన్యం తమ పరీక్షల విభాగం రికార్డుల్లో పొరపాట్లు జరిగినట్లు స్వయంగా ఒప్పుకున్నప్పటికీ.. తప్పు చేసిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఉస్మానియా విశ్వవిద్యాలయ పరీక్షల విభాగం ఈ విషయమై పదే పదే హెచ్చరించినప్పటికీ హిందీ మహావిద్యాలయా పెద్దగా స్పందించలేదు. దీంతో విచారణ కమిటీల నివేదికలను యూనివర్శిటీ స్థాయి సంఘాని(స్టాండింగ్ కమిటీ)కి నివేదించింది. తీవ్రంగా స్పందించిన స్టాండింగ్ కమిటీ సంబంధిత రికార్డులను సత్వరమే సీజ్ చేయాల్సిందిగా ఓయూ పరీక్షల నియంత్రణాధికారి, డీన్ సీడీసీలను ఆదేశించింది. ఓయూ అదనపు పరీక్షల నియంత్రణాధికారి సంతకాన్ని ఫోర్జరీ చేసినందుకు గాను క్రిమినల్ కేసులు నమోదు చేయాలని స్పష్టం చేసింది. కళాశాల స్వయం ప్రతిపత్తిని రద్దు చేయాల్సిందిగా యూజీసీ, రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ అధికారులను కోరాలని సిఫార్సు చేసింది. ఓయూ పరిధిలో మరెక్కడా హిందీ మీడియం కళాశాలలు లేనందున... విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులకు విద్యాబోధన చేసేందుకు మినహాయింపు నిచ్చింది. వచ్చే విద్యాసంవత్సరం అంటే 2025-2026 నుంచి ఎలాంటి యూజీ అడ్మిషన్లు చేపట్టవద్దని స్పష్టం చేసింది.

## THE GOVERNMENT OF BODOLAND
Results of 23/11/2024
M.R.P. ₹.2/-

**FUTURE SERIES Dr No:21**
1st Prize Rs.100000/- 090835
2nd Prize Rs.7000/- 35400
3rd Prize Rs.3500/-
12997 24545 57738 59707 64916
82804 95331 95596 97541 97998
4th Prize Rs.200/-
1229 1346 2995 3144 4861
5809 7557 7583 8094 8303
5th Prize Rs.100/-
0612 0679 0789 3057 4347
5130 5378 9635 9689 9864
6th Prize Rs.50/-
0048 1685 3464 5036 6584 8542
0147 1710 3776 5041 6736 8620
0193 1736 3978 5079 6867 8700
0300 1775 4014 5251 6966 8963
0327 1829 4066 5282 7114 9000
0519 2064 4156 5385 7301 9089
0680 2354 4222 5454 7440 9113
0859 2374 4240 5496 7487 9160
0942 2457 4403 5698 7523 9332
0969 2565 4456 5735 7527 9393
1120 2673 4608 5757 7681 9489
1369 2682 4642 5872 8078 9522
1437 2916 4673 5999 8233 9593
1443 3026 4927 6156 8247 9734
1446 3042 4944 6339 8405 9947
1491 3099 4979 6360 8429
1652 3234 4987 6550 8535

**SINGAM SERIES Dr No:21**
1st Prize Rs.100000/- 705784
2nd Prize Rs.7000/- 33624
3rd Prize Rs.3500/-
05724 13265 14911 19998 29226
42737 45586 68776 69376 86438
4th Prize Rs.200/-
1160 2177 4582 4616 6004
7162 7649 9471 9607 9773
5th Prize Rs.100/-
0526 1560 2735 4236 4499
5896 6193 6473 9534 9860
6th Prize Rs.50/-
0081 1534 3330 4766 6960 8792
0110 1661 3464 4830 6982 8867
0327 1697 3474 5007 7188 8895
0362 1725 3570 5154 7388 8898
0440 1735 3781 5208 7566 9030
0471 1955 3817 5615 7567 9095
0473 2207 3857 5746 7712 9127
0530 2284 4059 5768 7839 9151
0823 2298 4117 5769 7875 9164
0838 2466 4150 5779 7906 9240
0850 2480 4206 5867 7983 9302
1005 2602 4344 5988 8106 9319
1021 2915 4349 6132 8115 9475
1110 2939 4363 6412 8251 9854
1282 3124 4566 6425 8376 9896
1366 3286 4653 6774 8551
1422 3308 4713 6811 8565

**KUIL SERIES Dr No:21**
1st Prize Rs.100000/- 325992
2nd Prize Rs.7000/- 53345
3rd Prize Rs.3500/-
21745 21770 31355 34983 38166
44480 55891 65204 65368 68926
4th Prize Rs.200/-
0274 3522 3732 5172 5778
6058 8118 8584 8979 9620
5th Prize Rs.100/-
0438 2068 2993 3409 4323
5997 6925 7832 9514 9579
6th Prize Rs.50/-
0046 1710 3483 5664 7037 8518
0125 1800 4001 5722 7053 8613
0196 2146 4041 5737 7125 8620
0215 2221 4130 5777 7170 8772
0253 2409 4147 5839 7221 8809
0288 2520 4486 6167 7260 8917
0519 2561 4616 6240 7383 9144
0587 2620 4686 6303 7738 9179
0589 2683 4850 6429 7831 9250
0592 2954 4889 6437 7864 9332
0691 3148 4924 6544 8066 9575
0815 3243 4974 6578 8223 9621
0876 3279 5028 6626 8306 9748
0888 3297 5082 6688 8414 9822
0931 3306 5283 6869 8430 9998
1086 3329 5417 6953 8492
1255 3461 5613 7006 8506

**ROSA SERIES Dr No:21**
1st Prize Rs.100000/- 253304
2nd Prize Rs.7000/- 37179
3rd Prize Rs.3500/-
00213 09156 26081 35471 37589
40943 59934 71072 87209 88742
4th Prize Rs.200/-
0317 0759 3124 3474 6016
6507 7623 7826 7955 9691
5th Prize Rs.100/-
0642 1803 2028 3734 4994
5005 5360 7615 9017 9109
6th Prize Rs.50/-
0080 1521 2957 4652 7262 8835
0120 1821 3003 5029 7377 8884
0130 1845 3158 5244 7384 9020
0260 1857 3309 5419 7518 9032
0314 1889 3500 5424 7526 9052
0330 1934 3518 5504 7560 9116
0355 1989 3703 5513 7664 9147
0397 2112 3841 5660 7856 9192
0400 2163 3863 5989 7935 9428
0420 2199 3910 6220 8191 9568
0441 2338 3911 6228 8209 9590
0501 2395 3924 7031 8489 9741
0585 2404 4039 7043 8553 9767
0971 2475 4297 7072 8561 9928
1121 2723 4331 7107 8579 9964
1129 2805 4338 7122 8635
1461 2933 4628 7135 8799

**KUMARAN SERIES Dr No:21**
1st Prize Rs.100000/- 962409
2nd Prize Rs.7000/- 17277
3rd Prize Rs.3500/-
05440 06954 09873 31533 39042
40542 49839 55172 56741 85221
4th Prize Rs.200/-
0018 0508 2181 2338 3043
3184 4177 6586 7454 8405
5th Prize Rs.100/-
0524 0730 1214 1232 1419
2564 4527 5610 6067 8685
6th Prize Rs.50/-
0038 2252 4447 5722 6809 8342
0068 2303 4470 5754 6814 8506
0118 2304 4474 5823 6922 8531
0146 2389 4536 5930 6936 8555
0262 2525 4592 5943 6942 8878
0301 2701 4603 5953 6949 9221
0354 2819 4610 6153 7059 9285
0368 2876 4694 6163 7064 9473
0605 2922 4696 6164 7116 9654
0724 3303 4763 6191 7209 9739
0793 3472 4814 6298 7236 9786
1117 3568 4930 6318 7321 9815
1168 3612 4946 6347 7466 9821
1625 3627 5038 6379 7545 9916
1648 3698 5159 6721 7577 9940
2202 4168 5277 6769 7669
2240 4334 5387 6798 7995

**VISHNU SERIES Dr No:21**
1st Prize Rs.100000/- 374351
2nd Prize Rs.7000/- 65264
3rd Prize Rs.3500/-
23211 39528 41358 43056 54630
61389 70741 71142 87055 88010
4th Prize Rs.200/-
2982 2988 4436 5213 6981
7684 7799 8124 8942 9289
5th Prize Rs.100/-
0412 0854 4557 4851 7381
7621 7726 7746 8493 8845
6th Prize Rs.50/-
0279 2210 3807 4968 7012 8076
0280 2529 3868 5039 7043 8081
0329 2616 3873 5116 7223 8094
0431 2653 3879 5380 7330 8098
0472 2707 3971 5475 7555 8329
0534 2809 4000 5496 7620 8336
0538 2817 4096 5587 7685 8726
0760 2836 4104 5963 7751 8899
1243 2860 4130 6023 7844 9252
1359 3046 4132 6472 7850 9256
1610 3069 4361 6669 7853 9585
1685 3152 4439 6674 7899 9611
1816 3179 4542 6781 7920 9659
1856 3189 4634 6800 7974 9923
1894 3394 4698 6908 7975 9945
1969 3395 4780 6944 8048
2139 3703 4788 6999 8063

THE GOVERNMENT OF BODOLAND
Results of 23/11/2024
M.R.P. ₹.2/-

**DEAR SERIES Dr No:21**
1st Prize Rs.100000/- 574663
2nd Prize Rs.7000/- 78973
3rd Prize Rs.3500/-
00619 02545 08073 21988 48094
48760 51135 71311 79056 90109
4th Prize Rs.200/-
0054 1450 2397 5331 6208
6418 7473 7671 9529 9891
5th Prize Rs.100/-
0778 0862 1226 1919 2336
2522 4389 5238 6316 6410
6th Prize Rs.50/-
0047 1442 3197 5337 7303 8550
0104 1625 3641 5629 7357 8592
0133 1662 3650 5711 7383 8708
0182 1809 3740 5816 7494 8775
0348 1869 3817 5827 7563 8837
0506 1907 3930 6080 7763 8870
0630 2022 4160 6110 7827 8958
0648 2475 4200 6164 7937 9204
0740 2705 4362 6372 7986 9399
0752 2735 4469 6476 8091 9419
0797 2768 4483 6493 8100 9558
0870 2828 4537 6504 8180 9612
1084 2836 4717 6541 8184 9703
1087 2888 4719 6589 8211 9780
1169 2902 4867 6660 8441 9867
1222 3055 4990 6798 8460
1429 3140 5068 6822 8518

**THANGAM SERIES Dr No:21**
1st Prize Rs.100000/- 738119
2nd Prize Rs.7000/- 92601
3rd Prize Rs.3500/-
01655 02178 12804 15181 20204
23023 29093 31459 36402 48789
4th Prize Rs.200/-
0146 0331 1075 1749 1798
1916 6177 7041 8567 9167
5th Prize Rs.100/-
0475 1119 1811 4036 4179
4474 5135 5798 5906 6800
6th Prize Rs.50/-
0046 1619 3469 5414 6557 8583
0167 1801 3556 5584 6649 8672
0327 1892 3563 5615 6654 8710
0494 1975 3564 5618 6714 8797
0685 2010 3580 5779 7104 9183
0897 2011 3581 5785 7240 9244
0933 2056 3706 5789 7315 9253
0934 2118 3735 5924 7399 9360
1111 2148 3816 6101 7446 9391
1116 2250 4229 6178 7548 9705
1188 2293 4271 6321 7639 9744
1250 2626 4465 6355 7906 9860
1335 2670 4821 6363 8043 9939
1416 2953 5081 6387 8230 9956
1429 3047 5224 6441 8353 9975
1438 3156 5282 6458 8471
1606 3267 5310 6492 8572

**ABBLE SERIES Dr No:21**
1st Prize Rs.100000/- 295247
2nd Prize Rs.7000/- 07205
3rd Prize Rs.3500/-
24491 32013 44132 46092 59766
77334 79425 86290 93115 98690
4th Prize Rs.200/-
0601 2116 2543 4071 4146
5229 5877 7086 8782 9803
5th Prize Rs.100/-
0825 4085 5917 6052 7967
8074 8110 8113 8988 9011
6th Prize Rs.50/-
0062 1715 3220 5351 6718 8370
0346 1726 3291 5374 6769 8407
0394 1850 3679 5529 6839 8547
0414 2040 3798 5639 6871 8820
0680 2118 3936 5738 6910 8892
0728 2126 4002 5785 6987 9140
0752 2260 4044 5837 7210 9145
0902 2289 4078 5854 7214 9189
0911 2300 4165 5866 7279 9245
0948 2340 4436 5882 7292 9370
1093 2594 4488 5949 7325 9395
1270 2652 4853 6064 7340 9411
1278 2681 4905 6225 7410 9560
1447 2832 4913 6265 7417 9923
1521 3051 5058 6315 7432 9980
1576 3081 5142 6425 7521
1594 3177 5332 6528 8149

**NALLANERAM SERIES Dr No:21**
1st Prize Rs.100000/- 854843
2nd Prize Rs.7000/- 68762
3rd Prize Rs.3500/-
06710 08394 15608 42714 49098
57806 72774 86589 90670 99138
4th Prize Rs.200/-
0142 0877 0943 2847 3699
3918 4649 7016 7270 8294
5th Prize Rs.100/-
0250 1038 1477 2142 2456
3126 7231 7536 8502 8712
6th Prize Rs.50/-
0020 1454 2867 5101 6336 8137
0049 1468 2907 5233 6363 8189
0131 1485 2999 5439 6524 8220
0224 1516 3080 5630 6544 8700
0281 1601 3222 5660 6547 8701
0304 1616 3595 5665 6683 8742
0314 1802 3696 5715 6853 8760
0396 1995 3736 5725 6987 8814
0403 2246 4028 5736 7305 9249
0489 2266 4054 5905 7326 9311
0499 2473 4219 5973 7409 9428
0723 2543 4322 6042 7601 9461
0735 2551 4337 6067 7662 9466
0836 2640 4564 6071 7725 9597
1026 2679 4695 6072 7882 9604
1134 2693 4958 6206 7981
1177 2778 4997 6300 8026

**SWARNALAXMI SERIES Dr No:21**
1st Prize Rs.100000/- 742942
2nd Prize Rs.7000/- 86131
3rd Prize Rs.3500/-
18513 29160 29766 31210 42216
53793 64512 75269 86604 97248
4th Prize Rs.200/-
0683 0873 1707 2151 7011
7418 7697 8960 8982 9392
5th Prize Rs.100/-
0247 0867 1460 2029 2938
3001 4178 4467 4542 5320
6th Prize Rs.50/-
0033 1454 2902 4278 5961 8420
0112 1559 2985 4555 6013 8433
0254 1625 3202 4592 6188 8434
0309 1653 3368 4626 6323 8521
0636 1885 3396 4649 6548 8525
0671 1891 3495 4680 6562 8620
0699 2271 3709 4779 6785 8656
0700 2292 3763 4917 7079 8908
0714 2406 3794 4932 7110 8919
0869 2449 3938 4988 7198 9167
1038 2486 4024 5046 7304 9187
1072 2518 4077 5406 7509 9285
1105 2534 4114 5606 7600 9376
1227 2562 4121 5627 7981 9405
1253 2573 4164 5706 8336 9973
1301 2789 4173 5716 8351
1347 2887 4190 5771 8371

**LION SERIES Dr No:21**
1st Prize Rs.100000/- 139225
2nd Prize Rs.7000/- 41359
3rd Prize Rs.3500/-
17502 28333 39970 41999 52449
63221 74549 85298 85679 96409
4th Prize Rs.200/-
0155 1948 2593 3513 3745
3774 5028 6451 8702 9381
5th Prize Rs.100/-
0291 3204 3722 3814 4012
4301 4374 4650 9125 9717
6th Prize Rs.50/-
0087 2691 4071 5916 7154 8608
0158 2769 4141 5967 7210 8622
0464 2857 4147 6079 7233 8732
0580 2898 4305 6112 7249 8788
0993 2997 4315 6141 7330 9136
1249 3115 4380 6183 7451 9201
1380 3241 4383 6358 7480 9278
1704 3269 4993 6422 7501 9353
1789 3304 5021 6428 7513 9487
1896 3377 5051 6430 7581 9490
1927 3408 5071 6554 7589 9581
1961 3619 5263 6567 7633 9606
2205 3698 5308 6595 7996 9780
2234 3770 5464 6607 8157 9841
2307 3812 5619 6609 8184 9888
2508 3916 5793 6806 8342
2572 4019 5822 7131 8448

# అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు

### కుటుంబ స్మార్ట్ కార్డు ద్వారానే ప్రభుత్వ పథకాల అమలు

### రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి

### పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి



శనివారం ఖమ్మం రూరల్‌మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి పొంగులేటి

**ఖమ్మం రూరల్, ప్రభాతవార్త:** అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శనివారం మంత్రి పాలేరు నియోజకవర్గం ఖమ్మం రూరల్ మండలంలో పర్యటించి ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి.ఎస్. నిధులతో చేపట్టిన పలు రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ముందుగా తెల్దారుపల్లి గ్రామంలో 30లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్లు, మద్దులపల్లి గ్రామంలో 45 లక్షలతో చేపట్టిన అంతర్గత సీసీ రోడ్లు, స్మశాన వాటిక పనులకు, గుర్రాలపాడు గ్రామంలో 70 లక్షలతో చేపట్టిన అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గత సంవత్సరం ఇదే సమయంలో ఎన్నికల ప్రచారంలో ఉన్నామని, మనం చూస్తుండగానే ఒక సంవత్సరం గడిచిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలో మంచి స్థాయిలో తను ఉండటానికి కారణం ఈ ప్రాంత ప్రజలు అని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలలో కొన్ని అమలు చేశామని, చేయాల్సినవి ఇంకొన్ని ఉన్నాయని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లపథకం అమలు కోసం తానే మంత్రిగా ఉన్నానన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కోసం ఇందిరమ్మ కమిటీలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, డిసెంబర్ మొదటి వారంలో గ్రామ సభలు నిర్వహించి దళారుల ప్రోద్బలం లేకుండా, ఎవరికి ఒక్క రూపాయి ఇవ్వాల్సిన అవసరం లేకుండా అర్హులకు పారదర్శకంగా ఇండ్లు కేటాయించడం జరుగుతుందని అన్నారు. ప్రతి కుటుంబానికి స్మార్ట్ కార్డు అందిస్తామని, దీని ద్వారానే పేదలకు రేషన్, అర్హులకు వృద్ధాప్య పెన్షన్, ఆరోగ్యశ్రీ, గృహ జ్యోతి, 500 రూపాయల గ్యాస్ సిలిండర్, మొదలగు పథకాలు అమలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఇ ఆర్ అండ్ బి హేమలత, ఖమ్మం ఆర్డీవో నర్సింహా రావు, వ్యవసాయ శాఖ ఏడి సరిత, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మిగిలిన రైతులకు త్వరలోనే రుణ మాఫీ నిధులు

### ప్రభుత్వం అందించే ప్రతి సహాయాన్ని వివరిస్తూ బోర్డులు

### రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

### ధాన్యం కొనుగోలుపై అధికారులతో సమీక్షించిన మంత్రి



ధాన్యంకొనుగోళ్లపై అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రైతులకు ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, సన్నాలకు బోనస్ ఎంత పడిందో ప్రజలకు తెలియజేయాలని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. శుక్రవారం రాత్రి మంత్రి శ్రీధర్‌బాబు సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ధాన్యం కొనుగోలుపై ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, అదనపు కలెక్టర్ డి.వేణులతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పెద్దపల్లి రైతుల జిల్లా అని, ఇక్కడ పరిస్థితులు చాలా సున్నితంగా ఉంటాయని, ఇక్కడ ఎటువంటి ఇబ్బందులు రావద్దని అన్నారు. ధాన్యం కొనుగోలు అంశంపై ప్రభుత్వం చేస్తున్న పని క్షేత్ర స్థాయిలో రైతులను కనెక్ట్ అయ్యేలా చూడాలని మంత్రి ఆదేశించారు. సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ ప్రకటించడంతో రైతులకు అధికంగా లాభం చేకూరు తుందని, ప్రభుత్వం అమలుచేస్తున్న రైతు సంక్షేమ పథకాల ద్వారా ప్రతి రైతు ఎంత లబ్ధి పొందుతున్నాడో వివరాలతో గ్రామాలలో బోర్డులను ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. రైతులకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రాధాన్యతను సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని, 2లక్షల రుణ మాఫీ, సన్న రకం వడ్లకు 500 రూపాయల బోనస్ పథకాల లబ్ధి పొందుతున్న రైతులతో వీడియోలు చేసి ప్రచారం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. జిల్లాలో 51వేల 827 రైతులకు 372 కోట్ల 59లక్షల రూపాయల రుణ మాఫీ చేశామని అన్నారు. ఫ్యామిలీ గ్రూపింగ్, రేషన్ కార్డు వంటి సాంకేతిక కారణాల వల్ల రుణ మాఫీ కానీ రైతులకు కూడా త్వరలో రుణ మాఫీ అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రస్తుత వానాకాలం 82శాతం మేర సన్న రకం వడ్ల పంట వస్తుందని అన్నారు. రైతులకు సన్న రకం వడ్ల బోనస్ వల్ల అధికంగా లబ్ధి చేకూరుతుందని అన్నారు. జిల్లాలో తేమ శాతం వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి 24గంటల వ్యవధిలో రైస్ మిల్లులకు తరలించి ఓపిఎంఎస్ వెబ్‌సైట్‌లలో నమోదు చేస్తున్నామని, ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతులకు త్వరితగతిన చెల్లింపులు జరిగేలా చూస్తున్నామని అన్నారు. యూనియన్ బ్యాంక్‌లో 3వేల రైతులకు సాంకేతిక కారణాల వల్ల రుణ మాఫీ కాలేదని, ఈ అంశాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని వెళ్లామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి ఆదిరెడ్డి, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రాజేందర్, జిల్లా పౌరసరఫరాల సంస్థ మెనేజర్ శ్రీకాంత్, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# లగచర్ల ఘటన: గిరిజనులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలి

### సమగ్ర జ్యుడీషియల్ విచారణ చేపట్టాలి: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వామపక్షాల విజ్ఞప్తి



శనివారం సిఎం రేవంత్ రెడ్డి వినతిపత్రం అందచేస్తున్న వామపక్షపార్టీ నేతలు

**హైదరాబాద్, నవంబరు 23, ప్రభాతవార్త:** లగచర్ల ఘటనపై విచారణ చేపట్టి.. అమాయకులైన గిరిజనులపై మోపబడిన కేసులను ఎత్తివేయాలని వాపపక్ష పార్టీలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు సిపిఎం, సిపిఐతోపాటు ఇతర వామపక్ష పార్టీల నేతలు శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశాయి. సచివాలయంలో సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు పశ్యపద్మ, సిపిఐ(ఎం.ఎల్) నాయకులు రమ, ఎస్.ఎల్. పద్మ, ఆర్.ఎస్.పి.నాయకులు జానకిరాములు, ఎంసిపిఐ నాయకులు గాదగోని రవి తదితరులు సీఎంని కలిశారు. లగచర్లలో జరిగిన ఘటనను ప్రభుత్వం విచారణ చేపట్టవచ్చని, కానీ గిరిజనులపై ఎలాంటి కేసులు లేకుండా విడుదల చేయాలని వామపక్ష నేతలు కోరారు. విషపదార్థాలు వెదలజల్లే ఫార్మా కంపెనీలను జనావాసాల మధ్య నెలకొల్పవద్దని, అవసరమైతే ఏడారి ప్రాంతాలలో ప్రజలకు నష్టం జరగని స్థలాలలో ఏర్పాటు చేసుకోవాలని వామపక్షపార్టీల నేతలు ముఖ్యమంత్రికి సూచించారు. ఒకవేళ ప్రభుత్వం జనావాసాలలో ఫార్మాకంపెనీలను ఏర్పాటు చేస్తే వామపక్ష పార్టీలుగా తాము అంగీకరించబోమని స్పష్టం చేశారు. ఏవైనా పరిశ్రమలను ప్రభుత్వ మిగులు భూములలో ఏర్పాటు చేసుకోవాలని.. గత్యంతరం లేని పరిస్థితులలో మాత్రమే రైతులను స్వచ్ఛందంగా ఒప్పించి రైతులకు పూర్తి నష్టపరిహారం అందించిన తరువాతే వారి భూములలో పెట్టుకోవాలని అన్నారు. మల్లన్నసాగర్ నిర్వాసితులకి ఇప్పటి వరకు సెటిల్‌మెంట్ కాలేదని.. ప్రభుత్వం నుండి వచ్చిన ఆరు లక్షల రూపాయల పరిహారం అయిపోయాయి కాని కొత్తగా భూములు కొనుగోలు చేయలేకపోయారని అన్నారు. ఈ సందర్భంగా నిర్వాసితుల పాలసీని మార్చాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉన్నదని వారన్నారు. వారిని సంతోష పరిచేవిధంగా పరిహారం పెంచి ఇవ్వాలని, భూమికి బదులు అదే భూమి వేరే చోట అయినా ఇప్పిస్తేనే రైతులు ఒప్పుకుంటారని అన్నారు. పేద ప్రజలకు, రైతులకు, భూ నిర్వాసితులకు ఇబ్బందులు వచ్చి నప్పుడు, పోలీసులు అత్యుత్సాహం చూపిస్తే.. కమ్యూనిస్టు పార్టీలు స్పందిస్తాయని స్పష్టం చేశారు. లగచర్లలో అక్రమంగా గిరిజనులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని వామపక్ష నాయకుల డిమాండ్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా అంగీకరించినట్లు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి సాంబశివరావు తెలిపారు. అక్కడ ఏర్పాటు చేస్తున్నది ఫార్మాసిటీ కాదని, అక్కడ ఇండస్ట్రియల్ పార్కును ఏర్పాటు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి పేర్కొన్నారని చెప్పారు. ఇదే విషయాన్ని మీరు కూడా ప్రజలకి చెప్పాలని సీఎం తమను కోరారని తెలిపారు.

# రాష్ట్రంలో బస్ స్టేషన్లను ఆధునీకరించండి

### కార్గో హోం డెలివరీ సదుపాయాన్ని ప్రజల్లోకి తీసుకుని వెళ్లండి

### టిజిఎస్‌ఆర్‌టిసి పనితీరుపై మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష



శనివారం టిజిఎస్ ఆర్టీసి పనితీరుపై అధికారులతో సమీక్షిస్తున్న మంత్రి పొన్నం

**హైదరాబాద్, నవంబరు 23 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని బస్ స్టేషన్లను ఆధునీకరించాలని, అదేవిధంగా ఇటీవల ప్రారంభించిన కార్గో హోం డెలివరీని సదుపాయాన్ని ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులకు సూచించారు. శనివారం హైదరాబాద్‌లోని రవాణా శాఖ ప్రధాన కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టిజిఎస్‌ఆర్‌టిసి) పనితీరుపై మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మహాలక్ష్మి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, కొత్త బస్సుల కొనుగోలు, లాజిస్టిక్స్, ఆర్థిక పరమైన అంశాలపై చర్చించారు. ఈ అంశాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా మంత్రికి ఆర్‌టిసి ఉన్నతాధికారులు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి మహిళలకు ఉచితబస్సు ప్రయాణ సౌకర్య పథకాన్ని ఆర్‌టిసి సమర్థవంతంగా అమలు చేస్తోందని, సంస్థలోని ప్రతి ఒక్క సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. ఈ పథకంలో భాగంగా ఈ నెల 20వ తేది వరకు 111 కోట్ల జిరో టికెట్లకు సంస్థ జారీ చేసిందని, ఫలితంగా రూ.3,747 కోట్లను మహిళలు ఆదా చేసుకున్నారని తెలిపారు. మహాలక్ష్మి పథకానికి సంబంధించిన టికెట్ల రీయింబర్స్‌మెంట్‌ను ఆర్‌టిసికి ఎప్పటికప్పుడు రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తోందని వివరించారు. మహాలక్ష్మి పథకం వల్ల గతంలో నష్టాల్లో ఉన్న ఆర్‌టిసి లాభాల్లోకి వెళ్లిందని, రాష్ట్ర ప్రజా రవాణా వ్యవస్థకు ఇది శుభసూచకమని అన్నారు. ఈ పథకం అమలుకు ముందు 69 శాతంగా ఆక్యుపెన్సి రేషియో(ఓఆర్) ప్రస్తుతం 94శాతానికి పెరిగిందని గుర్తు చేశారు. మొత్తం ప్రయాణికుల్లో 65.56 శాతం మహిళలే ఉం టున్నారని వివరించారు. ఈ పథకాన్ని వినియో గించుకుంటున్న మహిళల సంఖ్య క్రమంగా పెరుగు తోందని, రద్దీకి అనుగుణంగా కొత్త బస్సుల కొనుగోలుకు ప్రణాళికను రూపొందించుకోవాలని ఆర్‌టిసి ఉన్నతాధికారులను ఆదేశించారు. వీలైనంత త్వరగా కొత్త బస్సులు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. గత ఏడాది డిసెంబర్ నుంచి ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో 1389 కొత్త బస్సులను ఆర్‌టిసి కొనుగోలు చేసిందని తెలిపారు. మొదటి విడతలో మహబుబ్‌నగర్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్ ఉమ్మడి జిల్లాల్లోని మహిళా స్వయం సహాయక బృందాలకు అద్దె బస్సులను అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఈ నాలుగు ఉమ్మడి జిల్లాల్లో మండల సమాఖ్యకు ఒక్కటి చొప్పున అద్దె బస్సులను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. మరణించిన, మెడికల్ అన్‌ఫిట్ అయిన సిబ్బంది జీవిత భాగస్వాములకు, పిల్లలకు ఇచ్చే కారుణ్య ఉద్యోగాల నియామక ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో రవాణా, రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్‌రాజ్, టిజిఎస్ ఆర్‌టిసి ఎండి, విసి సజ్జనర్, జాయింట్ డైరెక్టర్ అపూర్వరావు, ఎగ్జిక్యూ టివ్ డైరెక్టర్లు మునిశేఖర్, వినోద్ కుమార్, ఫైనాన్స్ అడ్వైజర్ విజయపుష్పతో పాటు హెచ్‌వోడీలు పాల్గొన్నారు.


తెలంగాణ ప్రభుత్వం
సాగునీటి పారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి శాఖ
పర్యవేక్షక ఇంజనీరు వారి కార్యాలయం, ఇరిగేషన్ సర్కిల్, సంగారెడ్డి ఫోన్: 08455-270180

1. ఇ-ప్రొక్యూర్‌మెంట్ నోటీసు నెం. 19/2024-25 తేది: 23.11.2024: చిన్న నీటిపారుదల - సంగారెడ్డి జిల్లా, పుల్కల్(మం), పోచారం(గ్రా)లోని బంగారపువాని కుంట యొక్క పునరుద్ధరీకరణ పని గురించి తేది: 27.11.2024 నుండి తేది: 11.12.2024 వరకు బిడ్లను ఆహ్వానించడమైనది. పని అంచనా విలువ రూ.15.26 లక్షలు. 2. ఇ-ప్రొక్యూర్‌మెంట్ నోటీసు నెం. 20/2024-25 తేది: 23.11.2024: చిన్న నీటిపారుదల - సంగారెడ్డి జిల్లా, పుల్కల్(మం), బస్వాపూర్(గ్రా)లోని కుమ్మరికుంట యొక్క పునరుద్ధరీకరణ పని గురించి తేది: 27.11.2024 నుండి తేది: 11.12.2024 వరకు బిడ్లను ఆహ్వానించడమైనది. పని అంచనా విలువ రూ.10.31 లక్షలు. 3. ఇ-ప్రొక్యూర్‌మెంట్ నోటీసు నెం. 21/2024-25 తేది: 23.11.2024: చిన్న నీటిపారుదల - సంగారెడ్డి జిల్లా, పుల్కల్(మం), ముదిమాణిక్యం(గ్రా)లోని పెద్ద చెరువు యొక్క పునరుద్ధరీకరణ పని గురించి తేది: 27.11.2024 నుండి తేది: 11.12.2024 వరకు బిడ్లను ఆహ్వానించడమైనది. పని అంచనా విలువ రూ.13.51 లక్షలు. 4. ఇ-ప్రొక్యూర్‌మెంట్ నోటీసు నెం. 22/2024-25 తేది: 23.11.2024: చిన్న నీటిపారుదల - సంగారెడ్డి జిల్లా, పుల్కల్(మం), సింగూర్(గ్రా)లోని కుడి చెరువు యొక్క పునరుద్ధరీకరణ పని గురించి తేది: 27.11.2024 నుండి తేది: 11.12.2024 వరకు బిడ్లను ఆహ్వానించడమైనది. పని అంచనా విలువ రూ.10.60 లక్షలు. 5.ఇ-ప్రొక్యూర్‌మెంట్ నోటీసు నెం. 23/2024-25 తేది: 23.11.2024: చిన్న నీటిపారుదల - సంగారెడ్డి జిల్లా, పుల్కల్(మం), పోచారం(గ్రా)లోని పెద్ద చెరువు యొక్క పునరుద్ధరీకరణ పని గురించి తేది: 27.11.2024 నుండి తేది: 11.12.2024 వరకు బిడ్లను ఆహ్వానించడమైనది. పని అంచనా విలువ రూ.15.85 లక్షలు. మిగతా వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్ ఫామ్ www.tender.telangana.gov.in వెబ్‌సైట్ నందు తేది: 27.11.2024 నుండి చూడగలరు.
సం/-. తేది: 23.11.2024, పర్యవేక్షక ఇంజనీరు, నీటిపారుదల సర్కిల్, సంగారెడ్డి.
DIPR.NO. 7013-PP/CL/ADVT/1/2024-25 తేది: 23.11.2024



इलेक्ट्रॉनिकी एवं सूचना प्रौद्योगिकी मंत्रालय
MINISTRY OF ELECTRONICS AND INFORMATION TECHNOLOGY
विकसित भारत अभियान

మీ R&D సామర్థ్యాలను ఒక సంవత్సరానికి నెలకు రూ.25000 ఉపకార వేతనంతో పెంపు చేసుకోండి

CDAC, నోయిడా ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్‌ల (SC/ST/ఈశాన్య ప్రాంత కమ్యూనిటీలు) నుండి ఎలక్ట్రానిక్ ఆటల పరికరాల పరిశ్రమ సొల్యూషన్‌ల అభివృద్ధి సంబంధితంగా ఒక సంవత్సర R&D చొరవ కార్యకలాపాల నిమిత్తం దరఖాస్తులు కోరుతోంది.

**అర్హత:** ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్, అప్లైడ్ ఎలక్ట్రానిక్స్, మరియు ఇన్‌స్ట్రుమెంటేషన్, రొబొటిక్స్ & ఆటోమేషన్, CSE & CSE యొక్క అనుబంధ శాఖలు (AI, ML, IT, IoT వగైరా)లో 2025లో ఉత్తీర్ణత సాధించిన ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్‌లు

**ఎంపిక విధానం:** ఇంటర్వ్యూలో అభ్యర్థుల నిర్వహణ మరియు సమస్య-పరిష్కార మెలకువలుపై ఆధారపడి అర్హతా ప్రమాణాన్ని సాధించిన అభ్యర్థుల ఎంపికైన జాబితా ఉంటుంది.

**ముఖ్యమైన తేదీలు:**
రిజిస్ట్రేషన్ యొక్క చివరి తేది: శనివారం, 14 డిసెంబర్ 2024
సమస్యల అసైన్‌మెంట్: శుక్రవారం, 20 డిసెంబర్ 2024
సొల్యూషన్ షేరింగ్‌కు చివరి తేది: శనివారం, 28 డిసెంబర్ 2024
ఇంటర్వ్యూ తేదీలు: సోమవారం-బుధవారం, 6-8 జనవరి 2025
ఎంపికైన అభ్యర్థుల ప్రకటన: శుక్రవారం, 10 జనవరి 2025
బ్యాచ్ ప్రారంభ తేది: సోమవారం, 27 జనవరి 2025

రిజిస్ట్రేషన్ కొరకు స్కాన్ చేయండి

ఆసక్తి గల అభ్యర్థులు రిజిస్ట్రేషన్ ఫారం నింపడానికి: https://forms.gle/E2hJWdT88fqknnG6A. బాలురకు మరియు బాలికలకు వేర్వేరు వసతి గృహాల సౌకర్యం. విచారణలకు ఇ-మెయిల్ వద్ద: toyproject@cdac.in.
CBC 06130/12/0003/2425


# కాంగ్రెస్ చేస్తున్న కులగణన పెద్ద బోగస్

### మహారాష్ట్రలో పట్టిన గతే రాష్ట్రంలో కాంగ్రెస్‌కు పట్టబోతోంది

### కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్



శనివారం కరీంనగర్‌లో మీడియాతో మాట్లాడుతున్న కేంద్రమంత్రి బండి సంజయ్

**కరీంనగర్,ప్రభాతవార్త:** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో ప్రజా తిరుగుబాటు రాబోతోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై బీజేపీ యుద్ధం ప్రకటించబోతోందన్నారు. మహారాష్ట్రలో ఎన్ని అబద్దాలు ప్రచారం చేసినా కాంగ్రెస్ కూటమిని నమ్మలేదన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అభివృద్ధి మంత్రమే పనిచేసిందన్నారు. గతంలో కంటే ఎక్కువ మెజారిటీ సీట్లు బీజేపీ కూటమికి కట్టబెట్టడమే ఇందుకు నిదర్శనమన్నారు. కాంగ్రెస్ ఐరన్ లెగ్ పార్టీ అని, ఆ పార్టీతో జతకట్టిన పార్టీలన్నీ మునిగిపోతున్నాయన్నారు. కాంగ్రెస్ కూటమి ముక్కలు కావడం ఖాయమన్నారు. తెలంగాణలోనూ కాంగ్రెస్ పార్టీలో లుకలుకలు మొదలు కాబోతున్నాయని జోస్యం చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టే అవకాశం, అవసరం బీజేపీకి లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆ పార్టీ ఎమ్మెల్యేలు కూల్చుకుంటారని ఆరోపించారు. మహారాష్ట్ర ఎన్నికల ఫలితాల నేపథ్యంలో, శనివారం కరీంనగర్‌లోని మహాశక్తి ఆలయ ఆవరణలో బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. మహారాష్ట్ర ఎన్నికల్లో బీజేపీ కూటమి విజయ దుందుబి మోగించిందన్నారు. తెలంగాణలోని సర్వే సంస్థపీపుల్స్ పల్స్ చెప్పినట్లుగా ఎన్డీఏ కూటమికి అద్భుతమైన మెజారిటీ లభించిందన్నారు. మ్యాజిక్ ఫిగర్ దాటి 220పైగా సీట్లలో ఎన్డీఏ కూటమి విజయం సాధించబోతోందన్నారు. బీజేపీ గతంలో 105 స్థానాలు గెలిస్తే, ఈసారి 120 దాటబోతున్నయాన్నారు. కాంగ్రెస్ పార్టీకి గతం కంటే తక్కువ సీట్లు వచ్చినయన్నారు. ఎన్ని అబద్ధపు ప్రచారాలు చేసినా జనం నమ్మలేదన్నారు. నరేంద్రమోదీ అభివృద్ధి మంత్రం పనిచేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఓట్లను చీల్చేందుకు ఎన్ని కుట్రలు చేసినా జనం నమ్మలేదన్నారు. మహారాష్ట్ర ప్రజలు ఐక్యత ప్రదర్శించి, హిందుత్వవైపు నిలబడ్డారన్నారు.. తెలంగాణ నుండి కాంగ్రెస్ పార్టీ డబ్బు సంచులు తీసుకెళ్లి మహారాష్ట్ర ఎన్నికల్లో ఖర్చు చేశారనీ తెలిపారు. అబద్ధాలు, డబ్బుతో గెలవాలని చూశారు కానీ అవేమీ పని చేయలేదన్నారు.. ఒక్క మాటలో చెప్పాలంటే ఇచ్చిన హామీలను అమలు చేయకుండా తెలంగాణ, కర్నాటక ప్రభుత్వాల వైఫల్యాలే మహారాష్ట్రలో కాంగ్రెస్ కూటమి ఓటమికి ప్రధాన కారణమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ కూటమి చీలడం ఖాయమన్నారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా మహారాష్ట్రలో పట్టిన గతే పడుతుందన్నారు.. ఎందుకంటే ఒక్క హామీలను అమలు చేయలేదన్నారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలను ఎప్పుడు అమలు చేస్తారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. మహిళలకు తులం బంగారం, స్కూటీ, నెలనెలా రూ.2500లు ఎప్పుడు ఇస్తారో సమాధానం చెప్పాలన్నారు. రైతులకు ఇచ్చిన హామీలను ఎప్పుడు అమలు చేస్తారో చెప్పాలి, లేకుంటే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు తిరుగుబాటు చేయడం తథ్యమన్నారు. తెలంగాణ ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయడానికి పైసల్లేవని చెబుతున్న కాంగ్రెస్‌పార్టీ ఇక్కడ సొమ్మును తీసుకుపోయి మహారాష్ట్రలో ఖర్చుచేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై యుద్ధం ప్రకటించబోతున్నామన్నారు.

# కెటిఆర్‌పై క్రిమినల్ పిటిషన్ దాఖలు చేసిన సృజన్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, నవంబరు23:** నాంపల్లి ప్రత్యేక కోర్టులో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావుపై క్రిమినల్ పిటిషన్ దాఖలైంది. వ్యాపారవేత్త సూదిని సృజన్ రెడ్డి శనివారంనాడు కెటిఆర్‌పై నాంపల్లి స్పెషల్ కోర్టులో క్రిమినల్ పిటిషన్ వేశారు. అమృత్-కాంట్రాక్ట్ టెండర్లపై కేటీఆర్ నిరాధార ఆరోపణలు చేస్తున్నారని తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ప్రజలను తప్పుదారి పట్టించేలా కేటీఆర్ ఆరోపణలు ఉన్నాయని సృజన్ పేర్కొన్నారు. శోధ కన్‌స్ట్రక్షన్స్‌లో తనకు ఎలాంటి షేర్లు లేకున్నా తనకు లింక్ చేస్తూ కేటీఆర్ తప్పుడు ప్రచారం చేశారని పేర్కొన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి టార్గెట్‌గా ఆయన బావమరిది సూదినిపై ఇటీవల కెటిఆర్ పలు ఆరోపణలు చేశారు. రేవంత్‌రెడ్డి ఆధీనంలో ఉన్న మున్సిపల్ శాఖ ద్వారా కేంద్రం అమలు చేస్తున్న అమృత్ పథకంలో భారీగా అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. సిఎం బావమరిది సృజన్‌రెడ్డికి చెందిన సంస్థకు ఏకంగా రూ.8,888 కోట్లు విలువైన టెండర్‌ను అక్రమంగా కట్టబెట్టారని ఆరోపించారు. సృజన్‌రెడ్డికి చెందిన శోధ కన్‌స్ట్రక్షన్ లిమిటెడ్‌కు అర్హత లేకపోయినా అమృత్ స్కీమ్‌లో రూ.1137 కోట్ల పనులను కట్టబెట్టారని విమర్శించారు. గత ఏడాది కేవలం రూ.2 కోట్ల లాభాలు సాధించిన కంపెనీకి రూ. వెయ్యి కోట్లకు పైగా పనులు ఎలా కేటాయిస్తారని ప్రశ్నించారు. బావమరిది కళ్లలో సంతోషం చూడటం కోసం రేవంత్ రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని, తన ఇంట్లో లంకె బిందలు నింపుకోవడం కోసం అక్రమ టెండర్లకు తెరలేపారని ధ్వజమెత్తారు. దీనిపై కేంద్ర ప్రభుత్వం మంత్రి విచారణ చేయాలంటూ కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌కు సైదం కెటిఆర్ ఫిర్యాదు చేశారు. కాగా. కెటిఆర్ తమపై చేసిన ఆరోపణలపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ న్యాయ పోరాటానికి దిగడంతో ఈ వివాదం మరింత ఆసక్తికరంగా మారింది. లీగల్ నోటీసులు ఇచ్చినా తీరు మార్చుకోనందుకే కేటీఆర్ పై క్రిమినల్ పిటిషన్ దాఖలు చేశానని సృజన్ తెలిపారు. అమృత్ టెండర్ల విషయంలో అవకతవకలు జరిగాయంటూ ఇటీవల కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను ఈ పిటిషన్‌లో మెన్షన్ చేశారు. శోధ కన్‌స్ట్రక్షన్స్, అమృత్ టెండర్ల విషయంలో ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించిందని సృజన్ వెల్లడించారు. అసలు టెండర్లు ఏ విధంగా వేస్తారు, ఏ విధంగా దక్కించుకుంటారనేది ఇదంతా కేటీఆర్‌కు తెలుసు.. అయినా ఆయన తప్పుడు ప్రచారం చేస్తున్నారని సృజన్ పేర్కొన్నారు. తన పరువు ప్రతిష్టలు దెబ్బతీస్తూ, తన పేరును పదే పదే ఉపయోగిస్తున్నారు కాబట్టి కేటీఆర్ పై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని పిటీషన్‌లో పేర్కొన్నారు. జాయింట్ వెంచర్‌కు సంబంధించిన విషయంలో శోధా కన్‌స్ట్రక్షన్స్‌కు 80శాతం వాటా ఉందని కేటీఆర్ ఆరోపిస్తున్నారని, అందులో నిజం లేదని, కేవలం 29శాతం మాత్రమే వాటా ఉందని సృజన్ వివరించారు. కాంట్రాక్ట్ దక్కించుకోవడంలో అంతా పారదర్శకంగా జరిగిందని, కానీ, కేటీఆర్ మాత్రం అవకతవకలు జరిగాయని నిరాధార ఆరోపణలు చేసినందున, కేటీఆర్‌పై క్రిమినల్ చర్యలు తీసుకునేలా కోర్టు ఆదేశాలు జారీ చేయాలంటూ తన పిటిషన్‌లో సృజన్ పేర్కొన్నారు.


Development Commissioner (Handlooms)
वस्त्र मंत्रालय MINISTRY OF TEXTILES Govt. of India
India Handloom
National Design Centre
VIRAASAT
#MyHandloomMyPride
#MyProductMyPride
హైదరాబాద్ లో చీరల మహోత్సవం
నవంబర్ 24 నుండి 30 2024
ఉ.10:00 గం. - రా.9:00 గం.
చేనేత కళాకారులచే ప్రత్యేకంగా చేనేత చీరల ప్రదర్శన మరియు అమ్మకం
ప్రవేశం ఉచితం
కమ్మ సంఘం 8-3-949/1/బి అమీర్‌పేట, హైదరాబాద్-500073




ఆర్థిక మంత్రి సమావేశంలో కీలకంగా ఆంధ్రప్రదేశ్ అకౌంటెంట్ జనరల్ ఖరారు చేసిన లెక్కలు ప్రకారం 2022-23 ఆర్థిక సంవత్సరానికి గాను రెవెన్యూలోటు రూ. 43,488కోట్లు ,ద్రవ్యలోటు రూ.52,509 కోట్లుగా చెప్పడం జరిగింది. రెవెన్యూలోటు, ద్రవ్యలోటు వరుసగా3.3శాతంగాను, 3.98 శాతంగాను ఉన్నాయి. 2024-25 ఆర్థిక సంవత్సరానికి, రూ.2,94,427.25కోట్లు కి ప్రతిపాదించారు. ఇందులో రెవెన్యూ వ్యయం అంచనా రూ.2,35,916 రెట్లుగా, మూల ధన వ్యయం అంచనా 32,712,84 కోట్లు గాను, రెవెన్యూలోటు రూ.34,743,38 కోట్లు, ద్రవ్యలోటు 68,742.65 కోట్లుగా ప్రతిపాదించారు, ఈ క్రమంలో ప్రభుత్వం ఆర్థిక సంక్షోభంలో ఉందని, అయినా ఏ అభివృద్ధిపని ఆగదని స్పష్టంచేసారు.సీఎం చంద్రబాబు తన దగ్గర దబ్బులేదని,సంపద సృష్టించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. రహదారుల అభివృద్ధి,అమరావతి,పోలవరం నిర్మాణం కేంద్ర సహాయంతో నిర్మిస్తామన్నారు. అభివృద్ధిపనుల్లో ప్రజాభాగస్వామ్యం పెరుగుతుందన్నారు.ఆర్థికంగా గత ప్రభుత్వంఎంతగా రాష్ట్రాన్ని విధ్వంసంచేసింది సభలో వివరించారు.మొత్తమ్మీద 16వ అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం సంకల్పబలాన్ని స్పష్టం చేసింది. మెగా డీఎస్సీ నిర్వహణ,అమరావతి పునర్ నిర్మాణానికి కట్టుబడి ఉంటామన్నారు. 10 రోజుల సభానిర్వహణా నేపథ్యంలో డిప్యూటీ స్పీకరుగా కనుమూరు రామకృష్ణంరాజు ఎన్నికయ్యారు.చీఫ్ విప్,విప్‌లు ఎన్నికలు జరిగాయి.చివరి రోజున ఈ పర్యాయం తొలిసారిగా పీఏసీ సభ్యులకు ఎన్నిక జరిగింది.అధికార పక్షానికే పద్దుల కమిటీ ఛైర్మన్ పదవి దక్కింది.శాసనసభా నిర్వహణలోసభా సమయాన్ని వృధాకాకుండా సమయస్ఫూర్తిగా వ్యవహరించారు.ఉభయ సభల్లోనూ ఉపముఖ్యమంత్రి పవన్ తనదైన శైలికిభిన్నంగా హుందాగావ్యవహరించారు. గ్రామీణాభివృద్ధి,ఇంటింటికిమంచి నీరు తదితరంశాలపై ఆయన వివరించారు.

# సంపద సృష్టిపైనే 'బడ్జెట్‌సభ'లో కీలక చర్చ

ఘంటా విజయకుమార్

ఏపీ 16వ అసెంబ్లీ రెండవ సమావేశాలు అత్యంత రసవత్తరంగా జరిగాయి, 2024-25ఆర్థిక ప్రణాళిక (నాలుగునెలలు)కు ఆమోదం,వివిధ కీలకమైన బిల్లుల సవరణ,సూపర్ సిక్స్ హామీలపై చర్చ.సంబంధిత బిల్లుల ఆమోదం లక్ష్యంగా ఈ సమావేశాలు జరిగాయి.ఈ నెల 11 నుంచి ఈ నెల22 వరకు మధ్యలో నూతన ఎంఎల్ఏలకు శిక్షణా తరగతుల నిర్వహణ కోసం ఇచ్చిన సెలవు మినహా శాసనసభ నిరాటంకంగా జరిగింది.అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యేది లేదని సమావేశాలకు ముందే వైకాంగ్రెస్ పార్టీ నేత వైస్‌జగన్ ప్రకటించారు.తమకు ప్రతిపక్షనేత హోదా,తమ సభ్యులకు మాట్లాడే సమయం అధికంగా ఇవ్వడం తదితర అంశాలకు సంబంధించి ఆయన సభకు రావడానికి డిమాండ్ పెట్టారు.దీంతో ఎన్డీఏకుచెందిన 164మంది సభ్యులుమాత్రమే హాజరయ్యారు. ఈ సందర్భంలో ప్రభుత్వంపై చేస్తున్న విమర్శలపై చర్చించేందుకైనా దమ్ముంటే ఎమ్మెల్యే జగన్ అసెంబ్లీకి రావాలంటూ ఆ పార్టీ నేతలు సవాల్‌చేశారు. ఇదే సందర్భంలో సంఖ్యాబలపరంగా అధికంగా ఉన్న శాసనమండలిలో వైకాంగ్రెస్ పార్టీ అధికారపక్షంపై విరుచుకుని పడింది.పీడీఎఫ్ ఎంఎల్‌సీలు కొన్ని సందర్భాల్లో వారికి సహకరించడంతో అధికార పక్షం కొద్దిగా ఇబ్బంది పడినా,విపక్షాలను దీటుగానే ఎదుర్కొంది.అధికార పక్షం మంత్రులు నారా లోకేష్, పొంగూరు నారాయణ,కింజరపు అచ్చెన్ననాయుడు దాదాపు విపక్షాలపై యుద్ధమే చేసారు.అచ్చెన్ననాయుడు,నారా లోకేష్‌ల నడుమ ఒక దశలో వాడి,వేడి చర్చలు జరిగాయి. ఎవ్వరు తగ్గని పరిస్థితి. ఈదశలో మండలి ఛైర్మన్ మోషేన్ రాజు సమయస్ఫూర్తిగానే వ్యవహరించారు. ఒక్కవైపు పక్షపాతంతో వ్యవహరిస్తున్నారనే అధికార పక్షం ఆరోపణల నడుమ ఆయన చాలా సమన్వయంతో వ్యహరించి కౌన్సిల్‌ను నడిపించారు. రెండు అంశాల విషయంలో మండలి నుంచి వైకాంగ్రెస్ సభ్యులు వాకౌట్ చేసారు. సాధారణంగా శాసనసభలో ఆమోదితమైన బిల్లులను విపక్ష సభ్యులు అధికంగా ఉన్న కౌన్సిల్ లో మోదించడం అరుదు. అయితే శాసనమండలిలో బిల్లు విషయంలోకాక పెట్టించే చర్చ జరిగినా ప్రభుత్వం పెట్టినఅన్ని బిల్లులను ఆమోదించారు. ఒక సభ కీలకంగా బడ్జెట్‌పై జరిగింది.24-25 ఆర్థిక సంవత్సరం రెండు ఓటాన్ అకౌంట్‌లను ప్రభుత్వం కొనసాగించింది. ఈ సమావేశంలో ఆర్థిక సంవత్సరం నాలుగు నెలలే ఉన్నా, పూర్తి స్థాయి ఏపీ వార్షిక ఆర్థిక ప్రణాళికను ప్రవేశపెట్టారు. అసెంబ్లీలో ప్రవేశపెట్టే సందర్భంగా మంత్రిపయ్యావుల దేవుని చిత్రపటం ముందు ఆ దస్త్రాన్ని ఉంచి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. తరువాత సీఎం చంద్రబాబును కలిసారు. మహిళలు సాధించిన పురోగతి స్థాయిని బట్టి సమాజ పురోగతిని కొలుస్తానన్న అంబేద్కర్




మాటలను అనుసరించి ముఖ్యమంత్రి చంద్రబాబు మహిళా సాధికారతపై దృష్టి సారించారని మంత్రి పయ్యావల కేశవ్ పేర్కొన్నారు.అసెంబ్లీలో వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన మంత్రి, వివిధ శాఖల కేటాయింపులపై ప్రసంగిస్తూ ఈ విషయం స్పష్టం చేసారు. మహిళల ఉచితబస్సు ప్రయాణానికి ప్రభుత్వం కట్టుబడిఉంది.త్వరలోనే ఈ సదుపాయాన్ని కల్పిస్తామన్నారు. రాష్ట్రంలో మహిళా సంక్షేమం, అభివృద్ధి, భద్రతకు తమ ప్రభుత్వం ప్రాధాన్యమిస్తుందని చెప్పారు. మహిళా శిశు సంక్షేమ శాఖకు ఈ ఏడాది బడ్జెట్‌లో రూ.4,285 కోట్లను కేటాయించినట్లు తెలిపారు. తల్లికి వందనం పథకానికి నిధులు కేటాయిస్తామని మంత్రి చెప్పారు. పేదరికం కారణంగా రాష్ట్రంలో ఏఒక్క విద్యార్థి కూడా చదువుకు దూరం కాకూడదనేదే తమ ప్రభుత్వఉద్దేశమని చెప్పారు. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో 1 నుంచి 12వ తరగతి చదువుతున్న విద్యార్థుల తల్లులకు ఆర్థికసాయం అందజేస్తామని చెప్పారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా త్వరలోనే రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం ప్రారంభిస్తామని మంత్రి వివరించారు. అదేవిధంగా, దీపం-2పథకం ద్వారా గృహిణులకు ఏటా మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని గుర్తుచేశారు.ఈపథకం కింద ఇప్పటికే 5లక్షల మంది గృహిణులు లబ్ధిపొందుతున్నారని అసెంబ్లీలో మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సుప్రయాణం కార్యక్రమాలపై అమలుపై సీఎం చంద్రబాబు స్పష్టతతో ఉన్నారన్నారు. మాజీ ముఖ్యమంత్రి అసెంబ్లీ సమావేశాలకు రాకుంటే చట్టాలను అనుసరించి చర్యలుంటాయని ఏపీ శాసనసభ స్పీకరు చింతకాయల అయ్యన్న పాత్రుడు స్పష్టంచేసారు.అసెంబ్లీలో తనకు ప్రతిపక్ష నేత హోదా ఇవ్వలేదని, మైక్‌ఇస్తే కట్‌చేస్తారని, ఎమ్మెల్యేలాగా రెండు నిమిషాలు మాట్లాడేందుకు అసెంబ్లీకివెళ్లడం ఎందుకని ఎమ్మెల్యే జగన్ అన్న విషయం తెలిసిందే. ఈ అంశంపైబీఏసీ మీటింగ్‌లో శాసనసభ స్పీకర్‌చింతకాయల అయ్యన్నపాత్రుడు, సీఎం చంద్రబాబు నాయుడు స్పందించారు.జగన్ అసెంబ్లీకి రాకపోతే చట్టం తన పని తాను చేసుకుపోతుందని ఏపీ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యానించారు. ఈ నెల 22వరకూ అసెంబ్లీ సమావేశాలు జరుగుతాయని, అసెంబ్లీ సమావేశాలు సీరియస్‌గా తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు.. బిల్లులు, చర్చలకు అనుగుణంగా కొన్ని రోజులు రెండు పూటలా అసెంబ్లీ నిర్వహిస్తామని అన్నారు. 8 బిల్లులతో పాటు ప్రభుత్వ పాలసీలకు ఆమోదం తెలపాలని నిర్ణయించినట్లు స్పీకర్ తెలిపారు. నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యేలు బడ్జెట్‌పై అవగాహన పెంచుకోవాలని 39 శాఖలకు సంబంధించిన ప్రతిపాదనల గురించి తెలుసుకోవాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు సూచించారు. ఎమ్మెల్యేలు బడ్జెట్‌పై అధ్యయనంచేసి సభలో చర్చించాలన్నారు. ఎమ్మెల్యేలు తమ వెంట అనుచరుల్ని అసెంబ్లీకి తీసుకుని రావటం మానుకోవాలని?అసెంబ్లీ భోజనంపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. ఒక్క ఎమ్మెల్యే అయినాభోజనం బాగుందని అంటున్నారా అంటూ అధికారులపై మండిపడ్డారు. సభ్యులకు వేరుగా, ఇతరులకు వేరుగా భోజనం పెట్టారా అంటూ నిలదీశారు. అందరికీ ఒకేలా భోజనం పెట్టామన్న అధికారులు తెలిపారు. ఒకేలా భోజనం పెడితే తానెందుకు నిలదీస్తానన్న సభాపతి ప్రశ్నించారు.తనకు ఫిర్యాదులు ఎందుకొచ్చాయో సమాధానం చెప్పాలని తేల్చి చెప్పారు. అసెంబ్లీ అంటే తమాషా అనుకుంటున్నారా అంటూ అధికారులు, కాంట్రాక్టర్‌పై సభాపతి తీవ్రఆగ్రహం వ్యక్తం చేశారు.ఎవరికోసమో అసెంబ్లీ సమావేశాలు ఆగవని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టంచేశారు. ప్రజా సమస్యలపై బాధ్యతాయుతమైన చర్చజరపడం సభ్యుల బాధ్యతని అన్నారు. ఎమ్మెల్యేలు విధిగా అసెంబ్లీకి హాజరై సీరియస్‌గా తీసుకోవాలని సూచించారు. చీఫ్ విప్,విప్‌లను రేపు ఖరారుచేస్తామని చంద్రబాబుతెలిపారు. తాను స్పీకర్‌గా ఉన్న సమయంలో సభలో చంద్రబాబు హుందాతనం చూశానని జనసేన పక్షనేత నాదెండ్ల మనోహర్ గుర్తుచేశారు. కనీసం15 రోజులైనా అసెంబ్లీ జరగాలని బీజేపీ పక్ష నేత విష్ణుకుమార్ రాజు ఆకాంక్షించారు.ఏపీ అసెంబ్లీలో రూ. 43,402కోట్లతో అగ్రికల్చర్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టినవ్యవసాయ మంత్రి కింజరపు అచ్చెన్ననాయుడు రూ.43,402 కోట్లతో ఏపీ వ్యవసాయబడ్జెట్,రాయితీ విత్తనాలకు రూ.240 కోట్లు. భూసార పరీక్షలకు రూ.38.88కోట్లు విత్తనాల పంపిణీకి రూ.240కోట్లు,ఎరువుల సరఫరాకు రూ.40 కోట్లు, పొలం పిలుస్తోంది రూ.11.31 కోట్లు. డిజిటల్ వ్యవసాయం రూ. 44.77కోట్లు,-వ్యవసాయ యాంత్రీకరణ 187.68 కోట్లు, వడ్డీలేని రుణాలు రూ.628 కోట్లు -అన్నదాత సుఖీభవ రూ. 4,500కోట్లురైతు సేవాకేంద్రాలురూ.26.92కోట్లు వాటిద్వారా ఎరువుల పంపిణీ ఇంటిగ్రేటెడ్ అగ్రిల్యాబ్స్ రూ.44.03 కోట్లు పంటలబీమా రూ.1,023 కోట్లు వ్యవసాయ శాఖ రూ. 8,564.37 కోట్లు.ఉద్యానశాఖ రూ.3,469.47 కోట్లుపట్టు పరిశ్రమ రూ.108.44 కోట్లువ్యవసాయ మార్కెటింగ్ రూ. 314.8 కోట్లు సహకారశాఖ రూ.308.26 కోట్లుప్రకృతి వ్యవసాయం రూ.422.96 కోట్లు ఉచిత వ్యవసాయ విద్యుత్ రూ.7,241.3కోట్లు నీటిపారుదల ప్రాజెక్టుల నిర్వహణ రూ. 14,637.03 కోట్లు తదితర కేటాయింపులు జరిపారు. ●

# 'తెలుగు' రగడ!

తమిళనాడు

ఎ.వి.వి ప్రసాద్

సినిమా రంగంలో పేరుసాధించిన నటీనటులు గాని, ఇతర విభాగాలకు చెందిన వారుగాని యధేచ్ఛగా ఏదైనా మాట్లాడవచ్చునా? ఇతర ఏరంగంలోకైనా ప్రవేశించి అక్కడ కూడా రాజ్యమేలేప్రయత్నం చేయవచ్చునా? చాలా కాలం నుంచే చర్చనీయాంశమవుతున్న విషయం ఇది. ఇటీవల నటి కస్తూరివ్యాఖ్యలు వివాదంతో ఈచర్చ మరోసారి తెరపైకి వచ్చింది. నటీనటులు సినిమా రంగంలో పాపులరైన తర్వాత వ్యాపారరంగంలోకో, రాజకీయ రంగంలోకో ప్రవేశించడం, అక్కడ కూడా కొందరు రాణించడం సాధారణమైపోయింది. దక్షిణాదిలో తమిళనాట ఈధోరణి ఎక్కువగా కనిపిస్తుంది.దక్షిణాదిలోని నాలుగు ప్రధాన భాషల చలన చిత్రరంగాలు మద్రాసు (చెన్నై) లోనే మొదటి నుంచి వర్ధిల్లడంతో ప్రభావం పరస్పరం పడి తమిళుల తర్వాత తెలుగు నటీనటులు రాజకీయాలలో రాణిస్తూవచ్చారు. కొందరు వ్యాపార రంగంలోను ప్రముఖులయ్యారు. మరికొందరు సాహిత్య, ఆధ్యాత్మిక రంగాల్లోను రాణించిన వారున్నారు. అయితే కొందరు మిడిమిడిజ్ఞానంతో 'వాక్ స్వాతంత్ర్యం' ఉన్నది కదా అని యధేచ్ఛగా ప్రకటనలు చేస్తేనే సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ఇటీవలి కస్తూరి వివాదం అటువంటిదే. తమిళనాడులోనితెలుగువారిపై చేసిన వ్యాఖ్యలు ఆమె అరెస్టయ్యేవరకు తీసుకువెళ్లాయి.గత శనివారం (16,నవంబరు) కస్తూరిని హైదరాబాద్‌లో అరెస్టు చేసి చెన్నైలోని ఎగ్మూర్ కోర్టులో హాజరు పరచగా ఆమెకు 14 రోజుల రిమాండ్‌విధించి జైలుకు పంపించారు. అయితే తాను 'సింగిల్ మదర్'నని 'స్పెషల్లీ ఏబుల్డ్ చైల్డ్' ఉన్నదనీ చెప్పడంతో, కోర్టు సానుభూతితో కేసును విచారించి ఐదురోజులలోపునే బెయిలు మంజూరు చేసింది.అయితే అసలు వివాదం అక్కడితో ముగియలేదనే చెప్పాలి.అది మరికొన్ని మలుపులు తిరుగుతూ కొత్తవివాదాలను సృష్టిస్తున్నట్లుగా కనిపిస్తోంది.నవంబరు 4న తమిళ బ్రాహ్మణ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరైన కస్తూరి శంకర్ మాట్లాడుతూ 300 సంవత్సరాల క్రితం రాజుల కాలంలో అంతఃపుర మహిళలకు సేవ చేయడానికి వచ్చినవారే తెలుగువారని వ్యాఖ్యానించారు. అదే తర్వాత సంచలనంగా దుమారం రేపింది. అటు తమిళులు, తెలుగువారు కూడా తీవ్రంగానే స్పందించారు. అప్పట్లో అలా వచ్చిన తెలుగువారందరు ఇప్పుడు తమది తమిళజాతి అంటూ పెద్దపెద్ద మాటలు మాట్లాడుతున్నారని కూడా ఆ సమావేశంలో కస్తూరి వ్యాఖ్యానించడం మరింత వివాదాస్పదమైంది. ఈ వివాదం ఎక్కడిదాకా వెళ్లిందంటే తమిళులు, తెలుగువారి పుట్టుపూర్వోత్తరాలను సైతం బయటకు లాగింది. మళ్లీ వాటిపై వివాదాలు. అఖిల భారత తెలుగు సమ్మేళనం తరపునఎగ్మూర్ పోలీసు స్టేషన్‌లోకేసు నమోదవడంతో సమన్లు తీసుకొని పోలీసులు వెళ్లారు కానీ ఆమె చెన్నైలో లేకపోవడంతోపరారైనట్లు ప్రకటించారు. తర్వాత హైదరాబాద్‌లోపట్టుబడిన కస్తూరిని పోలీసులు చెన్నైకి తరలించారు. తాను తెలుగువారికి వ్యతిరేకంగా మాట్లాడలేదనీ,తనవ్యాఖ్యలను కొందరు వక్రీకరించారనీ అంటున్నా సోషల్ మీడియాలో ఆమె విడియోలు హల్‌చల్ చేస్తూ వాస్తవమేమిటో వెల్లడిస్తున్నాయి. డిఎంకె పార్టీని విమర్శించినట్లుగా ఉన్నా,ఆమెవ్యాఖ్యలు తెలుగువారిని కించపరిచేవిగా కూడా ఉన్నాయన్నదే పలువురి అభిప్రాయం.నిజానికి ఏడుకోట్ల తమిళనాడు జనాభాలో రెండు కోట్లుపైగా తెలుగువారున్నారు.ప్రభుత్వ ఖజానా లెక్కలప్రకారం చూసినా చెన్నైలో తెలుగువారు 48శాతం ఉన్నారు. మిగిలిన భాషలవారు 15శాతంఉంటే తమిళులు 37 శాతం వరకుఉన్నారు. అంటే మెజారిటీ తెలుగువారిదే. తెలుగువారంటే కొన్ని వందల యేళ్లుగా తమిళనాడులో స్థిరపడిన తెలుగువారి సంతతి. చరిత్రలోకి వెళ్తేచాలా ఆసక్తికరమైన విషయాలు తెలుస్తాయి. తమిళనాడులోని మెజారిటీ ప్రాంతాలలో తెలుగువారిదే ఇప్పటికీ ఆధిక్యం.తెలుగు ఓట్లను కాదనుకునే ఏ రాజకీయ పార్టీ అక్కడ లేదనే చెప్పాలి. ప్రస్తుతం స్టాలిన్ ప్రభుత్వంలో కూడా ఐదుగురు మంత్రులు తెలుగువారే. అన్నా డిఎంకె, డిఎంకె పార్టీలలోని ముఖ్యులలో చాలా మంది తెలుగువారే. డిఎంకె అధినేత అయిన స్వర్గీయ కరుణానిధిగాని,అన్నా డిఎంకె అధినేత్రి అయిన స్వర్గీయ జయలలితగాని తెలుగుమూలాలున్నవారే. కొచ్చిన్‌లోనో, త్రివేండ్రంలోనో వినిపించని తెలుగు చెన్నైలో వినిపిస్తుంది. భాషావాదం, ద్రవిడవాదం ప్రబలిన తర్వాత అక్కడి తెలుగువారు కూడా తమమూలాలను మరుగుపరుచుకొంటున్నారు గాని తమిళనాడులోని అధిక శాతం ప్రాంతాలలో ఎవరిని కదిలించినా తెలుగే వినిపిస్తుంది.ఇంకా ఆశ్చర్యం కలిగించే మరో విషయం చెన్నైనగర నిర్మాణానికి ఆద్యులు తెలుగువారే.చరిత్రపుటలు తిప్పితే ఈవిషయంతెలుస్తుంది. వీటిలో ఎన్నివిషయాలు కస్తూరికితెలుసునో, లేదో కానీ అనవసరమైన వ్యాఖ్యలుచేసి వివాదంలో చిక్కుకొన్నారు. తాను డిఎంకెను విమర్శించే నేపథ్యంలో తెలుగువారికీ అన్యాయం జరిగిందని చెప్పాను కానీ తూలనాడలేదని సమర్థించుకోవడానికి ఆమె ప్రయత్నించారు కానీ దానికి తగిన పబ్లిసిటీ లభించకపోవడంతో వివాదం రాజుకొంటూనే ఉంది. భాషాప్రయుక్త రాష్ట్రాల విభజనకు ముందు తమిళనాడులో స్థిరపడిన తెలుగువారిని 'స్థానికులు'గానే పరిగణిస్తూ బ్రాహ్మణులను మాత్రం పరాయివాళ్లుగా భావించడమేమిటంటూఆమె మరోప్రశ్న కూడావేశారు.ఇది కూడా చాలా వివాదాస్పదమైంది.కులాల పేరుచెప్పి ఆమె పాపులర్ అవుదామనుకొంటున్నారంటూ కొందరు ఆగ్రహించడంతో తన అభిప్రాయం అది కాదంటూ మళ్లీ ఆమె నాలుక్కరుచుకున్నారు.ఆమె ఇలాఏదోఒకటి అనడం, అది వివాదాస్పదమైతేతాను అలా అనలేదనడం ఇటీవల చాలాసార్లు జరిగింది. కేవలం వివాదాలతోనే పాపులర్ కావాలనుకుంటే అది ఎంతమాత్రం మంచిదికాదనే చెప్పాలి. కస్తూరి వ్యాఖ్యలతో తమిళనాడులోని తెలుగు సంఘాలేగాక హైదరాబాద్‌లోని తెలుగు ప్రముఖులుకూడా తీవ్ర వ్యతిరేకత వ్యక్తంచేశారు. ఆమె ఇప్పటికైనా తన పొరబాటును గ్రహించి దానికి తగిన విధంగా వివరణ ఇస్తే బాగుంటుంది. ●


నటి కస్తూరి

# అధినేతలకు అరెస్టు వారంట్లు!

ఇజ్రాయెల్

గన్ని మోహన్


సరిహద్దుదేశాల్లో కొనసాగుతున్న యుద్ధకాండ ఆదేశాల్లోనిసామాన్య పౌరులకు జీవించడం కష్టంగా మారిపోతోంది. ఆధిపత్య ధోరణులు, సామ్రాజ్యవిస్తరణ కాంక్షలు పెరిగిపోతున్న నేటి తరుణంలో అధినేతలపై అంతర్జాతీయ కోర్టు జారీచేసిన అరెస్టు వారంట్లు ఈవారంలో ప్రపంచవ్యాప్తంగా చర్చకు దారితీసాయి. తాజాగా ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు, ఆయన రక్షణశాఖలో పనిచేసిన యోవ్ గ్యాలంట్‌లపై అంతర్జాతీయ కోర్టు అరెస్టువారంట్లు జారీచేసింది. హేగ్‌లోని అంతర్జాతీయ న్యాయస్థానం పబ్లిక్‌ప్రాసిక్యూటర్ కరీమ్ ఖాన్ ఇందుకు సంబంధించిన ఆధారాలను నివేదించి నెతన్యాహుపై అరెస్టువారంట్లు జారీచేయాలని కోరారు. మొత్తం 124 మంది సభ్యదేశాల ఆమోదం ఉన్న ఈ అంతర్జాతీయ న్యాయస్థానంలో వాస్తవానికి ఇజ్రాయెల్, అమెరికాల ప్రాతినిధ్యం లేదు. అదేవిధంగా రష్యాకూడా లేదని పుతిన్ వాదన వినిపిస్తున్నారు. నెతన్యాహుకు ముందే రష్యా అధ్యక్షుడు పుతిన్ ఉక్రెయిన్‌పై సాగించిన దండయాత్రలో యుద్ధనేరాలకు పాల్పడ్డారంటూ ఆయనపైనా అరెస్టు వారంట్ అయింది. అయితే ఇప్పుడు గమనించాల్సింది ఏంటంటే ఈ ఇరువురు అధినేతలు కూడా ఈ వారంట్లను ఖాతరు చేయడంలేదు. నెతన్యాహు అయితే తనను ఏశక్తి కూడా అడ్డుకోలేదని, ఇజ్రాయెల్ ప్రజల రక్షణకోసం తాను చేస్తున్న ప్రతి చర్యను అడ్డుకునే శక్తి ఏదీ లేదంటూ బహిరంగంగానే వ్యాఖ్యలు చేసారు.అలాగే రష్యా అధినేత పుతిన్ కూడా అంతర్జాతీయ కోర్టు పరిధిలోకి తాము రామంటూ తనపై జారీచేసిన అరెస్టు వారంట్ కేవలం అవాస్తవాలను ఆధారంగా చేసుకుని జారీ చేసిందేనని అన్నారు. వాస్తవానికి అంతర్జాతీయ కోర్టు ఒక అధినేతపై వారంట్ జారీ చేసిందంటే ఇకపై ఆ నేత ఏ దేశానికి వెళ్లినా అంటే కోర్టు ఏర్పాటు కోసం రోమ్‌లో జరిగిన ఒప్పందంపై సంతకాలు చేసిన 124 దేశాల్లో ఎక్కడ పర్యటించినా అరెస్టు చేయవచ్చు. ఆరోపణలు ఎదుర్కొంటున్న నాయకుడు, మంత్రి లేదా ప్రధాని అధ్యక్షుడు ఇలా ఎవరైనా సరే వారిని ఆ దేశం అరెస్టుచేసి అంతర్జాతీయ న్యాయస్థానం ముందు నిలబెట్టే వెసులుబాటు ఉంది. నెతన్యాహు యుద్ధంతో పాటు మానవతా తప్పిదాలు కూడా చేసారని అవన్నీ యుద్ధనేరాల కిందకే వస్తాయంటూ చీఫ్ పిపి కరీమ్‌ఖాన్ పేర్కొంటున్నారు.వాటిలో పౌరులకు మందులు, నిత్యావసరాలంటే ఆహారం, విద్యుత్, మంచినీరు, వంటివి అందకుండా చేయడం, చివరకు అంతర్జాతీయ మానవతా సాయాన్ని కూడా నిలిపివేసే విధంగా చర్యలు చేపట్టారని అభియోగాలు నమోదయ్యాయి. ఇప్పటికే ఐక్యరాజ్యసమితిలోని మానవహక్కుల కమిటీ అటు ఉక్రెయిన్ లోను, ఇటు గాజాస్ట్రిప్‌లోను కూడా రష్యా, ఇజ్రాయెల్‌లు యుద్ధనేరాలకు పాల్పడినట్లు నివేదికలు విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు తాజాగా ఈవారంట్లపై సభ్యదేశాలు స్పందించాయి. ప్రత్యేకించి నాటోదేశాల్లో ఇజ్రాయెల్ అధినేత కనుక పర్యటిస్తే ఏ క్షణంలోనైనా అరెస్టు చేయవచ్చు. అయితే మిత్ర దేశాలైన అమెరికా, ఉత్తర కొరియా వంటిదేశాలు ఈ వారంట్లను ఖండించాయి. ఇజ్రాయెల్ నేతకు భద్రత అనివార్యం అవుతుందని కూడా భరోసా ఇచ్చాయి. ఇక ఫ్రాన్స్, బ్రిటన్, యూరోపియన్ యూనియన్ వంటి దేశాల్లో కనుక పర్యటనకు వెళితే ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహును ఆ దేశాలు అరెస్టు చేసే ప్రమాదం లేకపోలేదు. అయితే ఆదేశాల ధోరణులను బట్టి ఈ అరెస్టులు ఉంటాయి. గతంలో ఉక్రెయిన్ యుద్ధనేరాలపై అరెస్టువారంట్లు జారీ అయిన రష్యా అధ్యక్షుడు పుతిన్ మంగోలియాలో పర్యటించారు. ఆ దేశం కూడా ఐసిసిలో సభ్యదేశమే. అయితే ఎలాంటి అరెస్టులు చేయ బోమనిముందే తెగేసి చెప్పింది. దీనితో ఆనాడు పుతిన్ అరెస్టు అంశం తెరపైకి రాలేదు. అలాగే పుతిన్ చైనా, ఉత్తరకొరియా ఇతర నాటో వ్యతిరేక కూటమి దేశాల్లో ఎక్కడ పర్యటించినా అరెస్టు కాబోరన్న ధీమా ఉంది. ఇప్పుడు అదేవిధంగా ఇజ్రాయెల్ ప్రధానికి సైతం అమెరికా మిత్రదేశాలన్నీ కూడా భద్రత కల్పించే అవకాశాలు కూడా లేకపోలేదు.ఇప్పటికే అమెరికా ఈ వారంట్ల జారీని తీవ్రంగా ఖండించింది. అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు ఏర్పాటుకు 1998 లో రోమ్‌లో జరిగిన అంతర్జాతీయ ఒప్పందంలో 124 దేశాలు సంతకాలు చేసాయి. అందులో యుకె కూడా ఉంది. ఐసిసి చట్టాన్ని 2001లో యుకె కూడా ఆమోదం తెలిపింది. ఈ చట్టం ప్రకారం ఎవ్వరైనా సరే ఐసిసి అరెస్టు వారెంట్ జారీ అయి తమ దేశంలోకి వస్తే వాటి ఆధారంగా అదుపులోకి తీసుకుని ఆదేశ కోర్టులో హాజరు పరిచి ఆ తర్వాత హేగ్‌లోని అంతర్జాతీయ కోర్టులో ప్రవేశపెట్టాల్సి ఉంటుంది. అప్పుడు ఆ కోర్టు విచారణ ప్రారంభిస్తుంది. ఇప్పుడు ఇజ్రాయెల్ మిత్రదేశాలు అమెరికాతోపాటే అగ్రరాజ్యం మిత్రదేశాలు కూడా అమెరికా నిర్ణయాన్ని గౌరవించాల్సి ఉంటుందంది. అలాగే అర్జెంటీనా కూడా అరెస్టు వారంట్లు జారీ చేయడాన్ని ఖండించింది. యూరోపియన్ యూనియన్ మాత్రం అంతర్జాతీయ చట్టం జారీచేసిన వారెంట్లను గౌరవించాల్సి ఉంటుందని, న్యాయసూత్రాలకు అనుగుణంగా నడుచుకోవాల్సిందేనని చెపుతూ యూరోపియన్ యూనియన్‌లోని దేశాల్లో ఎక్కడ పర్యటించినా అరెస్టు అవకాశం లేకపోలేదన్న సంకేతాలిచ్చింది. అందువల్లనే ఇప్పుడు రష్యా అధ్యక్షుడు పుతిన్‌కానీ, ఇజ్రాయెల్‌ప్రధాని బెంజమిన్ నెతన్యాహు కానీ తమ మిత్రదేశాలు మినహా మరెక్కడా పర్యటనకు వెళ్లకపోవచ్చు. అయితే పుతిన్‌లాంటి మొండిధైర్యం నెతన్యాహులోకూడా అంతకుమించే ఉన్నాయి. అందువల్ల ఇద్దరూ కూడా ఇప్పుడు ఐసిసి వారెంట్లను బేఖాతర్ చేసిన నేతలుగా ప్రస్తుతం చరిత్రకెక్కారు.అయితే ఐసిసి ఏవిధంగా స్పందిస్తుందన్నదే ఇప్పుడు మిలియన్ డాలర్ ప్రశ్న. ఐసిసి భవిష్యత్ కార్యాచరణ ఆధారంగానే ఈ నేతల భవిష్యత్తు ఉంటుందని నిస్సందేహంగా చెప్పవచ్చు. ●


బెంజమిన్

# దేశంలో ఈ కీచకపర్వం ఇంకెన్నాళ్లు?

యేచన్ చంద్ర శేఖర్

డిసెంబర్ 2012లో దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన నిర్భయ అ(హ)త్యాచార సంఘటన యావత్ దేశాన్ని కుదిపేసిన నేపథ్యంలో అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా నేరస్థులను ఉక్కుపాదంతో నలిపివేసేందుకు లోక్‌సభలో మార్చి19, రాజ్యసభలో మార్చి 21,2013 నిర్భయ చట్టం" ఆమోదం పొంది అమలులోకి వచ్చినప్పటికీ పరిస్థితిలో వీసమెత్తు మార్పుకూడా రాకపోవడం అత్యంత శోచనీయం. దేశంలో సగటున ప్రతి 16.6 నిమిషాలకు ఒక అత్యాచారం జరుగుతోందన్న విషయం మనలో ఎందరికి తెలుసు? నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్సీఆర్బీ) అధ్యయనం ప్రకారం రాజస్థాన్‌లో ప్రతి గంట37 నిమిషాలకు, ఉత్తరప్రదేశ్ 2 గంటల 22 నిమిషాలకు అత్యాచారాలు జరుగుతుండగా తరువాత స్థానాల్లో మధ్యప్రదేశ్, మహారాష్ట్రలున్నాయి. ఆంధ్రప్రదేశ్లో ప్రతి 14 గంటల 6 నిమిషాలకు,తెలంగాణలో 10 గంటల 45 నిమిషాలకు మహిళలపై అత్యాచారాలు జరుగుతున్నట్లు ఎన్‌సి ఆర్ బి నివేదిక ద్వారా తెలుస్తోంది. మన దేశంలో కొన్ని కఠినమైన చట్టాలున్నప్పటికీ అవి అత్యాచారాలను అరికట్టడంలో నిస్సహాయంగా మిగిలిపోతున్నాయి. కోల్కతాలో డాక్టర్‌పై అత్యాచారం, హత్య కేసు దావానలంలా వ్యాపించి దేశవ్యాప్తంగా వైద్యుల నిరసనలకు, ప్రజాందోళనలకు దారితీసింది. ఈ సంఘటన వెలుగులోకి వచ్చినప్పటి నుండి విభిన్న కథనాలు,దిగ్భ్రాంతికరమైన నివేదికలు బయటకు వస్తుండడంతో పోలీస్‌శాఖ మాత్రం వాటిని నిరాధారమైన నివేదికలుగా కొట్టిపారేస్తూ, నిర్ధారణ లేకుండా నకిలీ సమాచారాన్ని వ్యాప్తి చేయవద్దని ప్రతి ఒక్కరినీ కోరింది. బాధితురాలి ఎముకలు విరగడం లాంటి వార్తలను, ఇతర కోణాలను ఆశాఖ ఇప్పటికే తోసిపుచ్చింది.రాష్ట్ర ముఖ్యమంత్రి, వైద్యశాఖ మంత్రి, హోం మంత్రి స్వయంగా తానే అయినప్పటికీ, మమతా బెనర్జీ ఈ కేసులో పరోక్షంగా నిందితులను కాపాడేందుకు ఉదాసీన వైఖరి ప్రదర్శిస్తున్నారని సర్వత్రా విమర్శలు వస్తున్న నేపథ్యంలో కోల్కతా హై కోర్టు కేసును సిబిఐకి అప్పగించింది. ఈ కేసును సుమోటోగా స్వీకరించిన సుప్రీం కోర్టు నేరాన్ని ఉదయమే గుర్తించినప్పటికీ కళాశాల ప్రిన్సిపాల్ అది ఆత్మహత్య అన్నట్లు సమాచారం అందించే ప్రయత్నంచేయడం, మృతదేహం బాధితురాలి బంధువులకు అప్పగించిన మూడు గంటల తరువాత రాత్రి 11.45 గంటలకు ఎఫ్ఐఆర్ నమోదు చేయడం పట్ల రాష్ట్ర ప్రభుత్వం, పోలీసుశాఖ, కళాశాల అధికారుల వైఖరిపై తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ దర్యాప్తు నివేదికను 24గంటల్లో సమర్పించాలని ఆదేశించింది. ఇదిలా ఉండగా ఇటీవల మహారాష్ట్ర, బద్లాపూర్‌లోని ఓ పాఠశాలలో నాలుగేళ్ల బాలిక టాయిలెట్లో ఉండగా శుభ్రం చేసే నెపంతో లోపలికెళ్ళిన స్వీపర్ వారిపై లైంగిక వేధింపులకు పాల్పడడం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. దేశ వ్యాప్తంగా ఇలాంటి ఉదంతాలు ప్రతిరోజు చోటుచేసుకుంటూనే ఉన్నప్పటికీ కొన్ని మాత్రమే వెలుగులోకి వస్తున్నాయి. 2012లోనే లైంగిక వేధింపులనుండి బాలలను రక్షించడానికి భారత ప్రభుత్వం లైంగిక నేరాల నుండి పిల్లలరక్షణ చట్టాన్నిఆమోదించినప్పటికీ 2016 నుండి 2022 నాటికి బాలికలపై అత్యాచారాలు 96.8శాతం అధికంకాగా కేవలం 2022 లోనే 38,911 కేసులు నమోదుకావడం మానవత్వం ఉన్న ఎవరివెన్నులోనైనా వణుకు పుట్టించకమానదు. ఇలాంటి నేరాలలో కనీసశిక్షను 10సంవత్సరాల నుండి జీవిత ఖైదుగా పొడిగించే అవకాశంతోపాటు బాధితవ్యక్తి 12ఏళ్ల లోపు ఉంటే మరణశిక్ష విధించడం, నేరస్తుడు 16ఏళ్ల వయస్సు దాటితే బాలనేరస్థుడిగా పరిగణించకపోవడం లాంటి మార్పులు చేసినప్పటికీ కేసుల సంఖ్యలో తగ్గుదల ఉండడం లేదు. కారణం 2019నాటి ఎన్సీఆర్బీసమాచారం ప్రకారం, దేశంలో ప్రతిరోజూ సగటున 88 అత్యాచారాలు జరుగుతున్నప్పటికీ 27.80 శాతం కంటే తక్కువ కేసులలో మాత్రమే నేరం నిరూపించబడి నేరస్తులు శిక్షింపబడుతున్నారు. నేర నిరూపణ శాతం తక్కువగా ఉండటంపై ఆందోళన వ్యక్తం చేస్తూ, 90శాతం కేసులలో నేరస్థులు నిర్దోషులుగా శిక్ష నుండి తప్పించుకుంటున్నారని సుప్రీంకోర్టు కూడా అభిప్రాయపడింది. అత్యాచారం ఒక క్రిమినల్ నేరం కావడం,



దీని విచారణకు నిర్దిష్టమైన కాల పరిమితి లేకపోవడంతో కీలకమైన సాక్షాలను సులభంగా తారుమారు చేయగలగడం వల్ల తగినంత సమయం గడిచిపోతే అత్యాచారం నేరం జరిగిందని నిరూపించడం కష్టమవుతుంది.అత్యాచారం నేరాన్ని నిర్ధారిస్తున్నప్పుడు రుజువు చేయవలసిన బాధ్యత ఎల్లప్పుడూ ప్రాసిక్యూషన్‌పై ఉంటుంది. శిక్ష కూడా దాదాపు పూర్తిగా ప్రాసిక్యూట్రిక్స్ సాక్ష్యంపై ఆధారపడి ఉంటుంది. దీనితోపాటు చట్టంపట్ల నేరస్థులలో భయం లేకపోవడం, అందుబాటులో ఉన్న చట్టాల అమలులో అలసత్వం, పేలవమైన పోలీస్ న్యాయ వ్యవస్థలు, నేరస్థుడు(లు) పలుకుబడి వర్గానికి చెందినవారైతే బాధిత వ్యక్తి వారి బంధువులు చట్టపరమైన చర్యలకు వెనుకంజ వేయడం, ఒకవేళ వారు ధైర్యం చేసి అందుకు ఉపక్రమించినప్పటికీ కేసులో పురోగతి ఉండకపోవడం నేరస్థులు పెట్రేగిపోవడానికి కారణమవుతున్నాయి. దేశంలో ఇలాంటి అమానవీయ సంఘటనలు జరిగినప్పుడు సాధారణ ప్రజలు, రాజకీయ పార్టీలు, మీడియా, స్వచ్ఛంద సంస్థలు, స్త్రీ అభ్యుదయ సంఘాలు అత్యంత ఆవేశకావేశాలతో పాలపొంగులా అట్టుడికి పోయి కొవ్వొత్తుల ర్యాలీలు, బంద్‌లు,రాస్తారోకోలు, జిందాబాద్,ముర్దాబాద్ నినాదాలతో హోరెత్తిస్తారు. కొన్ని టీవీ ఛానెల్లు తమ టీఆర్పీ పెంచుకోవడం కోసం బ్రేకింగ్‌లు, వరుస కథనాలను ప్రసారం చేస్తూ స్వీయ లబ్ధిపొందేందుకు ప్రయత్నిస్తుంటాయి. అంతేతప్ప సమస్య మూల కారణాలను తెలుసుకుని దానిని పరిష్కరించేందుకు నడుం బిగించరు. అధికారంలో ఉన్న ప్రభుత్వాలు కూడా కేవలం చట్టాలు రూపొందించి చేతులు దులుపుకుంటాయి తప్పనిర్దిష్టమైన కార్యాచరణతో సమస్య పూర్వాపరాలను శాస్త్రీయంగా అధ్యయనం చేసి పరిస్థితిని మెరుగుపరచే ప్రయత్నం చేయవు.దీనికితోడు పోలీసుశాఖ,మనన్యాయ వ్యవస్థ ఉదాసీన వైఖరి కూడా పరిస్థితి నానాటికీ మరింత దిగజారేందుకు దోహదపడుతున్నాయి. ఇలాంటి సంఘటనలో సాధారణంగా పరువుకు భయపడి కొందరు బాధితులు ఫిర్యాదు చేయడానికి ముందుకు రాకపోగా,మరికొన్ని సందర్భాలలో పోలీసులు త్వరితగతిన నిందితులను గుర్తించి కేసులు నమోదుచేసి నేరారోపణను రుజువు చేసే సాక్షాలను న్యాయస్థానాలలో ప్రవేశపెట్టకపోవడం, న్యాయస్థానాలు ఇలాంటి కేసులను కూడా సాధారణ కేసుల మాదిరిగా వాయిదా వేయడంతో నేరస్థులలో పరివర్తనరాకపోగా మరిన్ని అఘాయిత్యాలకు కారణమవుతోంది. 16 డిసెంబర్ 2012 నాటి నిర్భయ నేరం ఋజువు కావడంతో 13మంది నేరస్థులలో నలుగురికి ఢిల్లీన్యాయస్థానం సెప్టెంబర్ 2013 లో ఉరిశిక్ష విధించగా మార్చి 2014 హైకోర్టు ఆ తరువాత మే 2017లో సుప్రీం కోర్టు ఉరిశిక్షను ఖరారుచేసాయి. నేరస్థుల క్షమాభిక్ష అభ్యర్థనను జనవరి 2020రాష్ట్రపతి తోసి పుచ్చడంతో, ఎట్టకేలకు న్యాయమూర్తి జస్టిస్ ధర్మేందర్ రాణా ఉత్తర్వుల మేరకు ఫిబ్రవరి 1, 2020న తీహార్ జైలులో ఉరితీసారు. మొక్కై వంగనిది మానై వంగునా అన్నట్లు ఉపాధ్యాయులు పాఠశాల స్థాయి నుండి విద్యార్థులకు ఈ విషయంపై అవగాహన కల్పించడం, ఇలాంటి చర్యలకు పాల్పడడం అపరాధం అన్న భావన వారి మదిలో బలంగా నాటుకు నేలా చెయ్యడంతోపాటు తల్లిదండ్రులు ఖచ్చితంగా తమ సంతానం కోసం కొంత సమయం కేటాయించి ప్రత్యేకంగాహార్మోన్ల ప్రభావం అధికంగా ఉండే యుక్తవయసులో వారి ప్రవర్తనను నిశితంగా గమనిస్తూ వారు సత్ప్రవర్తన దిశలో పయనించేలా చేయూతనందించాలి. అత్యాచార సంఘటనలలో నేరస్థులను కఠినాతికఠినంగా శిక్షించాలి. ఈ శిక్ష కొన్ని నెలలు/ యేళ్ల జైలుశిక్ష, జరిమానాతో సరిపెట్ట కూడదు. భారత రాజ్యాంగం ద్వారా సిద్ధించే అన్ని హక్కులను, పాస్‌పోర్ట్, డ్రైవింగ్ లైసెన్స్, ఆధార్ కార్డ్, బ్యాంక్ అకౌంట్లను కనీసం పదేళ్లపాటు రద్దు చేయాలి. అవసరమైతే చట్టసవరణ చేసేందుకు అన్ని రాజకీయపార్టీలుఏకతాటిపైకి రావాలి. ప్రగతిశీల భావాలు గల సాధారణ పౌరులు, స్వచ్ఛంద సంఘాలు ఈ అంశంలో అన్ని రాజకీయ పార్టీలపై వత్తిడి పెంచే బాధ్యతను తమ భుజస్కంధాలపైవేసుకోవాలి. భారత న్యాయ వ్యవస్థ ఈ సమస్య తీవ్రత దృష్ట్యా, కేసులను విచారించడానికి ప్రత్యేక ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేయడంతో పాటు విచారణప్రక్రియ పూర్తి చేయడానికి నిర్దిష్టమైన కాలపరిమితి విధించాలి. ●

# 26న 'మహా' సిఎం ప్రమాణం



## రేసులో ఫడ్నవిస్‌కు అగ్రస్థానం

## కేంద్ర మంత్రిగా షిండేకు అవకాశం!

## అజిత్‌పవార్‌కు మళ్లీ డిప్యూటీ సిఎం

**ముంబయి, నవంబరు 23:** మహారాష్ట్ర ఎన్నికల్లో మహాయుతి కూటమి ఘనవిజయం సాధించడంతో ముఖ్యమంత్రి అభ్యర్థి ప్రమాణ స్వీకారం తేదీని కూడా ఖరారుచేసారు. ఈనెల 26వ తేదీ సోమవారం ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం ఉంటుందని కూటమి నేతలు వెల్లడించారు. కూటమి మూడుపార్టీలు సమిష్టిగా కూర్చుని సీఎం అభ్యర్థిని నిర్ణయిస్తారనిఈ సందర్భంగా షిండే చెపుతున్న సంగతి తెలిసిందే. బిజెపిశాసనసభా పక్ష సమావేశం ఈనెల 25వ తేదీ నిర్వహించాలనినిర్ణయించారు. అలాగే ఎన్సీపీ, శివసేన షిండేనేతలు కూడా అజిత్ పవార్, షిండేలను ముఖ్యమంత్రిగా ప్రకటించాలంటూ ఎవరికి వారు నినాదాలుచేస్తుండటంతో ఇపుడు సీఎం ఎవరన్న ఉత్కంఠపెరిగింది. బిజెపి వర్గాల కథనం ప్రకారం బిజెపి హైకమాండ్ దేవేంద్ర ఫడ్నవిస్‌ను ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఎంపిక అనివార్యం అని చెపుతున్నారు. అలాగే పార్టీకి ఇతోధికంగా తోడ్పాటునందించిన ఏక్‌నాథ్ షిండేను రాజీనామాచేయించి కేంద్రమంత్రిగా కేబినెట్‌లోకి తీసుకోవాలని బిజెపి అధిష్టానం యోచిస్తున్నట్లు కూడా సమాచారం. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అజిత్‌పవార్, ఏక్‌నాథ్ షిండేలతోఫోన్‌లో మాట్లాడారు. దేవేంద్రఫడ్నవిస్‌తో కూడా మాట్లాడి ప్రభుత్వ ఏర్పాటు ప్రణాళికపై చర్చలుజరిపినట్లు నేతలు చెపుతున్నారు. అంతకుముందే ఫడ్నవిస్ కేంద్రమంత్రి పియూష్ గోయల్‌ను కలుసుకున్నారు. ఇతర బిజెపి నేతలతో కలిసి కేంద్రమంత్రి బిజెపి సీనియర్ నాయకుడు భూపేంద్రయాదవ్‌ను కూడా కలిసి చర్చలుజరిపారు.

ఏక్‌హైతో సేఫ్‌హై, మోడీ హైతో ముమ్‌కిన్ హై అంటూ ఫడ్నవిస్ తన ఎక్స్‌లో పోస్టుచేసారు. ఇప్పటికే రెండుపర్యాయాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన ఫడ్నవిస్ హైకమాండ్ పట్ల అంకిత భావంతో కొనసాగుతూ వచ్చారు. అమిత్‌షా ఆదేశాలతో గత ప్రభుత్వంలో షిండే ముఖ్యమంత్రిగా కొనసాగితే ఫడ్నవిస్ డిప్యూటి సిఎంగా కొనసాగేందుకు ఎలాంటి అయిష్టతను చూపించలేదు. అలాగే ఎన్సీపీని చీల్చి అజిత్‌పవార్ నేతృత్వంలో వచ్చిన ఎమ్మెల్యేల కూటమినికూడా తనలో చేర్చుకుని డిప్యూటీగా అజిత్‌కు అప్పగించడాన్ని కూడా తనే సిఫారసుచేసినట్లు సమాచారం. వీటన్నింటి నేపథ్యంలో మహారాష్ట్ర రాజకీయాల్లో తలపండిననేతగా వెలుగొందుతున్న ఫడ్నవిస్‌కే సీఎం పదవిమళ్లీ దక్కుతుందన్న భావన సర్వత్రా నెలకొంది. ఇక ఎన్సీపీ చీలికవర్గం నేత అజిత్‌పవార్‌కు యధావిధిగా మళ్లీ డిప్యూటి సిఎం పదవిని అప్పగిస్తారన్న ప్రచారం ఊపందుకుంది. ఫడ్నవిస్ మళ్లీ సిఎంగావస్తే హ్యాట్రిక్ సిఎంగా రికార్డు సాధించినవారవుతారు.



## పార్లమెంటులో వయనాడ్

# గొంతుకనవుతా!

## ఎన్నికల ఫలితాలపై ప్రియాంక గాంధీ

**వయనాడ్, నవంబరు 23:** ప్రత్యక్ష రాజకీయాల్లో అరంగేట్రంచేసి తొలిసారి భారీ మెజార్టీతో గెలిచిన ప్రియాంక వయనాడ్ ప్రజల అభిమానానికి రుణపడి ఉంటానని వ్యాఖ్యానించారు. ఉప ఎన్నికల్లో సమీప ప్రత్యర్థి సిపిఐ నేతపై 4.08 లక్షల మెజార్టీతో గెలిచిన ప్రియాంక ఫలితాలపై స్పందించారు.

మీరునాపై ఉంచిన నమ్మకానికి ఉప్పొంగిపోతున్నానని హర్షం వ్యక్తంచేసారు. పార్లమెంటులో వయనాడ్ గళం వినిపించేందుకు ఎదురు చూస్తున్నానని ఆమె అన్నారు. ఇది మీ విజయం అనిభావించేలా మీ కలలు, ఆశలను అర్థంచేసుకున్న వ్యక్తిగా పార్లమెంటులో నా గళం వినిపిస్తాను. ఈ గౌరవాన్ని అందించి నాపై అపారమైన ప్రేమ చూపించినందుకు ధన్యవాదాలని యుడిఎఫ్‌లోని సహచరులు, కేరళ వ్యాప్తంగా ఉన్న నాయకులు కార్యకర్తలు వలంటీర్లు నాకోసం ఎంతగానో కష్టపడిపనిచేసిన కార్యాలయ ఉద్యోగులకు ధన్యవాదాలన్నారు. మీరంతా రోజుకు 12 గంటలు అవిశ్రాంతంగా నాతోకలిసి ప్రయాణించి మనమంతా నమ్మె ఆశయాలకోసం నిజమైన సైనికుల్లాపనిచేసారని, నా తల్లి, భర్త పిల్లలు అందించిన ప్రేమ, ధైర్యానికి ఈకృతజ్ఞతలు ఎంతమాత్రం సరిపోవన్నారు. రాహుల్ నువ్వు అందరికంటే ధైర్యవంతుడివి. నాకు వెన్నంటి నిలిచినందుకు థాంక్యూ అని ప్రియాంక తన సోషల్‌మీడియా పోస్టులో వెల్లడించారు.



## మసకబారుతున్న మరాఠా యోధుని ప్రతిష్ట

### శరద్‌పవార్‌ను ఆదరించని మరాఠా ఓటర్లు

**ముంబయి, నవంబరు 23:** రాజకీయ కురువృద్ధుడు ఎన్సీపీ వ్యవస్థాపకుడు శరద్‌పవార్ ప్రాభవం మహారాష్ట్రలో మసకబారుతోంది. కాంగ్రెస్ పార్టీనుంచి వేరుపడి ఆయన ఎన్సీపీని స్థాపించి రాష్ట్ర రాజకీయాలనుకూడా శాసించారు. అయితే ఆయన అన్న కుమారుడు అజిత్‌పవార్ గత ఏడాది పార్టీని చీల్చి బిజెపి కూటమిలోచేరాడు. దీనితో తాను ప్రారంభించిన పార్టీ తనకు కాకుండాపోయింది. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో తన మార్కురాజకీయాలు నడిపించాలనిచూసిన ఆయన్ను మరాఠా ప్రజలు ఆదరించలేదు. ఎంవిఎకూటమిలోభాగంగా 86 స్థానాల్లో పోటీచేసిన శరద్‌పవార్ ఎన్సీపీ విభాగంకేవలం 13 సీట్లకే పరిమితం అయింది. బారామతినుంచి పోటీచేసిన అజిత్ తన సోదరుడి కుమారుడు ఎన్సీపీ ఎస్పీ అభ్యర్థి యుగేంద్ర పవార్‌పై ఘన విజయం సాధించారు. బిజెపి అజిత్‌ను తట్టుకుని ఆయన కూతురు ఎంపి సుప్రియా సూలే పార్టీని నిలబెట్టగలుగు తారా అన్న సందే హాలు వ్యక్తం అవుతున్నాయి.

## కర్ణాటకలో కాంగ్రెస్ విజయంపై సిఎం హర్షం



**బెంగళూరు, నవంబరు 23:** మహారాష్ట్రలో ఘోర పరాభవం ఎదుర్కొన్న కాంగ్రెస్ కర్ణాటకలో మూడు అసెంబ్లీ స్థానాలకు జరిగిన ఉప ఎన్నికల్లో విజయంసాధించింది. శిగ్గావ్, సండూరు, చెన్నపట్నంలో ఆ పార్టీ అభ్యర్థుల విజయంపై సిఎం సిద్ధరామయ్య హర్షం వ్యక్తం చేశారు. మూడు స్థానాల్లోనూ కాంగ్రెస్ అభ్యర్థుల్ని గెలిపించిన ప్రజలకు ఎక్స్‌వేదికగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. విపక్షాలు నిరంతరం దూషణలు, తప్పుడు ఆరోపణలకు ఎదురొడ్డి సాధించి ఈ విజయం ఓ అద్భుతంలా కనపడుతోందన్నారు. ఈ సమయంలో ఈ విజయానికి కృషి చేసిన కార్యకర్తలు, నేతలను అభినందించారు. ఈ గెలుపుతో ప్రభుత్వంపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. ఈ ఫలితాలు ప్రజల కోసం పనిచేయాలనే తమ సంకల్పాన్ని మరింత బలోపేతం చేస్తున్నాయన్నారు. కర్ణాటకలోని చెన్నపట్నంలో జెడిఎస్ అభ్యర్థి, మాజీ సిఎం కుమారస్వామి తనయుడు నిఖిల్ కుమారస్వామిపై శిగ్గావ్, సండురు స్థానాల్లో బిజెపి అభ్యర్థులపై కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించారు. 2023లో జరిగిన కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో ఈ మూడు స్థానాలను మూడు ప్రధాన పార్టీలు గెలుచుకున్నవే. గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో శిగ్గావ్‌లో బిజెపి అభ్యర్థి బసవరాజ్‌బొమ్మై, చెన్నపట్నంలో జెడిఎస్ అభ్యర్థి కుమారస్వామి, సండూరులో కాంగ్రెస్ అభ్యర్థి తుకారాం అప్పట్లో గెలిచారు. ఈ ముగ్గురూ 2024 లోక్‌సభ ఎన్నికల్లో గెలిచి తమ శాసనసభ సభ్యత్వాలకు రాజీనామా చేయడంతో ఉపఎన్నికలు అనివార్యమయ్యాయి. అయితే తాజాగా నిర్వహించిన ఉప ఎన్నికల్లో గతంలో గెలిచిన స్థానాన్ని నిలబెట్టుకోవడంతో పాటు మరో రెండుస్థానాలను కాంగ్రెస్ తన ఖాతాలో వేసుకుంది. మహారాష్ట్రలో ఘోర పరాజయంతో కాంగ్రెస్ గట్టి దెబ్బ తగినప్పటికీ, ఝార్ఖండ్‌లో జెఎంఎం,కాంగ్రెస్ కూటమి గెలుపు స్వల్ప ఊరట కలిగిస్తోంది.

## ఒకే పార్టీ ఒకదేశం దిశగా వెళుతున్నాం!

### మహారాష్ట్ర ఫలితాలపై శివసేన థాకరే వెల్లడి

**ముంబయి, నవంబరు 23:** మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలతో దేశం ఒకే పార్టీ ఒకదేశం దిశగా ముందుకు సాగుతోందని శివసేన అధ్యక్షుడు ఉద్ధవ్‌థాకరే వ్యాఖ్యానించారు. మహారాష్ట్ర ఎన్నికల్లో ఘోర పరాజయం అనంతరం ఆయన ఫలితాలను విశ్లేషించుకుని ప్రజలకుమరింత చేరువ అయ్యేందుకు కృషిచేస్తామని అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో అనూహ్యంగా విజయాలు సాధించిన నాలుగు నెలలకే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఇంతటి ఘోరపరాజయానికి గల కారణాలను విశ్లేషిస్తామన్నారు. ఎంవిఎ ర్యాలీలకు ప్రజలు భారీగానే తరలివచ్చారని, అధికార మహాయుతికంటే మెండుగా హాజరయ్యారని, ప్రజలు మా ప్రసంగాలు ఓర్పుతో విన్నారన్నారు. ఒక ఖాళీ కుర్చీ ఎలా ఓట్లను సాధించుకోగలదో అంతుబట్టకుండా ఉందన్నారు. ఈసందర్భంగా జెపినడ్డాచేసిన వ్యాఖ్యలను థాకరే గుర్తుచేసారు. భవిష్యత్తులో ఒక్క పార్టీమాత్రమే ఉంటుందని, ఇపుడు అదే దిశగా వెళుతున్నామని, ఒకేపార్టీ ఒకదేశం దిశగా ముందుకువెళుతున్నామని అన్నారు. అయితే తమపార్టీ ఆశలు సజీవంగా ఉన్నాయని, తల్లకిందులయిన ఫలితాలను మళ్లీ మెరుగుపరుచుకోగలమని అన్నారు.

## ఖైబర్‌ఫఖ్తూన్‌ఖ్వా ప్రావిన్స్‌లో హింస

### 24 గంటల్లోనే 18 మంది మృతి



**పెషావర్, నవంబరు 23:** పాకిస్థాన్‌లోని ఖైబర్‌ఫఖ్తూన్‌ఖ్వా ప్రావిన్స్‌లోజరిగిన హింసలో 18 మంది దుర్మరణం పాలయ్యారు. మరో 30 మందికిపైగా గాయపడ్డారు. వాహనాల కాన్వాయ్‌పై దాడి అనంతరం ఆఫ్ఘనిస్థాన్ సరిహద్దులోని కుర్రం జిల్లా అలీజాయ్, బగన్ తెగలమధ్య ఈ ఘర్షణ చోటుచేసుకుంది. ఈ ఘటనలో 47 మందివరకూ హత్యకు గురయ్యారు. మరోవైపు బలిషెల్, ఖార్‌కాలీ, కుంజ్ ఆలీజాయ్, మక్బాల్‌లో సైతం కాల్పులు కొనసాగుతున్నాయి. భారీ ఆయుధాలతో ఒకరిపై ఒకరు దాడులుచేసుకుంటున్నారు. ఈఘర్షణల్లో ఇప్పటివరకూ 18 మంది చనిపోగా 30 మంది గాయపడ్డారు. ఈ ఘర్షణల్లో 30 మంది చనిపోయినట్లు ప్రైవేటు కథనాలు వస్తున్నాయి. ఈ అల్లర్లలో ఇండ్లతోపాటు దుకాణాలుసైతం ధ్వంసం అయ్యాయి. ఘర్షణల కారణంగా సురక్షిత ప్రాంతాలకు ప్రజలందరూ పరారయ్యారు. పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతోశనివారం విద్యాసంస్థలను మూసివేసారు. బగన్, మండూరి, ఓచాట్‌లో 50 మందికిపైగా ప్రయాణికుల వాహనాలపై దాడులుచేసారు. ఈ క్రమంలో ఆరువాహనాలు ఢీకొనడంతో మహిళలు, పిల్లలుసహా 47 మంది ప్రాణాలు కోల్పోయారు. వాహనాలు పరాచినార్‌నుంచి ఖైబర్ ఫఖ్తూన్‌ఖ్వారాజధాని పెషావర్‌కు వెళుతుండగా ఈఘటన చోటుచేసుకుంది. బాధితుల్లో ఎక్కువ మంది షియా వర్గంముస్లింలే ఉన్నారు.

## మహారాష్ట్రలో బిజెపికి సీట్ల సునామీ: ఫడ్నవిస్



**ముంబయి, నవంబరు 23:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అధికార మహాయుతి కూటమి అద్భుత విజయం సాధించింది. ఎగ్జిట్‌పోల్స్ అంచనాలకు సైతం అందని రీతిలో సీట్లు సాధించి సునామీ సృష్టించింది. ఈ అఖండ విజయంపై బిజెపి సీనియర్ నేత, మహారాష్ట్ర డిప్యూటీ సిఎం దేవేంద్ర ఫడ్నవీస్ స్పందించారు. ప్రజలంతా నరేంద్రమోడీ వెంటే నిలిచారనడానికి ఈ ఎన్నికల ఫలితాలే నిదర్శనమన్నారు. ఇలాంటి భారీ విజయం సాధించడంలో సహకరించిన మహిళలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అనేక తప్పుడు ఆరోపణలు, బూటకపు కథనాలను ప్రచారం చేయడం, మతం ఆధారంగా ఓటర్లను వేరు చేయడం వంటి విపక్ష పార్టీల ప్రయత్నాలను జనం విఫలం చేశారన్నారు. తమ కూటమి విజయంపై ముంబయిలో విలేకరులతో మాట్లాడారు. మహారాష్ట్ర ఓటర్లు, పార్టీ శ్రేణులు, నేతల మద్దతు వల్లే విపక్షాల చక్రవ్యూహంను విచ్ఛిన్నం చేయడంలో తాను విజయంతమయ్యానన్నారు. ముఖ్యమంత్రి పదవి విషయంలో ఎలాంటి వివాదం లేదని, తదుపరి సిఎం ఎవరనే విషయంపై మహాయుతి నేతలు నిర్ణయిస్తారని ఫడ్నవిస్ స్పష్టంచేశారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యాక మూడుపార్టీలకుచెందిన నేతలు కూర్చుని నిర్ణయం తీసుకుంటారన్నారు. ఈనిర్ణయం అందరికి ఆమోదయోగ్యంగానే ఉంటుందన్నారు. సిఎం ఏక్‌నాథ్ షిండే సారథ్యంలోని పార్టీనే బాలాసాహెబ్ ఠాక్రే నిజమైన శివసేన అని ప్రజలే చూపించారన్నారు. ఇది బిజెపి విజయమన్న ఫడ్నవీస్ ఇందులో తన పాత్ర చాలా చిన్నదేనన్నారు.

## బీరూట్‌పై ఆగని ఇజ్రాయెల్ దాడులు

**బీరూట్,నవంబరు 23:** లెబనాన్ రాజధాని బీరూట్‌పై ఇజ్రాయెల్ నిర్వహించిన దాడుల్లో ఒక భవనం నేలమట్టం అయింది. దీనితో ఆ భవనంలో ఉన్న 11 మంది మృతిచెందగా మరో 20 మంది గాయపడ్డారు. ఇజ్రాయెల్‌జరిపిన దాడిలో ఎనిమిది అంతస్తులభవనం పూర్తిగా ధ్వంసం అయింది. అధిక జనాభా సాంద్రత కలిగిన బస్తాజిల్లాపై ఐదు క్షిపణులతో దాడి జరిగింది. ఇజ్రాయెల్ దాడితో నగరంలోపేలుళ్లుచోటుచేసుకున్నాయి. ఈ ఘటనపట్ల ఇజ్రాయెల్ మిలిటరీ ఎలాంటిప్రకటనచేయలేదు. బస్తాకు ఎమర్జెన్సీ దళాలు చేరుకున్నాయి. శిథిలాలను తొలగించేందుకుప్రయత్నాలుప్రారంభించారు. ఈ వారంలో నాలుగోసారి బీరూట్‌పై ఇజ్రాయెల్ దాడులుచేసింది.

## దశ లవారీగా తుంగభద్ర డ్యాం గేట్ల మార్పు

### గేట్ల మార్పిడిపై సుదీర్ఘ చర్చ

### ప్రాజెక్టుపై చర్చ లో అభ్యంతరం వ్యక్తం చేసిన తెలంగాణ ప్రతినిధి

**అనంతపురం, నవంబరు 23, ప్రభాతవార్త బ్యూరో:** ఆంధ్ర, కర్ణాటక ఉమ్మడి ప్రాజెక్ట్ అయిన తుంగభద్ర జలాశయం గేట్లను మార్చాలన్న తుంగభద్ర బోర్డు ప్రతిపాదనకు దశలివారీగా మార్పునకు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ అధికారులు అంగీకరించారు.. గేట్ల మార్పిడిపై నిపుణుడు బజాజ్ ఇచ్చిన నివేదిక పై సభ్యులు పూర్తిస్థాయిలో చర్చించారు. టీబి బోర్డు చైర్మన్ ఎస్ఎన్ పాండే అధ్యక్షతన శుక్రవారం జరిగిన బోర్డు సమావేశంలో తుంగభద్ర జలాశయం 33 గేట్లు మార్చాలని ప్రతిపాదించారు. కేంద్ర జలవనుల శాఖ సంయుక్త కార్యదర్శి రిచా మిశ్రా, తెలంగాణ ప్రతినిధి అనిల్ కుమార్‌లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గేట్ల మార్పిడిపై తమ అభిప్రాయాలు తెలియజేశారు. కర్ణాటక ప్రతినిధిగా జలవనురుల శాఖ కార్యదర్శి కృష్ణ మూర్తి కులకర్ణి, ఆంధ్ర ప్రతినిధిగా చీఫ్ ఇంజనీర్ నాగరాజు తదితర అధికారులు హాజరయ్యారు. సమావేశంలో గేట్లు దశలవారీగా మార్చాలని ఏకాభిప్రాయంతో వచ్చారు ఇదే సమయంలో జాతీయ జలాశయ భద్రతా సంస్థకు లేఖ రాసి గేట్ల మార్పుడిపై తమ అభిప్రాయాలు తెలుసుకోవాలని కొందరు సభ్యులు కోరినట్లు తెలిసింది. ఇప్పుడు నిపుణుడు ఇచ్చిన నివేదికతో పాటు రెండో అభిప్రాయాన్ని కూడా తీసుకుంటే బాగుంటుందని, అందుకు లేఖ రాయాలని సభ్యులు కోరారు. కొత్త గేట్లు అమర్చాలని నిపుణుల కమిటీ నివేదికను బోర్డు సమావేశంలో సభ్య కార్యదర్శి ఓఆర్కే రెడ్డి ప్రవేశ పెట్టారు. దీనిని మూడు రాష్ట్రాల అధికారులు ఆమోదించారు. దశలవారీగా గేట్లనుమార్చాలని అధికారులు నిర్ణయించారు.. ఇదే సమయంలో తుంగభద్ర జలాశయం ఎగువ భాగంలో కర్ణాటక ప్రభుత్వం తమ అవసరాల కోసం నిర్మిస్తున్న నలిని ప్రాజెక్టుకు టీబీ బోర్డు అనుమతి ఇవ్వాలని కర్ణాటకప్రతినిధి సమావేశంలోకోరగా తెలంగాణ ప్రతినిధి వ్యతిరేకించినట్లు తెలియ వచ్చింది..

## మహారాష్ట్ర అభివృద్ధికి ఎన్డీయే ప్రాధాన్యత ఇచ్చింది,

# అందుకే ప్రజలు పట్టం కట్టారు

### కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ



**న్యూఢిల్లీ, నవంబరు 23:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో మహాయుతి కూటమి దూసుకుపోతోంది. ప్రతిపక్ష మహావికాస్ అఘాడీ ఎలాంటి పోటీ ఇవ్వలేకపోయింది. ఈ నేపథ్యంలో బిజెపి సీనియర్ నేత, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ స్పందించారు. మహాయుతి కూటమి నేతలందరికీ అభినందనలు తెలిపారు. ప్రధాని మోడీ నాయకత్వంలో మహారాష్ట్ర అభివృద్ధికి ఎన్డీయే ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చిందని, అందుకే మహారాష్ట్ర ప్రజలు మరోసారి పట్టం కడుతున్నారని అన్నారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు చేశారు.

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతికి చరిత్రాత్మక విజయం కట్టబెడుతున్న ప్రజలందరికీ హృదయపూర్వక అభినందనలు. ప్రజల ఆకాంక్షలకు కట్టుబడి, మహారాష్ట్ర సమగ్ర పురోగతికి ప్రధాని మోడీ నాయకత్వంలో ఎన్డీయే ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుంది అని గడ్కరీ పేర్కొన్నారు.


డబుల్ ఇంజిన్ ప్రభుత్వంతో రాష్ట్రాభివృద్ధి మరింత ఉన్న స్థాయికి చేరుతుందని అన్నారు. ఇంతటి ఘనవిజయం కోసం శ్రమించిన ప్రధాని నరేంద్రమోడీ, బిజెపి జాతీయ అధ్యక్షుడు నడ్డా, సిఎం ఏక్‌నాథ్ షిండే, డిప్యూటీ సిఎం ఫడ్నవీస్, ఎన్సీపి అధినేత అజిత్ పవార్, బిజెపి, మహాయుతి నేతలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

## అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ 'మహా' పతనం

**ముంబయి, నవంబరు 23:** మహారాష్ట్ర ఎన్నికల్లో శతాధికవసంతాల పార్టీకాంగ్రెస్ ఘోరంగా దెబ్బతిన్నది. మహారాష్ట్ర ఆవిర్భావం నుంచి ఎన్నడూ లేనంతగా బలహీనపడింది. క్రమంగా తగ్గుతూ వస్తున్న సంఖ్యాబలం ఈ ఎ న్నికల్లో పాతిక సీట్లకు లోపే పరిమితం అయింది. సుమారు 34 ఏళ్లుగా పార్టీ ఏనాడూ సొంత మెజార్టీతోప్రభుత్వాన్ని ఏర్పాటుచేయలేకపోయింది. 1990లో శరద్‌పవార్ నేతృత్వంలో 49 శాతం ఓట్లతో 141స్థానాలు సాధించింది. ఆ తర్వాత ఏ ఎన్నికల్లోను మూడంకెల సీట్లు సాధించలేదు. శరద్‌పవార్ పార్టీనుంచి బయటకు వెళ్లి సొంతకుంపటి పెట్టుకోవడంతో 1995లో హస్తం పార్టీ 80 సీట్లకే పరిమితం అయి రెండోసారి అధికారానికి దూరం అయింది. హస్తం గుర్తుకు అండగా నిలిచిన మరాఠా ఓట్లను ఎన్సీపీతోకలిసి పంచుకోవాల్సిన దుస్థితి వచ్చింది. వెనువెంటనే విలాస్‌రావ్‌దేశ్‌ముఖ్ సారథ్యంలో పార్టీ బలం పుంజుకోలేకపోయినా ఎన్సీపీ పొత్తుతో అధికారంలోకి వచ్చింది. 2004నుంచి 2009 వరకూ విలాస్‌రావ్ సీఎంగా కొనసాగారు. చివరిలో 2008 ముంబయి దాడుల అనంతరపరిణామాలతో పదవి కోల్పోగా అశోక్‌చవాన్ నేతృత్వంలో 2009లో ఎన్నికలకు వచ్చారు. కొంతమెరుగయి 82 సీట్లు సాధించింది. అవినీతి ఆరోపణల వెల్లువ, మోడీ హవాతోమహారాష్ట్రలో కాంగ్రెస్ తీవ్రంగా దెబ్బతిన్నది.

## రైల్వే పార్సిల్ కార్యాలయాల్లో నగదు చెల్లింపులకు స్వస్తి!

### డిజిటల్ పద్ధతికి శ్రీకారం



**గుంతకల్లు రైల్వే,నవంబరు 23,ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాలలోని రైల్వేలో గల 35ప్రధాన పార్సిల్ కార్యాలయాల్లో క్యూఆర్ కోడ్ సదుపాయాన్ని ఏర్పాటు చేశారు. రైల్వే జోన్‌వ్యాప్తంగా డిజిటల్ చెల్లింపులను సులభతరం చేయడానికి రైల్వే వినియోగదారుల వాణిజ్య, వ్యాపార సౌలభ్యాన్ని మెరుగుపరిచేందుకు దక్షిణ మధ్య రైల్వే మరిన్ని మార్గాల్లో నగదు రహిత లావాదేవీలను ప్రోత్సహించడానికి డిజిటల్ చెల్లింపులను పెంచడానికి జోన్లలోని ఆరు డివిజన్‌లలోని రైల్వే స్టేషన్లలోని 35 ప్రధాన పార్సిల్ కార్యాలయాల్లో క్యూఆర్ కోడ్ ద్వారా చార్జీల చెల్లింపు విధానాన్ని ప్రవేశ పెట్టింది. సికింద్రాబాద్ డివిజన్‌లోని సికింద్రాబాద్, హైదరాబాద్, వరంగల్, బీదర్, కాజీపేట, లింగంపల్లిలతో పాటు హైదరాబాద్ డివిజన్‌లో కాచిగూడ, నిజామాబాద్, విజయవాడ డివిజన్‌లో విజయవాడ, రాజమండ్రి, ఏలూరు, సామర్లకోట, గుడివాడ, తెనాలి, గూడూరు, కాకినాడ టౌన్, కాకినాడ పోర్టు, మచిలీపట్నం, నర్సాపూర్‌లలో, గుంతకల్లు డివిజన్‌లో కడప, అనంతపురం, రాయచూర్, ధర్మవరం, తిరుపతి, గుంతకల్లు, రేణిగుంట, డోన్, చిత్తూరు, గుంటూరు డివిజన్‌లో గుంటూరు, నంద్యాల, నాందేడ్ డివిజన్‌లో నాందేడ్, పర్భాని, ఔరంగాబాద్, అదిలాబాద్, పూర్ణ తదితర పార్సిల్ కార్యాలయాలు/స్టేషన్లలో క్యూఆర్‌కోడ్ విధానాన్ని ప్రవేశపెట్టారు. క్యూఆర్‌కోడ్ స్కాన్ చేయడం ద్వారా యూ.పి.ఐ ద్వారా చెల్లింపు చేసే సదుపాయం కల్పించడానికి పార్సిల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (పి.ఎం.ఎస్)లో ఐ.టి అప్లికేషన్‌ను తగిన విధంగా మార్పు చేసి ప్రారంభించబడింది. దీని ప్రకారం క్యూఆర్‌కోడ్ డిస్నే పరికరాలు పార్సిల్ కార్యాలయాల వద్ద ఏర్పాటు చేయ బడ్డాయి. పి.ఎం.ఎస్ విధానంతో అనుసంధానించబడ్డాయి. సంబంధిత లావాదేవీ యొక్క నిర్దిష్ట క్యూఆర్‌కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా చెల్లింపులు చేయవచ్చు.

దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ వినియోగదారుల ప్రయోజనం కోసం మరొక డిజిటల్ చెల్లింపు ఎంపికను రూపకల్పన చేసి ప్రవేశపెట్టినందుకు కమర్షియల్ టెక్నికల్ ప్రయత్నాలను యంత్రాంగాన్ని ప్రయత్నాలను అభినందించారు. ఈ సదుపాయం పార్సిల్ బుకింగ్ లావాదేవీని పూర్తి చేయడానికి తీసుకునే మొత్తం సమయాన్ని ఆదాచేస్తోందని నగదు చెల్లింపులకు సంబంధించిన సమస్యలను నివారిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఇది వినియోగదారులకు అవాంతరాలు లేని, సురక్షితమైన, మెరుగైన సదుపాయమైన చెల్లింపు విధానం అని ఆయన అన్నారు.

## కేదార్‌నాథ్ ఉప ఎన్నికలో బిజెపి అభ్యర్థి గెలుపు

**డెహ్రాడూన్, నవంబరు 23:** ఉత్తరాఖండ్‌లోని కేదార్‌నాథ్‌లో జరిగిన ఉప ఎన్నికల్లో బిజెపి విజయం సాధించింది. ఆ అసెంబ్లీ స్థానం నుంచి బిజెపి అభ్యర్థి ఆశా నౌటియాల్ గెలుపొందారు. 5622 ఓట్ల తేడాతో ఆమె విజయం సాధిం చారు. ఆశాకు 23814 ఓట్లు పోలయ్యాయి.


తెలంగాణ ప్రభుత్వం

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం, MB INTRA డివిజన్, జగిత్యాల

ఈ క్రింది పనులకు టెండర్‌లు కోరబడుతున్నవి

సంక్షిప్త టెండర్ ప్రకటన నం. AEE1/02/2024-2025, తేది: 19.11.2024

1. దరఖాస్తు స్వీకరణకు చివరి తేదీ : 28.11.2024 సా.05.00గం. వరకు. 2. టెండర్ షెడ్యూల్ యొక్క సరఫరాకు తేదీ: 29.11.2024 సా.05.00గం. వరకు. 3. టెండర్‌ల స్వీకరణ కొరకు తేదీ: 30.11.2024 మ.03.00గం. వరకు. 4. టెండర్‌ల యొక్క తెరచు తేదీ: 30.11.2024 సా.4.00గం. తర్వాత. క్ర.సం.1. మండలంపేరు : వెల్గటూర్. పనిపేరు: వెల్గటూరు (మండలం), వెంకటాపూర్ (గ్రామం) వద్ద రోడ్ వెడల్పు పోర్షన్‌లో మిషన్ భగీరథ గ్రిడ్ పైప్‌లైన్ యొక్క రిలేయింగ్. 2. మండలం పేరు : రాయికల్. పనిపేరు: రాయికల్ (మం) కుమ్మరాయ్‌పల్లి (గ్రా)లో బహిరంగ బావికి స్టైనింగ్ బ్యాలన్స్. అంచనా ధర (రూ.లక్షలలో) (1) రూ.10.00 (2) 8.00 మొత్తం 18.00. పాలనా సంబంధిత మంజూరు వివరాలు : జగిత్యాల జిల్లా కలెక్టర్ యొక్క తేది: 23.10.2024, 2024-2025/మిషన్ భగీరథ/ప్రొసీ. నం. Plg/02/O&M గ్రాంట్. గ్రాంట్ పేరు: మిషన్ భగీరథ యొక్క డ్రాట్ మిటిగేషన్ ప్లాన్ O&M. టెండర్ షెడ్యూల్ ధర (రూ.లలో) రెండింటికీ-2,000 సేల్స్‌ట్యాక్స్ రెండింటికీ: 290, దరఖాస్తుతో సహా చెల్లించవలసిన 1% బయానా 1,2-10000, 8000, ఒప్పందం సమయంలో చెల్లించవలసిన బయానా $1^1/_2$ % : (1,2): 15,000, 12,000 కాంట్రాక్ట్ స్వభావం- రెండింటికీ: LS- పనిపూర్తి చేయు కాలం: రెండింటికీ 03 నెలలు, కాంట్రాక్ట్ యొక్క క్లాస్-రెండింటికీ V.

సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, MB ఇంట్రా డివిజన్, జగిత్యాల.

DIPR.NO. 6988-PP/CL/ADVT/1/2024-25 తేది: 23.11.2024



శనివారం ఫారెస్టు సెక్షన్ అధికారి కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

# అనంతగిరిని పర్యాటకంగా అభివృద్ధి పరుస్తాం

## అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

**వికారాబాద్,నవంబరు 23, ప్రభాతవార్త:** తెలంగాణ ఊటీగా పేరొందిన అనంతగిరిని అన్ని విధాలుగా పర్యాటకంగా అభివృద్ధి పరుస్తామని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. శనివారం అనంతగిరి అటవీ ప్రాంతంలో, అనంతగిరి అర్బన్ ఫారెస్ట్ పార్క్ శంకుస్థాపన, భూమి పూజ చేసి, రూ.25 లక్షలతో నూతనంగా నిర్మించిన ఫారెస్ట్ సెక్షన్ అధికారి కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ మాట్లాడుతూ అనంత పద్మనాభ స్వామి ఈ ప్రాంతవాసులకు ప్రసాదించిన ప్రకృతి సంపద అని కొనియాడారు. ప్రకృతి సంపదకు భంగం వాటిల్లకుండా ఎకో టూరిజంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతగిరిని రూ.300 కోట్లతో పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయడానికి రెండు విదేశీ కంపెనీలు ఇచ్చిన ప్రెజెంటేషన్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, తాను చూశామని, త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. అనంతగిరిలో అన్ని వసతులతో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడంతో ఈ ప్రాంతంలోని వారికి ఉపాధి లభిస్తుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం అనంతగిరి గుట్టపై మెడికల్ కాలేజీని ఏర్పాటు చేయాలని భావించిందని, దానివల్ల ఇక్కడ పర్యావరణానికి ఇబ్బందులు కలుగుతాయనే ఉద్దేశంతో మెడికల్ కాలేజీని వికారాబాద్ పట్టణ సమీపంలో మేకలగండిలో నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ (చార్మినార్ సర్కిల్) ప్రియాంక వర్గీస్, జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమాహారతి, జిల్లా అటవీశాఖ అధికారి జ్ఞానేశ్వర్, అటవీశాఖ అధికారులు అరుణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సరైన ఆరోగ్యంతోనే సమాజ అభివృద్ధి సాధ్యం

## ఉద్యోగుల ఆరోగ్యంపట్ల ప్రభుత్వం ప్రత్యేకదృష్టి: మంత్రి సీతక్క

**ములుగు, నవంబరు 23 ప్రభాతవార్త:** సరైన ఆరోగ్యంతోనే సమాజ అభివృద్ధి సాధ్యం, ఉద్యోగుల ఆరోగ్య పట్ల ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని డిగ్రీ కళాశాల మైదానంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ హైదరాబాద్ సంయుక్తంగా జిల్లాలోని అంగ న్వాడీ టీచర్లు, ఆయాలు, మహిళలకు ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్ష శిబిరాన్ని మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చైర్మన్ డాక్టర్ సుంకవెల్లి చిన్నబాబు, మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీ అక్కేశ్వర్ రావు (గంధలయ చైర్మన్ రవి చందర్ లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అత్యధిక పనులు క్షేత్ర స్థాయి ఉద్యోగులు ఉన్న మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖకు ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించడం నాకు ఎంతో సంతోషకరమన్నారు. ఎన్నో ఏండ్ల నాటి నుండి పని చేస్తున్న వారికి ప్రభుత్వం తరఫున సరైన గౌరవం ఇవ్వాలనే ఉద్దేశంతో వారికి రిటైర్మెంట్ మరియు ఇతర ప్రయోజనాలు అందించే ఉద్దేశ్యంతో కొన్ని ముఖ్యమైన నిర్ణయాలను తీసుకోవడం జరిగిందని త్వరలోనే అవి అమల్లోకి వస్తాయని అన్నారు. ఏ నిర్ణయాలు తీసుకున్నా ఉద్యోగుల ఆరోగ్యాన్ని మించిన అంశం మరేదీ లేదనే ఉద్దేశం తో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ ద్వారా ఈ



శనివారం ఉచిత కేన్సర్ నిర్ధారణ పరీక్షా శిబిరంలో మాట్లాడుతున్న మంత్రి సీతక్క

ముందస్తు క్యాన్సర్ నిర్ధారణ పరీక్షల శిబిరాన్ని రాష్ట్రం లో మొట్ట మొదటి సారిగా ములుగు జిల్లాలో ఏర్పాటు చేయడం జరిగిందని, క్యాన్సర్ ఏ రూపంలో వస్తుందో మనకు తెలియదని, దాన్ని ముందస్తు పరీక్షలు చేసుకొని ప్రాథమిక దశలోనే గుర్తించడం ద్వారా ప్రాణాపాయ పరిస్థితులనుండి బయటపడవచ్చని అన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి అంగన్వాడీ టీచర్ ఆయాలకు ఈ పరీక్షలు ఉచితంగా అందించడానికి ఇంత గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టినారని, జిల్లాలో అన్ని మండలాల వారు లబ్ది పొందేలా ఈ కార్యక్రమం 2 రోజులపాటు నిర్వహించ చాలని నిర్ణయించడం జరిగిందని, రేపు ఐటిడిఏ గిరిజన భవన్, ఏటూర్ నాగారం లో ఆ సమీప మండలాల అంగన్వాడీ టీచర్లు,ఆయాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చైర్మన్ డాక్టర్ సుంకవెల్లి చిన్నబాబు మాట్లాడుతూ సమాజంలో మా వంతు భాద్యతగా ఈ ప్రమాదం నుండి మహిళలను కాపాడాలనే దృఢ సంకల్పంతో ఈ ఫౌండేషన్ కార్యకలాపాలను నిర్వహిస్తున్నామని అన్నారు. మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ అక్కేశ్వర్ రావు మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో ఎంతో కృషి చేస్తున్న మా అంగన్వాడీ టీచర్లు ఆయాలను ఆరోగ్య సమస్యలను గుర్తించి వారి ఆరోగ్యం పైన ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్న గౌరవ మంత్రి గారికి ధన్యవాదాలు తెలిపారు. జిల్లా సంక్షేమ అధికారి కె .శిరీష స్వాగతోపన్యాసం చేస్తూ మా అంగన్వాడీ టీచర్లు ఆయాల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ తో మాతృ హృదయంతో స్పందించి ఇంతటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన మంత్రివర్యులు సీతక్క గారికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమం తాడ్వాయి సిడిపిఓ మల్లీశ్వరి, ఐసిఐసి బ్యాంక్ మేనేజర్ దమ్మ శ్రీకాంత్, బీ హైసియా అధ్యక్షులు ప్రశాంత్ నందెల్లా, నిర్మాణ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు మయూర్, అన్ని సెక్టార్ల సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# 29న పంచాయతీరాజ్ సంఘటన్ సదస్సు

**హైదరాబాద్, నవంబరు 23,ప్రభాతవార్త:** రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ రాష్ట్రస్థాయి సదస్సు ఈనెల 29న జరుపుటకు నిర్ణయం చామని ఆర్‌జీపీఆర్‌ఎస్ చైర్మన్ రావుల్ల సిద్దేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి జిల్లా నుంచి 25 మంది ప్రజాప్రతినిధులు హాజరుకావాలని ఆయన కోరారు.అఖిలభారత రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ నూతన చైర్మన్ హర్షవర్ధన సప్కాల్ తెలంగాణ పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ మంత్రులు పాల్గొంటారని ఆయన తెలిపారు.

# రోడ్లపై ఇంటింటి సర్వే పత్రాలు

## వివరణ ఇవ్వాలని మేడ్చల్ కలెక్టర్‌ను ఆదేశించిన బీసీ కమిషన్

**హైదరాబాద్, నవంబరు 23, ప్రభాతవార్త:** రోడ్లపై ఇంటింటి దరఖాస్తులు పేరిట ఐదేళ్ల సామాజిక మాధ్యమాల్లో వార్తలు హల్ చేయడంతో.. వాటిపై తెలంగాణ బీసీ కమిషన్ దృష్టి సారించింది. స్పందించిన బీసీ కమిషన్ చైర్మన్ జి నిరంజన్ వెంటనే ఇందుకు సంబంధించిన వివరాలను ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఆ దరఖాస్తులు జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్, మేడ్చల్ మల్కాజ్ గిరికిచెందినవిగా అధికారులు చెప్పడంతో సమగ్రమైన రిపోర్ట్ అందించాలని అధికారులను ఆదేశించారు. జవహర్ నగర్ మున్సిపల్ కమి షనర్‌తోపాటు మేడ్చల్ జిల్లా కలెక్టర్‌లను లేఖ ద్వారా ఆదేశించారు.సంబంధిత విషయాన్ని డీజీపీ దృష్టికి కూడా తీసుకెళ్లారు బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్. మేడ్చల్ కలెక్టరు జరిగిన సంఘటనపై సమర్పించిన నివేదిక ప్రకారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వార్డు నంబర్ 27కు సంబంధించిన సర్వే ఫారాలను సూపర్వైజర్ తన వాహనంలో తీసుకుని వెళుతుండగా కింద పడిపోయాయి. వీటిని గమనించిన జలమండలిసిబ్బంది వెంటనే సంబంధిత అధికారులకు సమాచారమివ్వగా వారు ఆ ఫారములను అన్నింటినీ స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటనలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన సూపర్వైజర్‌ను సస్పెండ్ చేస్తూ చర్యలు తీసుకున్నట్టు కలెక్టరు తన నివేదికలో పేర్కొన్నారు.

# వ్యవసాయోత్పత్తుల సేకరణపై హరీష్ ఆరోపణలు చేయడం తగదు

## 12శాతం తేమ ఉన్నా పత్తిని కొనుగోలు చేస్తున్నాం

## కనీసమద్దతు ధర 7120 కింటాల్ పత్తికి చెల్లింపు, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు అన్వేష్‌రెడ్డి

**హైదరాబాద్,నవంబరు 23,ప్రభాతవార్త:** వ్యవసాయోత్పత్తులు ముఖ్యంగా వరి,పత్తి సేకరణపై మాజీ మంత్రి హరీష్‌రావు ఖమ్మంలో లేని పోని ఆరోపణలు చేయడం తగదని కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు అన్వేష్‌రెడ్డిఅన్నారు. గాంధీభవన్‌లో విలేఖరులతో ఆయన మాట్లాడుతూ పత్తికి క్వింటాల్‌కు రూ. 7120 కనీస మద్దతు ధర చెల్లిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే 3,66,140లక్షల మెట్రిక్ టన్నులు సేకరించామని ఆయన తెలిపారు. మీకంటే మేము మూడులక్షల అధికంగా కొనుగోలు చేశామని హరిష్‌రావు గుర్తుచేసుకోవాలని ఆయన సూచించారు.సగటు నాణ్యతా ప్రమాణాలు ఉండాలంటే పత్తికి 9లక్షల తేమ ఉండాలి కానీ మేం 12శాతం తేమ ఉన్నా కొనుగోలు చేస్తున్నామని ఆయన తెలిపారు. వడ్లుకొని కూడా వారం రోజుల్లోనే బోనస్ పడుతుందని ఆయన వివరించారు. ఎనుముల రేవంత్ అంటేనే ఎగ్గొట్టే రేవంత్ అని హరీష్ అంటున్నారు కానీ ఎనుముల రేవంత్ అంటే ఎస్యూరెన్స్ రేవంత్‌రెడ్డి అంటారని ఆయన భాష్యం చెప్పారు. బట్టి అంటేనే బ్రాండ్ అని హరీష్ గుర్తుపెట్టుకోవాలని సూచించారు.



శనివారం షాద్‌నగర్‌లోని ఆలయ పరిసరాలను పరిశీలిస్తున్న ఎంపి డికె అరుణ

# మత కల్లోలాలు సృష్టించేందుకు కుట్ర

## మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ షాద్‌నగర్ ఘటనపై ఆందోళన

**షాద్‌నగర్, నవంబరు 23 ప్రభాతవార్త :** హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా తెలంగాణ రాష్ట్రంలో దేవాలయాలపై తరచూ దాడులు జరుగుతున్నాయని, కొందరు దుండగులు విగ్రహాలను ధ్వంసం చేసి వికృతానందం పొందుతున్నారని, దీనిపై రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని మహబూబ్‌నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ ప్రభుత్వాన్ని డిమాం డ్ చేశారు. శనివారం రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలోని జానంపేట వివేకానంద కాలనీలో గల పురాతన శివాలయంలో శివలింగం అపహరణ, ఇతర విగ్రహాల ధ్వంసం ఘటనపై ఎంపీ తీవ్రంగా స్పందించారు. ఆలయాన్ని పరిశీలించిన ఎంపీ స్థానికులను ఘటన గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా దేవాలయాలపై కుట్రపూరితంగా దాడులు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. జానంపేటదేవాలయంలో మాయమైన శివలింగం ఏమైంది, ఈకుట్ర ఎవరు చేశారు అనే కోణంలో పోలీసులు ఇంకా దర్యాప్తు చేయకపోవడం పట్ల ఆమె అసంతృప్తి వ్యక్తంచేశారు. ఎంపీ డీకే అరుణ వెంట బిజెపి రాష్ట్రకార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి, అందె బాబయ్య, చెట్ల వెంకటేష్, ఎంకనోళ్ల వెంకటేష్, కాసోజు శివ, ఆకుల ప్రదీప్, బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ అరెస్టు స్కామ్‌ను అడ్డుకొన్న చాంద్రాయణగుట్ట ఎస్‌బిఐ

**హైదరాబాద్,నవంబరు 23,ప్రభాతవార్త :** డిజిటల్ అరెస్టు స్కామ్‌ను చాంద్రాయణగుట్ట స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా అధికారులు సకాలంలో అడ్డుకొని సీనియర్ సిటిజన్‌ను సైబర్ నేరగాళ్ళతో మోసపోకుండా కాపాడామని అంతే కాకుండా ఆయన డబ్బు రూ46లక్షలు కొల్లగొట్టకుండా చేశామని ఎస్‌బిఐ మార్కెటింగ్ ఎజిఎం జి రామ కృష్ణ తెలిపారు. నవంబరు 22 పిఎస్‌యు రిటైర్డు ఉద్యోగి తన భార్యతతో బ్రాంచిని సందర్శించి ఆర్‌టిజిఎస్ ద్వారా రూ.46 లక్షలను బదిలి చేయడానికి ఒక చెక్కును కౌంటర్‌లో సమర్పించారు . సీనియర్ అసోసియేట్ బి ప్రవీణ్ వినియోగదారుడు అనిశ్చితి అభద్రతతో ఉం డటంతో ఏదో తప్పు మోసంకు వారు గురవు తున్నారని భావించి వెంటనే ఆ జంటను బ్రాంచ్ హెడ్ డా.శివకుమార్ వద్దకు, అక్కడి నుంచి ఎజిఎం వద్దకు తీసుకెళ్ళినారు.లావాదేవిలపై ఆరా తీశారు. వారు తమ బాధకరమైన అనుభవం బ్యాంకు అధికారులకు వివరించారు. సునీల్ గోయల్ అనే వ్యక్తి తన బృందంతో కలిసి తాము సిబిఐకి చెం దినవారమని వీడియో కాలర్‌లో చెప్పి మోసం చేశారనికెవైసి ఆధార్ ద్వారా ఆయన ను గుర్తించామని సదరు వ్యక్తి రూ.100 కోట్లు కుంభకోణం చేశారని ఆయన తెలిపారు. గత మూడు రోజులుగా కస్టమర్ అతని బార్యను వీడియో కాల్‌లో బందిగా ఉంచారు. భార్యభర్తలు ఎవరికి ఏం చెప్పకుండా చేయడానికి మా మనుషులు బయట వున్నారనివారిని బెదిరించారు. వారి ఫిక్స్‌డిపాజిట్‌లోని 46లక్షలు వెంటనే వారి ఖాతలో వేయకపోతే వారి కొడుకును అరెస్టుచేస్తామని బెదిరించారు. నిరాశతో ఖాతా దారుడు మరియు అతని బార్యతో నిధులను బదిలీచేయడానికి ఎస్‌బిఐకి వచ్చారు వారు ఆర్‌టిజిఎస్ ఫండ్ బదిలీ అభ్యర్థనను ఐసిఐసి ఐ బ్యాంక్ ఫుండ్లిక్ నగర్ ఔరంగాబాద్‌కు బదిలీ చేయాలనిసమర్పించడంతో బ్రాంచ్‌మేనేజర్‌కు అనుమానం వచ్చిదంపతులును విచారించారు దీనితో విషయం తెలిసింది.

కస్టమర్ పిల్లలను కూడా సంప్రదించారు. వెంటనే 1930కిఫోన్ చేసి సైబర్ క్రాం హెల్ప్‌కూడా తీసుకున్నారు. కస్టమర్‌పేరుతో ఏదైనా ఖాతా తెరిచి ఉంచారా అని కెనరా బ్యాంకులో కూడా సంప్రదించారు అక్కడ ఏ ఖాతా లేదు సైబర్ నేరగాళ్ళు చేసే కుట్రలకు ఎవ్వరుబలికావొద్దని వారు కోరారు.

# టిశాట్‌ను సందర్శించిన మహేష్ కుమార్ గౌడ్

## ప్రభుత్వ పరంగా అవసరమైన సహకారం ఉంటుందని హామీ

**హైదరాబాద్, నవంబరు 23, ప్రభాతవార్త:** తెలంగాణ శాసనమండలి (ఎమ్మెల్సీ) సభ్యులు, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బి మహేష్ కుమార్ గౌడ్ శనివారం టిసాట్ (తెలంగాణ శాటిలైట్ స్కిల్ అండ్ అకడమిక్స్)ను సందర్శించారు. టి సాట్ సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి ఆహ్వానం మేరకు మహేష్ కుమార్‌గౌడ్ టిసాట్ కార్యాలయాన్ని సందర్శించి, కార్యాలయ నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేస్తూ సీఈవోని అభినందించారు. తొలిసారి టి సాట్ కార్యాలయానికి వచ్చిన ఎమ్మెల్సీ, పీసీసీ అధ్యక్షులు కార్యాలయంలోని వివిధ విభాగాలను సీఈవోతో కలిసి పరిశీలించారు. టిసాట్ పనితీరుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాల అమలులో ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా టిసాట్ నిలవాలని పీసీసీ ప్రెసిడెంట్ ఆకాంక్షించారు. ప్రభుత్వ పరంగా అవసరమై సహకారాన్ని అందించేందుకు సహకరి స్తానని మహేష్ కుమార్ గౌడ్ హామీ ఇచ్చారు. అనంతరం మహేష్‌కుమార్ గౌడ్‌ను సీఈవో వేణుగోపాల్ రెడ్డి ఘనంగా సన్మానించారు.



# కొండారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ ఆత్మహత్యకు, సిఎంకు సంబంధంలేదు

## నాగర్‌కర్నూల్ ఎంపి మల్లు రవి

**హైదరాబాద్, నవంబరు 23,ప్రభాతవార్త:** కొండారెడ్డి పల్లి మాజీ సర్పంచ్ ఆత్మహత్యకు సిఎం రేవంత్‌రెడ్డికి ఎలాంటి సంబంధంలేదని నాగర్‌కర్నూల్ ఎంపి మల్లు రవి ఒక ప్రకటనలో తెలిపారు. నేను స్వయంగా కొండారెడ్డిపల్లికి వెళ్లి రాత్రి అక్కడ బసచేసి విషయాలు గ్రామస్తులతో చర్చించానని ఆయన తెలిపారు. మాజీ సర్పంచ్ ఇంటికి రోడ్ లేకుండా చేసారని ఆరోపణలు చేయడం పూర్తిగా అవాస్తవం అని ఆయన అన్నారు. గ్రామస్తుల కోరికమేరకు ప్రభుత్వ స్థలంలో పశువుల ఆసుపత్రి నిర్మించారని ఆయన తెలిపారు.

ఆయన ఇంటికి దారి కూడా వదిలేశారని అయినా కూడా వివాదం లేపుతున్నారని కెటిఆర్ అదే ఆరోపణలు చేడయం విడ్డూరం అని ఆయన అన్నారు. కొండారెడ్డి పల్లి సర్పంచ్ ఇంటికి దారిలేదని కెటిఆర్ నిరూపిస్తే నేను ఏ శిక్షకైనా సిద్దం అని సవాల్ విసిరారు. నేను ఆయన ఇంటికి దారి ఉందని చూపితే కెటిఆర్ శిక్షకు సిద్దమా అని ప్రశ్నించారు. కేవలం రాజకీయ లబ్దికోసం అబద్దాలు ప్రచారం చేస్తు న్నారని ఆరోపించారు.

వాస్తవాలు తెలుసుకో కుం డా ఆరోపణలు చేస్తున్న కెటిఆర్‌కు ప్రజలు బుద్ది చెబతారుఅని ఆయన హెచ్చరించారు.రాజకీయ లబ్ది కోసం అసత్యప్రచారాలు చేయడం కెటిఆర్ మానుకోవాలని హితవు చెప్పారు.

# ప్రధాని తక్షణమే మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలి

**హైదరాబాద్ (సైఫాబాద్), నవంబరు 23 ప్రభాతవార్త:** మహిళలకు రిజర్వే షన్‌లు అమలు చేయకుండా ప్రధాని నరేంద్రమోదీ కుంటి సాకులతో మోసం చేస్తున్నారని పలువురు మహిళా నాయకురాళ్ళు అగ్రహం వ్యక్తం చేశారు. మహిళా రిజర్వేషన్‌ల కోసం ఇప్పటికే రెండు దశాబ్దాలకు పైగా వేచిచూసిన మహిళలు ఇంకెంతకాలం ఎదురు చూడాలని వారు ప్రధానిని నిలదీశారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న జనగణన, నియోజకవర్గాల పునర్విభజనతో ముడిపెట్టకుండా మహిళా రిజర్వేషన్‌లు వెంటనే అమలుజేయాలని వారు డిమాండ్ చేశారు. భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్‌ఎఫ్‌ఐడబ్ల్యూ) 22వ నిర్మాణ జాతీయ మహాసభల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్ 'మహిళా రిజర్వేషన్ చట్టం– 2023'ను జనాభా లెక్కలు, నియోజకవర్గాల పునర్విభజనతో సంబంధం లేకుండా వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నిర్వహించిన సదస్సులో నాయకురాళ్ళు ప్రసంగించారు. సమాఖ్య అధ్యక్షురాలు ఉస్తేల సృజన అధ్యక్షత వహించగా సమాఖ్య జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.రజని సదస్సును ప్రారంభించారు. సదస్సులో సమాఖ్య జాతీయ నాయకురాళ్ళు పశ్యపద్మ, శ్రామిక మహిళా ఫోరం రాష్ట్ర కన్వీనర్ పి.ప్రేమ్‌పావని, సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి, కార్యనిర్వాహక అధ్యక్షురాలు మండా సదాలక్ష్మి, ఉపాధ్యక్షురాలు ఎస్. చాయాదేవి తదితరులు ప్రసంగించారు. ఈ సదస్సులో సమాఖ్య నాయకురాళ్ళు నళినిరెడ్డి, బండి జంగమ్మ, లతాదేవి, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఎండి ఆదేశాలతో మెహదిపట్నంలో రెస్టారెంట్ సివరేజ్ కనెక్షన్ తొలగింపు

**హైదరాబాద్, నవంబరు 23 ప్రభాతవార్త:** జలమండలి నుంచి ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా ఏర్పాటు చేసుకున్న ఓ రెస్టారెంట్ సీవరేజ్ కనెక్షన్‌ను జలమండలి అధికారులు తొలగించారు. జలమండలి ఓ అండ్ ఎం డివిజన్3 పరిధి మెహదిపట్నంలోని కింగ్స్ రెస్టారెంట్ యజమానులు అనుమతి లేకుండానే 250 ఎంఎం దయా సివరేజ్ పైపులైన్ కనెక్షన్ తీసుకున్నారు. దీంతో పాటు ఆ రెస్టారెంట్ నుంచి వచ్చే అధిక సివరేజ్ వల్ల మెయిన్ రోడ్‌పై తరచూ సివరేజ్ ఓవర్ ఫ్లో అయ్యేది. ఇటీవల ఎండి అశోక్‌రెడ్డి అక్కడ పర్యటించిన సమయంలో ఈ విషయం బయటపడటంతో కనెక్షన్ కట్ చేయాలని ఆయన అధికారుల్ని ఆదేశించారు. దీంతో ఈ రోజు ఆ రెస్టారెంట్ సివరేజ్ పైపు లైన్ కనెక్షన్ తొలగించారు. అక్రమంగా నల్లా, సివరేజ్ కనెక్షన్లు కలిగి ఉన్న వాళ్లు వాటిని క్రమబద్ధీకరించుకోవాలని ఎండి అశోక్ రెడ్డి వినియోగదారులకు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఆసుపత్రులు, హోటళ్లు, బేకరీలు, మాల్స్, తదితర వాణిజ్య, బహుళ అంతస్తు భవన సము దాయాల నిర్వాహకులు తప్పని సరిగా సిల్ట్ చాంబర్లు ఏర్పాటు చేసుకోవాలని పునరుద్ఘాటించారు. జలమండలి అధికారుల నుంచి అనుమతి లేకుండా ఎవరైనా అక్రమంగా తాగునీటి నల్లా, సివరేజ్ పైపు లైన్ కనెక్షన్లు తీసుకుంటే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని అధికారులు హెచ్చరించారు. ఎవరైనా అక్రమ నల్లా, సివరేజ్ కనెక్షన్లు గుర్తిస్తే జలమండలి విజిలెన్స్ బృందానికి 9989998100, 9989987135 ఫోన్ నంబర్ల ద్వారా సమాచారం ఇవ్వాలని సూచించారు.

# డబ్బు ప్రభావంతో మహారాష్ట్రలో బిజెపి గెలుపు

## ప్రియాంక చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన మాజీ ఎంపి వి.హనుమంతరావు

**హైదరాబాద్,నవంబరు 23,ప్రభాతవార్త:** మహారాష్ట్రలో డబ్బు ప్రభావంతో బీజేపీ గెలిచిందని ఇది మోడీ అమిత్‌షా గెలుపు కాదని అదానీ అంబానీ గెలుపని మాజీ ఎంపి హనుమంతరావు అన్నారు. శనివారం గాంధీభవన్‌లో వయనాడ్ లో ప్రియాంకా గాంధీ అత్యధిక మెజార్టీ తో గెలిచిన సందర్భంగా ఆమె చిత్రపటానికి వి. హనుమంతరావు క్షీరాభిషేకం చేసి విజయోత్సవం నిర్వహించారు. ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్‌తో కలిసి ఆయన మాట్లాడుతూ ప్రియాంకా గాంధీ వయనాడ్ ఉపఎన్నికల్లో నాలుగు లక్షల మెజారిటీ తో గెలిచి ఇందిరా గాంధీ మనుమరాలుగా చరిత్ర సృష్టించింది అన్నారు. అక్కా, తమ్ముడు వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకొస్తారని ఆశాభావం వ్యక్తంచేశారు. మహారాష్ట్రలో కాంగ్రెస పార్టీనుంచి 16మంది ఎమ్మెల్యేలు గెలిచిన ప్పటికి ప్రియాంక విజయంతో యావత్ భారత దేశంలో ప్రియాంక



గాంధీ తిరిగితే కాంగ్రెస్ అధికా రంలోకి వస్తదనే నమ్మకం ప్రజలలో కలిగింది. ప్రజలు కాంగ్రెస్‌ను ప్రియాంకను ఆదరిస్తున్నారు. ప్రియాంక గాంధీ వయానాడ్ లో అత్యధిక, రికార్డ్ స్థాయి మెజారిటీ తో విజయం సాధించడం పట్ల వి.హెచ్ హర్షం వ్యక్తం చేసినారు.మొదటిసారి చట్ట సభలలో అడుగుపెఉతున్న ప్రియాంక గాంధీకి శుభాకాంక్షలు వి.హనుమంతరావు తెలిపారు. ప్రియాంక గాంధీకి మంచి రాజకీయ భవి ష్యత్ ఉన్న నేత అని ఆమె మరిన్ని ఉన్నత పద వులు పొందాలని వి హెచ్ అన్నారు.

మహారాష్ట్ర ఎన్నికల్లో మోడీ అమిత్‌షాలు గెలవలేదని ఆదాని, అంబానీలు వారి డబ్బులు గెలిచాయని అన్నారు.

# శైలజ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్సీ కవిత



**హైదరాబాద్ (పంజగుట్ట), నవంబరు 23 ప్రభాత వార్త:** ఫుడ్ పాయిజన్‌తో తీవ్ర అస్వస్థతకు గురైన విద్యార్థిని శైలజ కుటుంబ సభ్యులను శనివారం ఎమ్మెల్సీ కవిత పరామర్శించారు.కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల వసతి గృహంలో ఆహారం విషతుల్యం కారణంగా అస్థస్థతకు గురై ముగ్గురు విద్యార్థినులను మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని నిమ్స్‌కు తరలించారు. వారిలో ఇద్దరు విద్యార్థినులకు ఆరోగ్యం మెరుగుపడడంతో ఇప్పటికే ఇంటికి వెళ్ళిపోయారు. కానీ మరో విద్యార్థిని శైలజ ఆరోగ్యం ఇప్పటివరకు కుదుటపడకపోగా, తీవ్రమైన అనారోగ్యంతో పోరాడుతున్నారు వైద్యులు ఇప్పటికీ ఆమె ఆరోగ్య పరిస్థితిపై ఎలాంటి నిర్ణయం ప్రకటించలేకపోతున్నారు. ఆమె కుటుంబ సభ్యులకు కవిత ధైర్యం చెప్పారు.

**కొప్పుల ఈశ్వర్ పరామర్శ**

మాజీ మంత్రి, బీఆర్‌ఎస్‌నేత కొప్పుల ఈశ్వర్ కూడా ఆసుపత్రికి వచ్చి శైలజ కుటుంబ సభ్యులను పరామర్శిం చారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మా ట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం గురుకుల రెసిడె న్షియల్ స్కూల్స్‌ను అభివృద్ధి చేస్తే రేవంత్ సర్కార్ వాటిని తిరోగమనంలో పడేలా చేశాయని విమర్శించారు. శైలజ కుటుంబాన్ని ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సర్కార్ నిర్లక్ష్యం వల్లే ఇప్పటి వరకు 42మంది విద్యార్థులు మృతి చెందారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# నీలోఫర్‌లో పసికందు అపహరణ

**హైదరాబాద్ (గన్‌ఫౌండ్రి),నవంబరు 23ప్రభాతవార్త:** వైద్యంకోసం పసికందుతో నీలోఫర్ ఆసుపత్రి వస్తే ఓగుర్తు తెలియని మహిళ వైద్యం చేయిస్తానని నమ్మించి తీసుకుని ఉడాయించిన సంఘటన శనివారం నాంపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు, బాధితురాలి కథనం ప్రకారం జహీరాబాద్ ప్రాంతానికి చెందిన హసినా బేగం, గఫార్ దంపతులకు నెల రోజుల క్రితం పసికందుకు జన్మనించారు. పసికందు ఆరోగ్య పరిస్థితి నిలకడగా లేకపోవడంతో అక్కడి వైద్యులు చికిత్సనిమిత్తం నీలోఫర్ తీసుకువెళ్లమని సూచించారు. ఈమేరకు శనివారం బాబును నీలోఫర్‌ఆసుపత్రిలో చూపించేందుకుగాను లైన్‌లో నిల్చుంది. గుర్తుతెలియని మహిళ వారి దగ్గరకు వచ్చి తనకు వైద్యులు పరిచయమని తాను బాబుకు వైద్యసేవలు చేయించుకుని తీసుకుని వస్తానని హసినాబేగంతోపాటు,తల్లిని నమ్మించింది. ఆ గుర్తు తెలియని మహిళా మాయమాటలు నమ్మి వారు పసికందును ఇచ్చారు.మీరు ఇక్కడనే ఉండండి అని చెప్పి పసికందును తీసుకుని అక్కడ నుంచి వెళ్లిపోయింది.ఎంత సేపటికి ఆ మహిళా రాకపోవడంతో వారు నాంపల్లి పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని జరిగిన విషయమై ఫిర్యాదు చేశారు. పోలీసులు కిడ్నాప్‌కు గురైనట్లు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.కాగా బాధితురాలి హాసినా బేగం ఆసుపత్రి సెక్యూర్టీ వైఫల్యం మూలంగానే తమ బాబు అదృశ్యమైనట్లు వాపోయారు.పోలీసులు ఆసుపత్రిలోని సిసి కెమోరాల పుటేజ్‌లతోపాటు బయట పెట్టిన సిసి పుటేజ్‌లను పరిశీలిస్తున్నారు.

# 15 రాష్ట్రాల ఉప ఎన్నికల్లో ఎన్డీయేదే హవా

## బెంగాల్‌లో టిఎంసి అభ్యర్థుల గెలుపు

### పంజాబ్‌లో మెజార్టీ ఆప్‌దే



**న్యూఢిల్లీ,నవంబరు 23:** మహారాష్ట్ర,ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలతోపాటు 15 రాష్ట్రాల్లో 48 అసెంబ్లీస్థానాలు, రెండు లోక్‌సభ స్థానాలకు జరిగిన ఉప ఎన్నికల్లో ఎన్డీయే మెజార్టీస్థానాలు దక్కించుకుంది. అస్సాం, బీహార్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్‌లలో మెజార్టీస్థానాలు ఎన్డీయే గెలుచుకోగా బెంగాలిల్‌లోమాత్రం ఆరుస్థానాలను టిఎంసి సాధించింది. అన్ని రాష్ట్రాల్లో ఎన్నికల తీరును చూస్తే అస్సాంలో ఐదు స్థానాలకు ఐదింటినీ ఎన్డీయేక ఐవసంచేసుకుంది. సమగురిలో పోటీ ఇచ్చినాకాంగ్రెస్ ఓటమి తప్పలేదు. బీహార్‌లో నాలుగుస్థానాలను ఎన్డీయే గెలుచుకుంది. రెండుస్థానాల్లో బిజెపి అభ్యర్థులు, హిందూ స్థానీ ఆవామి మోర్చా, జెడియులు ఒక్కోస్థానం గెలిచాయి. ప్రశాంత్‌కిశోర్‌తరపున అభ్యర్థులను పోటీకి దించినా ఒక్కరు కూడా విజయం సాధించలేదు. ఇక ఛత్తీస్‌ఘర్‌లో ఒకస్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి సునీల్‌కుమార్‌సోనీ విజయం సాధించారు. గుజరాత్‌లో వావ్ అసెంబ్లీ స్థానానికి జరిగిన పోలింగ్‌లో బిజెపి అభ్యర్థిఠాకూర్ స్వరూప్‌జీ సర్దార్జీ గెలిచారు. కర్ణాటకలో మూడుస్థానాలకుగాను మొత్తం కాంగ్రెస్‌కైవసం చేసుకుంది. పార్టీలుప్రతిష్టాత్మకంగా తీసుకున్న చెన్నపట్నలో జెడిఎస్‌నేత కేంద్రమంత్రి కుమారస్వామి తనయుడు నిఖిల్‌పోటీచేసి ఓటమి చవిచూసారు. కేరళలో రెండుస్థానాల్లో ఎన్నికలుజరిగితే పాలక్కడ్‌లో కాంగ్రెస్ చెలక్కరలో సీపిఎం అభ్యర్థులు గెలిచారు. వయనాడు లోక్‌సభ స్థానంలో కాంగ్రెస్‌నేత ప్రియాంక గాంధీ 4.08 లక్షలమెజార్టీతో గెలిచారు. మధ్యప్రదేశ్‌లో జరిగిన రెండుస్థానాల్లోను విజయపూర్‌లో కాంగ్రెస్, బుద్నీలో బిజెపి విజయం సాధించాయి. మేఘాలయలో ఒకే స్థానానికిజరిగిన ఎన్నికలో నేషనల్‌పీపుల్స్ పార్టీ అభ్యర్థి గెలిచారు. పంజాబ్‌లో నాలుగుస్థానాలకు జరిగిన ఉప ఎన్నికల్లోమూడుచోట్ల ఆప్ గెలిస్తే ఒక స్థానం కాంగ్రెస్ సాధించింది. రాజస్థాన్‌లో ఏడుస్థానాలకు ఉప ఎన్నికలు జరిగితే ఐదెడుచోట్ల బిజెపి గెలిచింది. దౌసాలో కాంగ్రెస్, చౌరాసీలో భారత్ ఆదివాసీ పార్టీలు గెలిచాయి. సిక్కింలో జరిగిన రెండుస్థానాలకు ఎస్కేఎం అభ్యర్థులే గెలిచారు. విపక్ష ఎస్‌డిఎఫ్ అభ్యర్థులు విత్‌డ్రా కావడంతో రెండుచోట్ల పోటీలేని ఎన్నికగా నిలిచింది. యుపిలో మొత్తం తొమ్మిది స్థానాల్లో బిజెపి ఆరింటి విజయం సాధిస్తే సమాజ్‌వాదిపార్టీ రెండు, ఆర్‌ఎల్డీ ఒకచోట గెలిచాయి. ఇక ఉత్తరాఖండ్ కేదార్‌నాథ్ అసెం బ్లీస్థానంలో బిజెపి గెలిచింది.పశ్చిమబెంగాల్‌లో ఆరుస్థానాలకు ఎన్నికలు జరిగితే అన్నింటా మమతా బెనర్జీ ఆధ్వర్యంలోని తృణమూల్ కాంగ్రెస్సే గెలిచింది.



## భద్రాద్రి ఆలయ అభివృద్ధికి కంకణం

### మాడవీధుల అభివృద్ధికి రూ.70కోట్లను విడుదల చేశాం

రాష్ట్రరెవెన్యూ,గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి

**భద్రాచలం, ప్రభాతవార్త:** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థాన అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం భద్రాచలం పర్యటనకు వచ్చిన మంత్రి పొంగులేటి ముందుగా శ్రీస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. దేవస్థాన ఆవరణం వద్దకు చేరుకున్న మంత్రికి తెలుగు శాఖ అర్చకులు ఆలయ మర్యాదలతో ఆలయంలోకి ఆహ్వానించి మంత్రికి పరివట్టం పెట్టి స్వామి వారి యొక్క క్షేత్ర విశిష్టతను వివరించారు. అనంతరం మంత్రి పొంగులేటి స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. దేవస్థాన ఆవరణంలోని శ్రీ లక్ష్మీతాయారు అమ్మ వారి సన్నిధిలో ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనాలు ఇచ్చి ఆశీర్వదించారు. అనంతరం మంత్రి పొంగులేటి మీడియాతో మాట్లాడుతూ....భద్రాద్రి దేవస్థాన అభివృద్ధికి ముందస్తుగా రూ.70 కోట్లను రామాలయం మాడవీధుల అభివృద్ధి కొరకు విడుదల చేయడం జరిగిందని అన్నారు. అంతేకాకుండా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులం ఉన్నామని ముగ్గురం కలిసి భద్రాచలం రామాలయం అభివృద్ధిలో ముందుంటామని ఆయన అన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల కూడా రామాలయం అభివృద్ధికి వెనకడుగు వేయరని పేర్కొన్నారు. భద్రాచలం రామాలయం మీద ప్రేమ ఉంది కనుక భద్రాచలంలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించడం జరిగిందని మరోసారి ఆయన గుర్తు చేశారు. అనంతరం ఆలయ అధికారులతో కలిసి రామాలయ మాడవీధుల అభివృద్ధి పనుల వివరాలు గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పాల్గొన్నారు.

## రవాణా శాఖ అధికారులు ఆదాయ లక్ష్యాలను చేరుకోవాలి

### రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, నవంబరు 23 ప్రభాతవార్త:** రాష్ట్రంలో క్షేత్ర స్థాయిలో ప్రజలకు ఇబ్బందులు కలిగించకుండా ఆదాయ అన్వేషణ చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది సమీపిస్తుండటంతో ఆదాయాన్ని పెంపొందించడానికి నిర్దేశించిన లక్ష్యాన్ని ఎంత వరకు చేరుకున్నామని స్పెషల్ సెక్రటరీ వికాస్‌రాజ్‌తో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఖైరతాబాద్ రవాణాశాఖ కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో రవాణాశాఖ అధికారులు పాల్గొన్నారు. పలువురు అధికారులు తమ పనితీరును మెరుగుపరుచుకోవాలని సూచించారు. 15 సంవత్సరాలు దాటిన స్కూల్ బస్సులను సీజ్ చేయాలని ఆదేశించారు. అదే విధంగా 15 సంవత్సరాలు దాటిన ప్రైవేట్ వాహనాలు (గ్రీన్ టాక్స్) స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో రవాణా శాఖ ప్రత్యేక శాఖ కార్యదర్శి వికాస్ రాజ్, రవాణా శాఖ కమిషనర్ సురేంద్ర మోహన్, జేటీసి రమేష్, మమత ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఆస్పత్రుల తనిఖీల కోసం పది బృందాలు

### వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర ఆదేశాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబరు23:** తెలంగాణలో ఆసుపత్రుల్లో తనిఖీల కోసం పది బృందాలను ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా ఆదేశాలు జారీ చేశారు. శనివారం ప్రభుత్వ, ప్రైవేట్ హాస్పిటల్స్‌లో ఫైర్ సేఫ్టీ మెజర్స్‌పై మంత్రి దామోదర ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇటీవల ఉత్తర ప్రదేశ్‌లోని ఓ దవాఖానాలో ఫైర్ యాక్సిడెంట్ జరిగి పిల్లలు చనిపోయిన ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ హాస్పిటల్స్‌లో ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ దవాఖానల్లో ఫైర్ సేఫ్టీపై తనిఖీలు చేసి, నివేదిక తయారు చేయాలని సూచించారు.

## న్యాయ వ్యవస్థలో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలకు అన్యాయం

### రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు



**హైదరాబాద్, నవంబరు 23,ప్రభాత వార్త:** భారత న్యాయవ్యవస్థలో ఎస్సీ,ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు జరుగుతున్న అన్యాయాలపై సమిష్టిగా పోరాడదామని రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు అన్నారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో బ్యాక్వర్డ్ క్లాస్ ఎస్సీ ఎస్టీ అడ్వకేట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉన్నత న్యాయ వ్యవస్థలో సామాజిక న్యాయం ము ప్రస్తుత పరిస్థితులు.. అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్, బి ఆర్ ఎస్ నేత దాసోజు శ్రవణ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వి హనుమంతరావు, టీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ లు హాజరై ప్రసంగించారు. 78 సంవత్సరాల స్వతంత్ర భారతంలో ప్రజాస్వామ్యంలో అతి కీలకమైన వ్యవస్థలో అత్యధిక వర్గాలకు అన్యాయం జరగడం విచారకరమని అన్నారు. దేశ అత్యున్నత న్యాయస్థానంలో ఇప్పటివరకు 231 మంది అగ్రకులాలకు చెందిన వారు న్యాయమూర్తులుగా నియమకం కాగా బీసీలు నలుగురు ఐదుగురు ఎస్సీలు మాత్రమే ఆ స్థానాన్ని పొందగలిగారని అన్నారు. ఈ నేపథ్యంలోనే న్యాయవ్యవస్థలో వివక్షను దూరం చేసి అర్హత కలిగిన అన్ని వర్గాల వారికి అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. డిమాండ్ల సాధనకై భవిష్యత్తులో వివిధ కార్యక్రమాలతో ముందుకు సాగుతామని స్పష్టం చేశారు. అడ్వకేట్ అసోసియేషన్ కు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆయా పార్టీల నేతలు హామీ ఇచ్చారు.

## రైతులకు అవగాహన కల్పించే సదస్సు, 3 రోజుల పాటు స్టాళ్లు

### 30న మహబూబ్‌నగర్ రైతు సభపై సిఎం రేవంత్‌రెడ్డి సమీక్ష



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబరు23:** ప్రజా ప్రభుత్వ విజయోత్సవాల్లో భాగంగా ఈ నెల 30న మహబూబ్‌నగర్‌లో జరుగనున్న రైతు సదస్సు నిర్వహణ ఏర్పాట్లపై వ్యవసాయ శాఖ అధికారులు, మంత్రులతో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. శనివారం జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి రేవంత్ నివాసంలో జరిగిన సమీక్షలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కూడా పాల్గొన్నారు. రాష్ట్రంలోని రైతులందరూ మహబూబ్‌నగర్‌లో ఏర్పాటు చేసే సదస్సులో పాల్గొనేలా ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. సభను విజయవంతం చేయడానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. మహబూబ్‌నగర్ రైతు సభను బహిరంగ సభలా కాకుండా.. రైతులకు అవగాహన కల్పించే సదస్సుగా నిర్వహించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. వ్యవసాయంలో వచ్చిన అధునాతన సాగు పద్ధతులు, మెళకువలను రైతులకు తెలియజేసేలా వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, పశుసంవర్థక శాఖల ఆధ్వర్యంలో స్టాళ్లను ఏర్పాటు చేయాలని సూచించారు. వ్యవసాయ యూనివర్సిటీ అభివృద్ధి చేసిన కొత్త వంగడాలు, ఆయిల్ ఫామ్ కంపెనీల నూతన ఆవిష్కరణలు, రైతులకు ఉపయోగపడేందుకు అందుబాటులోకి వచ్చిన వివిధ కంపెనీ వినూత్న ఉత్పాదనలన్నీ ఇక్కడ స్టాళ్లల్లో ఉంచాలని సీఎం సూచించారు. అధునాతన పరికరాలు, ఎలక్ట్రిక్ ట్రాక్టర్లు,డ్రోన్లు, అన్నింటినీ అక్కడ ప్రయోగాత్మక ప్రదర్శనకు సిద్ధంగా ఉంచాలని చెప్పారు.

రైతులందరూ 30న జరిగే సభకు అప్పటికప్పుడు వచ్చి వెళ్లే విధంగా కాకుండా రైతులకు అవగాహన కల్పించేలా మూడు రోజుల పాటు మహబూబ్ నగర్ రైతు సదస్సు నిర్వహించాలని సీఎం ఆదేశించారు. 28వ తేదీ నుంచే ఈ స్టాళ్లను అందుబాటులో ఉంచాలని చెప్పారు. దీంతో రాష్ట్రంలోని రైతులు దేశంలో వ్యవసాయ సాగు విధానాల్లో వస్తున్న మార్పులపై అవగాహన పెంచుకునేలా ఈ సదస్సు నిర్వహించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం 23 లక్షల మంది రైతులకు ఇప్పటికే రూ.2 లక్షల రుణమాఫీ జరిగిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. కొన్ని చోట్ల ఆధార్ నెంబర్ల తప్పులు, బ్యాంకు ఖాతాల్లో పేర్ల తప్పులు, కుటుంబాల నిర్ధారణ కారణాలతో కొందరికి రుణమాఫీ జరగ లేదని వచ్చిన ఫిర్యాదులపై అధికారులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌కు నివేదికను అందించారు. ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి. సీఎంవో స్పెషల్ సెక్రటరీ చంద్రశేఖర్ రెడ్డి, వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి రఘునందన్ రావు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# విద్యుత్ కొరత రాష్ట్రాలకు సాయం

### ఉత్పాదక సామర్థ్య వినియోగ విధానంపై దృష్టి

### ఇప్పటికే హై ప్రైస్‌డే సర్‌ప్లస్ పోర్టల్ ఏర్పాటు

### కేంద్ర ఇంధన మంత్రిత్వ శాఖ చర్యలు

**హైదరాబాద్, నవంబరు 23, ప్రభాతవార్త:** విద్యుత్ కోతలను ఎదుర్కొంటున్న రాష్ట్రాలకు మరింత త్వరితగతిన సహాయం చేసేందుకు కేంద్రం విస్తృత చర్యలు చేపట్టనుంది. ఇందులో భాగంగా విద్యుత్ డిమాండ్ పెరిగి వాటిని అధికమించేందుకు కొనుగోలుకు సహాయం చేసేందుకు జాతీయ స్థాయి ఉత్పాదక సామర్థ్య వినియోగ విధానాన్ని సరళీకృతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కేంద్ర ఇంధన మంత్రిత్వ శాఖ దృష్టిసారించింది. ఈ విషయమై హై ప్రైస్ డే ఎహెడ్ మార్కెట్ అండ్ సర్‌ప్లస్ పవర్ పోర్టల్ (పియుఎస్‌హెచ్‌పి)లో కొనుగోలుదారులు (విద్యుత్ పంపిణీ సంస్థలు (డిస్కంలు)), అమ్మకం దారులకు (విద్యుత్ ఉత్పత్తి సంస్థలు (జెన్‌కో))కు విస్తృత భాగస్వామ్యం కల్పించడానికి, వాటికి ప్రోత్సాహకాలను అందించడానికి అవసరమైన సూచనలు అందించాల్సిందిగా నేషనల్ పవర్ కమిటీ (ఎన్‌పిసి) మిగులు విద్యుత్ పోర్టల్ ఏర్పాటు చేస్తోంది. ఈ విషయమై కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖలోని సీనియర్ సెక్రటరీ ఒకరు వెల్లడించారు. కాగా హై ప్రైస్ డే ఎహెడ్ మార్కెట్ అండ్ సర్‌ప్లస్ పవర్ పోర్టల్‌ను గత ఏడాది మార్చిలో ప్రారంభించింది. ఏప్రిల్ నెల 3వ తేదీ నుండి రాష్ట్రాలకు విద్యుత్ లావాదేవీలను నిర్వహించడం మొదలుపెట్టింది. ఈ విధానాన్ని ఇప్పటికే దేశంలోని 17 రాష్ట్రాలు వినియోగించుకుంటున్నట్లు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ అధికారులు చెబుతున్నారు. ఇంత వరకూ వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన 14 వినతులను పరిష్కరించి కొత్త లబ్దిదారులైన రాష్ట్రా విద్యుత్ పంపిణీ సంస్థలకు మళ్లీ కరెంటును కేటాయించింది. సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ (సిఇఎ) చైర్మన్ నేతృత్వంలోని ఉన్నత స్థాయి కమిటీ దేశంలోని ఉత్తర, తూర్పు ప్రాంతానికి చెందిన రాష్ట్రాల నుండి భాగస్వామ్యం లేకపోవడం, అందుబాటులో ఉన్న మిగులు విద్యుత్‌ను పొందేందుకు పరిమితం ఉందని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలోనే ఆయా రాష్ట్రాల భాగస్వామ్యాన్ని పెంపొందించడంపై ఈస్టర్న్ రీజియన్ పవర్ కమిటీ (ఈఆర్‌పిసి), నార్తర్న్ రీజియన్ పవర్‌కమిటీ (ఎన్నార్‌పిసి) పోర్టల్‌ను ఉపయోగించుకునేలా రాష్ట్రాలను ప్రోత్సహించవచ్చని ప్యానల్ నిర్ణయించింది. పోర్టల్‌లో రాష్ట్రాల భాగస్వామ్యంపై ఎన్నార్‌పిసి చైర్‌పర్సన్ మాట్లాడుతూ పిపిఎ పరిమితుల కారణంగా విద్యుత్ పంపిణీ సంస్థలు బహిరంగ మార్కెట్‌లో కరెంటు కొనుగోలు విషయంలో వెనుకడుగు వేస్తున్నాయన్నారు. గత సంవత్సరంలో హర్యానా తదితర రాష్ట్రాలవిద్యుత్ పంపిణీ సంస్థలు లాభాలాను ఆర్జించడంప్రారంభించాయనితెలిపారు. అంతేకాకుండా బహిరంగ మార్కెట్‌నుండి విద్యుత్‌ను కొనుగోలు చేయడం ప్రారంభించాయని వివరించారు.

# ప్రజాతీర్పును గౌరవించాలి:కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

### కాంగ్రెస్ నాయకులు ఇవిఎంల ట్యాంపరింగ్ చేశారంటూ విమర్శించడం సిగ్గుచేటు



**హైదరాబాద్, నవంబరు 23 ప్రభాతవార్త:** మహారాష్ట్ర ప్రజలు ఇచ్చిన ప్రజాతీర్పును గౌరవించాలని, కాని కాంగ్రెస్ నాయకులు ఈవిఎంల ట్యాంపరింగ్ చేశారంటూ విమర్శించడం సిగ్గుచేటు అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. శనివారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కేంద్రమంత్రి, బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి మాట్లాడారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని మహాయుతి కూటమి విజయం సాధించడం పట్ల కేంద్ర మంత్రి హర్షం వ్యక్తం చేశారు. రాహుల్‌గాంధీకి ఈ మధ్య మతిమరుపు ఎక్కువ పెరిగిందని, దేశంలో అనేక సంవత్సరాల పాటు కాంగ్రెస్ పార్టీ పాలనను వెలగబెట్టిందనే విషయాన్ని మరచిపోయి మాట్లాడుతున్నానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశానికి అనేక నష్టాలు చేసి బిజెపినే కారణం అంటూ తప్పుడు ప్రచారంతో వితండవాదం చేస్తున్నారన్నారు. రాహుల్ గాంధీ చిలకపలుకులకు మహారాష్ట్ర ప్రజలు ఏమాత్రం స్పందించలేదు. జార్ఖండ్, మహారాష్ట్రలో కలిపితే 30సీట్లు కూడా కాంగ్రెస్ పార్టీకి దాటే పరిస్థితి కనబడడంలేదని, అంతటి ప్రజావ్యతిరేకత కూడగట్టుకున్నదన్నారు. రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకుని మహారాష్ట్రలో కాంగ్రెస్ పార్టీ నాయకులు విషప్రచారం చేశారు. కాంగ్రెస్ పార్టీ అబద్ధాలను, అసత్యాలను ప్రజలు నమ్మలేదన్నారు. ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాల్లో మెజారిటీ సీట్లలో మహాయుతి కూటమి విజయం సాధించింది. బిజెపి నేతృత్వంలో మహారాష్ట్రలో అత్యధిక మెజారిటీతో మూడవసారి అధికారంలోకి వచ్చామన్నారు. గోవా రాష్ట్రంలో అధికంగా ఓట్లు, సీట్లు సాధించడంతో పాటు, గుజరాత్‌లో వరుసగా ఐదారు సార్లు, హర్యానాలో రెండవసారి, మహారాష్ట్రలో మూడవసారి, మధ్యప్రదేశ్‌లో అనేక దఫాలుగా, ఉత్తర ప్రదేశ్‌లో రెండవసారి, ఉత్తరాఖండ్‌లో రెండవసారి, అస్సాం లో రెండవసారి అధికారంలోకి వచ్చామన్నారు. ప్రధాని నరేంద్రమోది నాయకత్వంలో దేశంలో చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించి మూడవసారి అధికారంలోకి వచ్చామన్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ మూడు రాష్ట్రాలకే పరిమితమైందన్నారు. గ్యారంటీల పేరుతో మభ్యపెట్టిన కర్నాటక, తెలం గాణ, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలకే పరిమితమైందన్నారు. గత ఎన్నికల్లో మహారాష్ట్రలో 44సీట్లు గెలిచిన కాంగ్రెస్ పార్టీ ఈసారి శివసేన లాంటి పార్టీలతో కలిసి పోటీచేసినా కనీసం గతం కంటే సగం సీట్లు కూడా గెలవలేకపోయిందన్నారు. ఎన్నికల ఫలితాలకు ముందే తమ పార్టీ ఎమ్మెల్యేలను తరలించేందుకు కాంగ్రెస్ పార్టీ నాలుగు ప్రత్యేక విమానాలను బుక్ చేసుకుందన్నారు. దేశ ప్రజలముందు కాంగ్రెస్ పార్టీ మరోసారి నవ్వులపాలైందన్నారు.

# ఎన్‌డిపిఎస్ చట్టం కేసులలో కృషిచేసిన పోలీస్ అధికారులకు బహుమతులు అందజేసిన డిజిపి జితేందర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబరు23:**ఎన్‌డిపిఎస్ చట్టం కేసులలో కృషిచేసిన పోలీస్ అధికారులకు బహుమతులు డిజిపి డాక్టర్ జితేందర్ అందజేశారు.తెలంగాణ ఏంటినార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో శనివారంనాడు డీజీపీ తన కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఐపీఎస్, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, విచారణ అధికారులకు, కోర్టు డ్యూటీ అధికారులకు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లకు ఎన్‌డిపిఎస్ చట్టం కింద తీర్పులను సాధించడంలో చేసిన కృషికి అభినందిస్తూ బహుమతులు ప్రదానం చేశారు.2024లో కేసుల తీర్పుల వివరాలు ఇలా ఉన్నాయి.మొత్తం తీర్పు వెలువడిన కేసులు: 226...తీర్పు వెలువడిన కేసుల్లో తీర్పు వచ్చిన కేసులు: 39 (17శాతం),ఈ 39 తీర్పులలో మెరుగైన ఫలితాలను చూపిన యూనిట్లు- మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్, ఖమ్మం, సైబరాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, కరీంనగర్ అని డిజిపి కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది.తదుపరి మెరుగుదలకు, తెలంగాణను 'నషా ముక్త్' తెలంగాణగా మార్చడం లక్ష్యంగా ఎన్‌డిపిఎస్ కేసులలో 100శాతం తీర్పు సాధన అనివార్యమని డీజీపీ తెలిపారు. 2023లో తీర్పు రేటు 11శాతం మాత్రమే ఉండగా, దానిని 100శాతంకు పెంచేందుకు విచారణాధికారులను సవ్యంగా శిక్షణ ఇవ్వడం, తాజా కోర్టు అభిప్రాయాలను, అభ్యంతరాలను తెలుసుకోవడం ముఖ్యం.2023 డిసెంబర్ నుండి 2024 నవంబర్ వరకు, 22,654 మంది పోలీసు, నిషేధ, ఎక్సైజ్, రైల్వే, ప్రాసిక్యూషన్ శాఖలకు 59 శిక్షణ కార్యక్రమాలు అందించామని తెలిపారు.కోర్టు డ్యూటీ అధికారులకు, విచారణ అధికారులకు న్యాయ ప్రక్రియలు, ఫోరెన్సిక్ శాంపిల్ సేకరణ వంటి అంశాలపై ప్రత్యేక శిక్షణలు.శిక్షణ కార్యక్రమాలు ఎప్పటికప్పుడు కొనసాగించడం ద్వారా, న్యాయ ప్రక్రియను పటిష్ఠంగా తయారు చేయడం.న్యాయాధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, విచారణ అధికారులు,పర్యవేక్షణాధికారుల మధ్య సంయుక్త శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో డిజిపి జితేందర్,ఐపిఎస్ అధికారి మహేష్ ఎం భగవత్, శాంతి భద్రతల అదనపు డిజిపి సందీప్ షండిల్యా, డైరెక్టర్ టిజిఎఎన్‌బి వైజయంతి, డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ పి. సాయి చైతన్య, శ్రీ పి. కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.





## మరో 26 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుకి ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్

### ఉత్తర్వులిచ్చిన విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం

**హైదరాబాద్, నవంబరు 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో ఇప్పటికే మొదటి విడతలో 28 నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ కాంప్లెక్స్‌లకి అనుమతి ఇవ్వగా.. ఇప్పుడు మరో 26 స్కూల్స్‌కి అనుమతించారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం జీవో ఆర్‌టీ నంబర్ 223ను జారీ చేశారు. అందులో భాగంగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటులో భాగంగా ఫేజ్-2లో వీటికి అనుమతిస్తున్నట్లు ఉత్తర్వులో పేర్కొన్నారు. రాష్ట్రంలోని 26 అసెంబ్లీ నియోజకవర్గాల్లో రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ఏర్పాటు చేయనున్నారు. బోధన్, పెద్దపల్లి, దోర్నకల్, సత్తుపల్లి, వైరా, కోదాడ, కొత్తగూడెం, నక్రేకల్, నాగార్జునసాగర్, తాండూర్, మక్తల్, రామగుండం, నారాయణపేట్, జుక్కల్, చొప్పదండి, కల్వకుర్తి, నిజామాబాద్ రూరల్, వనపర్తి, చేవెళ్ల, జగిత్యాల, వికారాబాద్, గద్వాల్, ధర్మపురి, మెదక్, మేడ్చల్, ఆర్మూర్ నియోజకవర్గాల్లో కొత్తగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ కాంప్లెక్స్‌లను నిర్మించాలని నిర్ణయించారు.

## వినియోగించని రూ.100 కోట్ల బిసి నిధులు వెనక్కి

**హైదరాబాద్, నవంబరు 23, ప్రభాతవార్త:** స్వయం ఉపాధి పథకాలను అమలు చేసేందుకు గాను జిల్లా అధికారుల వద్ద పెండింగ్‌లో ఉన్న నిధులను తిరిగి వెనక్కి పంపించాలని బిసి కార్పొరేషన్ ఆదేశాలు జారీ చేసింది. గత రాష్ట్ర ప్రభుత్వం వెనుకబడిన తరగతులకు స్వయం ఉపాధి పథకాలను అమలు చేసేందుకు వీలుగా 500 కోట్ల రూపాయల మేర నిధులను విడుదల చేసింది. ఈ పథకాలకు 100 శాతం సబ్సిడీతో అమలు చేయారు. ఇందులో భాగంగా వృత్తిదారులు, యంత్ర పరికరాలు, ముడి సరుకులు తదితర వాటిని సమకూర్చుకునేందుకుగాను 400 కోట్ల రూపాయలను ఖర్చు చేశారు. అయితే ఇంకా 100 కోట్ల రూపాయలను జిల్లా అధికారులు ఖర్చు చేయకుండా పెండింగ్‌లో ఉంచారు. ఈ నిధులను తిరిగి కార్పొరేషన్‌కు జమ చేయాలని జిల్లాల అధికారులకు స్పష్టం చేసింది.

## రాష్ట్రానికి నిలిచిన సోలార్ సబ్సిడీ

**హైదరాబాద్, నవంబరు 23, ప్రభాతవార్త:** సోలార్ ప్లాంట్ల నిమిత్తం రాష్ట్రానికి రావాల్సిన సబ్సిడీ ఆగిపోయింది. దాదాపు 30 కోట్ల రూపాయల మేర కేంద్రం నుండి రాష్ట్రానికి రావాల్సి ఉంది. దీంతో రాష్ట్రంలోని సోలార్ ఇంటిగ్రేటర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రెండు కిలో వాట్ల సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసినందుకు 30 వేల రూపాయలు, మూడు కిలోవాట్ల వరకూ 78 వేల రూపాయల చొప్పున సబ్సిడీని కేంద్రం ఇస్తోంది. నిబంధనల ప్రకారం దరఖాస్తు ఆమోదం పొందగానే కేంద్రం 30 రోజుల లోపు సబ్సిడీ మొత్తాన్ని విడుదల చేయాల్సి ఉంది. అయితే దాదాపు ఏడాది అవుతున్నా ఈ సబ్సిడీ సొమ్ములు రాకపోవడంతో ఇంటిగ్రేటర్లుఆర్థిక సమస్యలను ఎదుర్కొంటున్నారు.

## నట్టేట ముంచిన నకిలీ విత్తనాలు

**హైదరాబాద్, నవంబరు 23, ప్రభాతవార్త:** అన్నదాతలను నకిలీ విత్తనాలు నట్టేట ముంచుతున్నాయి. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో 1224 రకానికి చెందిన వరి విత్తనాలను కొందరు రైతులు కొనుగోలు చేసినట్లు తెలిసింది. 150 రోజుల కాలం కలిగిన ఈ విత్తనాలు ఇప్పటికే కోతకు రావాల్సి ఉంది. కానీ చేలల్లో సగం పంట కోతకు రాగా, మరి కొంత ఇప్పుడే పిలకలు వేస్తుండటం గమనార్హం. ఎకరానికి దాదాపు 30 వేల రూపాయలు నష్టపోయినట్లు రైతులు చెబుతున్నారు. ఈ విధంగానే వరంగల్ జిల్లాలో రైతులు పెద్ద మొత్తంలో 1224 వరి విత్తనాలను కొనుగోలు చేసి సాగు చేశారు.

## సన్న ధాన్యం బోనస్ రూ.1,000 కోట్లు విడుదల

**హైదరాబాద్, నవంబరు 23, ప్రభాతవార్త:** సన్న రకం ధాన్యం అమ్మిన రైతుల బ్యాంకు ఖాతాల్లో బోనస్ సొమ్ము జమ అవుతున్నాయి. క్వింటాలుకు 500 రూపాయల చొప్పున రాష్ట్ర ప్రభుత్వ రైతులకు చెల్లిస్తోంది. ఈ మేరకు ఈ సొమ్మును ఆర్థిక శాఖ విడతల వారీగా విడుదల చేసేందుకు నిర్ణయించింది. ఈ నేపథ్యంలో తొలి విడత బోనస్ చెల్లింపునకు 1,000 కోట్ల రూపాయలను తాజాగా విడుదల చేసింది.సన్న రకం ధాన్యం అమ్మిన రైతుల బ్యాంకు ఖాతాల్లో ఈ కుబేర్ ద్వారా ఆర్థికశాఖ అధికారులు జమ చేస్తున్నారు.

## యాసంగిలో 4.10 లక్షల ఎకరాల్లో సాగు

### 6 జిల్లాల్లో ప్రారంభం కాని పంటలు

**హైదరాబాద్, నవంబరు 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో యాసంగి సాగు ప్రారంభమైంది. ఇప్పటి వరకూ 4,09,864 ఎకరాల్లో వివిధ పంటలను వేశారు. ఈ మేరకు వ్యవసాయ శాఖ ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలో రాష్ట్రంలో సాధారణ యాసంగి విస్తీర్ణం 63,54,286 ఎకరాలు కాగా, ఇంత వరకూ 6.45శాతం మేర సాగైంది. ఇక రాష్ట్రంలోని సిరిసిల్లా, మంచిర్యాల, భూపాలపల్లి, మల్కాజిగిరి, సూర్యాపేట్, భువనగిరి జిల్లాల్లో ఇంకా యాసంగి సాగు ప్రారంభం కాలేదు.

## కొడంగల్‌లో ఫార్మా సిటీ కాదు, ఇండస్ట్రియల్ కారిడార్

### వామపక్ష నేతలకు స్పష్టం చేసిన సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబరు23:** కొడంగల్ నియోజకవర్గంలో ఏర్పాటు చేయబోయేది ఫార్మా సిటీ కాదని, ఇండస్ట్రియల్ కారిడార్ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని యువత, మహిళలకు ఉపాధి కల్పించడమే పారిశ్రామిక కారిడార్ ప్రధాన లక్ష్యమని వివరించారు. లగచర్ల ఘటనలో కుట్ర చేసిన వాళ్లను వదిలిపెట్టమని, అమాయకుల రైతులపై కేసుల విషయంలో పరిశీలిస్తామని స్పష్టం చేశారు. కాగా, కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్ల ఘటనపై సిపిఐ, సిపిఎం, ఎంసిపిఐ(యు), ఆర్‌ఎస్‌పి, సిపిఐ (ఎంఎల్‌లిబరేషన్) తదితర పార్టీల నాయకుల బృందం సీఎం రేవంత్‌కు శనివారం జూబ్లిహిల్స్ లోని ఆయన నివాసంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధికి చేపట్టాల్సిన ప్రణాళికలను వివరించారు.

## కాంగ్రెస్ మోసాలను మహారాష్ట్ర ప్రజలు గుర్తించారు

### బిఆర్‌ఎస్ నేత హరీశ్‌రావు కీలక వ్యాఖ్యలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబరు23:** మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికల ఫలితాలపై బీఆర్‌ఎస్ సీనియర్ నేత,మాజీ మంత్రి హరీశ్‌రావు కీలక వ్యాఖ్యలు చేశారు. ఐదు గ్యారంటీల పేరుతో మహారాష్ట్రలో కాంగ్రెస్ చేసిన గారడీని ప్రజలను నమ్మలేదని స్పష్టమైందని తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ మోసాలను మహారాష్ట్ర ప్రజలు గుర్తించి గుణపాఠం చెప్పారని అన్నారు.

## డిసెంబర్ 8 నుంచి అగ్నివీర్ రిక్రూట్‌మెంట్ ర్యాలీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబరు23:**తెలంగాణలో అగ్నివీరుల రిక్రూట్‌మెంట్ ర్యాలీ తేదీలు ఖరారయ్యాయి. డిసెంబర్ 8వ తేదీ నుంచి 16వ తేదీ వరకు ఈనియామక ర్యాలీలు నిర్వహించనున్నారు. హైదరాబాద్ గచ్చిబౌలిలోని జీఎంసీబాలయోగి అథ్లెటిక్ స్టేడియంలో ర్యాలీలు జరగనున్నాయి.

## సింగరేణి రిటైర్డ్ కార్మికులకు దీపావళి బోనస్

### 27న ఖాతాల్లోకి: సిఎండి బలరామ్ వెల్లడి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబరు23:** సింగరేణిరిటైర్డ్ కార్మికులకు సంబంధించిన దీపావళిబోనస్ రూ.18.27కోట్లు ఈ నెల 27న ఖాతాల్లో జమ చేస్తామనిసంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరామ్ వెల్లడించారు.

## రేవంత్ అబద్ధాలకు మహారాష్ట్ర ప్రజలు గుణపాఠం: కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబరు23:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహారాష్ట్ర ప్రజలను మోసం చేసేందుకు చెప్పిన అబద్ధాలకు అక్కడి ప్రజలు సరైన గుణపాఠం చెప్పారని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఇక్కడ ఆరు గ్యారంటీలు అమలు చేయకుండానే అన్ని హామీలు అమలు చేసినట్లు చేసిన దొంగ ప్రచారానికి మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చిందని చెప్పారు. తెలంగాణ ప్రజల రూ. 300 కోట్ల సొమ్ముతో పెద్ద ఎత్తున ప్రకటనలు ఇచ్చి మహారాష్ట్రలో తిమ్మిని బమ్మిని చేద్దామనుకున్న రేవంత్ ఆటలు సాగలేదన్నారు. మహారాష్ట్ర లో కాంగ్రెస్ ఘోర ఓటమి నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డిపై శనివారం కేటీఆర్ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో ప్రతి మహిళకు రూ.2500 ఇస్తామని హామీ ఇచ్చి ఆ హామీని నెరవేర్చకుండానే మహారాష్ట్రలో మహిళలకు రూ.3000 ఇస్తామని నయవంచన చేసే కుట్రను ప్రజలు గుర్తుపట్టారని చెప్పారు.



## చైనా టూర్‌లో భారత్ జోడీ అదుర్స్

**ఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్ తర్వాత పాల్గొంటున్న తొలి టోర్నమెంట్‌లో భారత్ స్టార్స్ సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి జోడీ అదరగొడుతోంది. చైనా మాస్టర్స్ వరల్డ్ టూర్ సూపర్-750 బాడ్మింటన్ టోర్నమెంట్‌లో ఈ జంట దూసుకెళుతోంది. ప్రపంచ మూడో ర్యాంక్ ద్వయం డెన్మార్క్‌కు చెందిన కిమ్ అన్‌ట్రుప్-అండెర్స్ ర్యాకప్ రస్ముసేన్‌తో జరిగిన పురుషుల డబుల్స్ క్వార్టర్ ఫైనల్లో సాత్విక్-చిరాగ్ జోడీ 21-16, 21-19తో గెలిచింది. 47 నిముషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో సాత్విక్-చిరాగ్ తొలి గేమ్‌లో స్పష్టమైన ఆధిప్యం కనపరిచింది. ఒక్కసారి కూడా స్కోరును సమం కానివ్వలేదు. రెండో గేమ్‌లో మాత్రం గట్టిపోటీనే ఎదురైంది. డెన్మార్క్ జంట తీవ్రంగా పోరాడటంతో పలు మార్లు స్కోరు సమమైంది. చివర్లో స్కోరు 19-19 వద్ద సమంగా ఉన్నప్పుడు భారత్ జోడీ వరుసగా 2పాయింట్లు నెగ్గి విజయాన్ని ఖరారు చేసుకుంది.అలాగే పురుషుల సింగిల్స్ విభాగంలో భారతన నవంబర్ వన్ లక్ష్య సేన్‌కు నిరాశ ఎదురైంది ప్రపంచ 3వ ర్యాంకర్ డెన్మార్క్‌కు చెందిన అండెర్స్ అంటోన్సన్‌తో జరిగిన క్వార్టర్ ఫైనల్లో లక్ష్యసేన్ 18-21, 15-21తో ఓడిపోయాడు. 53 నిముషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో లక్ష్యసేన్ తొలి గేమ్‌లో మూడుసార్లు ఆధిక్యంలోకి వెళ్లి దానిని వృధా చేసుకున్నాడు. రెండో గేమ్‌లో మాత్రం అంటోన్సన్‌దే పై చేయిగా నిలిచింది.

## ముస్తాక్ ట్రోఫీలో హైదరాబాద్ గెలుపు

### 179 పరుగుల భారీ తేడాతో మేఘాలయ ఓటమి

**ఢిల్లీ:** దేశవాళీ టోర్నీ సయ్యద్ ముస్తాక్ ట్రోఫీలో హైదరాబాద్ జట్టు మేఘాలయను చిత్తు చేసింది. ఈ మ్యాచ్‌లో భారీగా 179 పరుగుల తేడాతో హైదరాబాద్ జట్టు గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో కెప్టెన్ తిలక్ వర్మ మరో అరుదైన ఘనత సాధించాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో సెంచరీతో ప్రత్యర్థి మేఘాలయపై రెచ్చిపోయాడు. ఇటీవలె దక్షిణాఫ్రికా రెండు సెంచరీలు బాదిన అతడు మరో శతకం చేశాడు. దీంతో టీ20ల్లో వరుసగా మూడు సెంచరీలు సాధించిన తొలి బ్యాటర్‌గా తిలక్ రికార్డు సృష్టించాడు. హైదరాబాద్ కెప్టెన్‌గా బరిలోకి దిగిన అతడు ప్రత్యర్థి జట్టు మేఘాలయపై 67 బంతుల్లోనే 14 ఫోర్లు, 10 సిక్స్‌లతో 151 పరుగులు సాధించాడు.

ఈ ట్రోఫీలో అత్యధిక వ్యక్తిగత స్కోరర్ శ్రేయస్ అయ్యర్ 147 పరుగులను తిలక్ అధిగమించాడు. టీ20 ల్లో 150+ స్కోరు చేసిన తొలి భారత్ బ్యాటర్‌గాను నిలిచాడు. తిలక్ వర్మ రాణించడంతో హైదరాబాద్ జట్టు 4 వికెట్లు నష్టానికి 248 పరుగులు చేసింది. మరో ఓపెనర్ తన్మయ్ అగర్వాల్ 55 పరుగులతో హాఫ్ సెంచరీ సాధించాడు. రాహుల్ బుద్ధి 30 పరుగులు చేసి ఫర్వాలేదనిపించాడు. అనంతరం లక్ష్య ఛేదనలో మేఘాలయ 69 పరుగులకే కుప్పకూలింది. అనికేత్‌రెడ్డి 4/11, తన్మయ్ త్యాగరాజన్ 3/15 దెబ్బకు కుదేలైంది. దీంతో హైదరాబాద్ 179 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది.








## ఐసిసి టోర్నమెంట్‌కు నో

### పాక్ పర్యటనకు భారత్ వ్యతిరేకత

### ఇతర దేశాల్లో ఆటకై గతంలోనూ పలు టీమ్స్ నిరాకరణ

**ఢిల్లీ:** పాకిస్థాన్‌లో నిర్వహించే ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ-2025లో భారత్ పాల్గొనే విషయమై ప్రపంచ దేశాలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నాయి. అయితే పాక్‌లో పర్యటించేందుకు భారత్ ఇప్పటికే నో చెప్పింది. ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) నిర్వహించే వివిధ టోర్నమెంట్లలో ఆయా దేశాల్లో పర్యటించేందుకు గతంలోనూ పలు క్రికెట్ జట్లు నో చెప్పాయి. ఐసీసీ టోర్నమెంట్ల నిర్వహణ బాధ్యతలు సభ్య దేశాలకు ర్యాండమ్‌గా వస్తాయి. ఇలా ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ-2025 కి పాకిస్థాన్ ఆతిథ్యం ఇవ్వాల్సి ఉంది. అయితే ఈ టోర్నీ కోసం ఇండియన్ క్రికెట్ టీమ్‌ను పంపేందుకు భారత్ ప్రభుత్వం నిరాకరించింది. ఇక వివిధ సందర్భాల్లో ఇలా మరో దేశంలో ఐసీసీ టోర్నమెంట్ ఆడేందుకు గతంలో కూడా చాలా దేశాల జట్లు నిరాకరించాయి. ఐసీసీ వన్డే వరల్డ్ కప్-1996కు భారత్, పాకిస్థాన్, శ్రీలంక ఆతిథ్యమిచ్చాయి. ఇందులో నాలుగు గ్రూప్ స్టేజ్ మ్యాచ్‌లకు శ్రీలంక ఆతిధ్యం ఇవ్వాల్సి ఉంది. ఆస్ట్రేలియా, వెస్టిండీస్, జింబాబ్వే, కెన్యాతో మ్యాచ్‌లు జరగాలి. కానీ టోర్నమెంట్‌కు 14 రోజులు ముందు జనవరి 31న కొలంబోలోని సెంట్రల్ బ్యాంక్‌లో బంబు పేలుడు జరిగింది. భద్రతాకారణాల దృష్ట్యా ఆస్ట్రేలియా, వెస్టిండీస్ జట్లు శ్రీలంక వెళ్లేందుకు నిరాకరించాయి. అలాగే తమకు మ్యాచ్ పాయింట్స్ ఇవ్వాలని డిమాండ్ చేశాయి. అయితే దీన్ని శ్రీలంక బోర్డు వ్యతిరేకించింది. దీనిపై ఓటింగ్ నిర్వహించగా, ఇందులో ఒకసారి ఐసీసీ, మరోసారి శ్రీలంక నిర్ణయాలకు మద్దతులభించింది. చివరకు రద్దయిన ఈ రెండు జట్ల మ్యాచ్‌లకు మొత్తం 4 పాయింట్లు సాధించిన లంక పాకిస్థాన్‌లోని లాహోర్‌లో ఆస్ట్రేలియాను ఓడించి ప్రపంచ కప్‌ను గెలుచుకుంది. అలాగే ఐసీసీ వరల్డ్ కప్-2003లో కూడా ఇలాంటి ఘటనే జరిగింది. ఈ సారి టోర్నీకి దక్షిణాఫ్రికా, జింబాబ్వే, కెన్యా సంయుక్తంగా ఆతిథ్యం ఇచ్చాయి. అయితే అప్పట్లో జింబాబ్వేలో రాజకీయ హింస చెలరేగింది. దీంతో హారారేలో ఆడేందుకు ఇంగ్లాండ్ టీమ్ నిరాకరించింది. మ్యాచ్ క్యానిల్స్ అవ్వడంతో నష్టపోయిన జింబాబ్వేకు పూర్తి పాయింట్లు ఇచ్చారు. దీంతో గ్రూప్ దశలో ఆ జట్లు మొత్తం 14 పాయింట్లు సాధించి సూపర్ సిక్స్‌కు అర్హత సాధించింది. మరో వైపు ఇంగ్లండ్ జట్లు 12 పాయింట్లు మాత్రమే సాధించి టోర్నీ నుండి ఎలిమినేట్ అయింది.

ఇదే టోర్నమెంట్‌లో భద్రతా కారణాలతో న్యూజిలాండ్ కూడా నైరోబిలో కెన్యాతో మ్యాచ్ ఆడేందుకు నో చెప్పింది. దీంతో ఈ మ్యాచ్‌లో కూడా కెన్యాకు పాయింట్లు దక్కాయి. అయినప్పటకీ న్యూజిలాండ్ సూపర్ సిక్స్‌కు అర్హత సాధించింది.

ఇక ఐసీసీ టీ20 వరల్డ్ కప్-2009కు ఇంగ్లండ్ ఆతిధ్యమిచ్చింది. అయితే జింబాబ్వే క్రికెటర్లకు బ్రిటన్ ప్రభుత్వం వీసాలు ఇచ్చేందుకు ఆంక్షలు పెట్టింది. దీంతో ఈ టోర్నీలో ఆడేందుకు జింబాబ్వే నిరాకరించింది.ఫలితంగా ఐర్లాండ్, నెదర్లాండ్స్ తర్వాత మూడవ అసోసియేట్‌దేశంగాఉన్న స్కాట్లాండ్ ఈ టోర్నమెంట్‌కి అర్హత సాధించింది.




## టేబుల్ టెన్నిస్‌లో స్నేహిత్‌కు కాంస్యం

**ఢిల్లీ:** అల్టిమేట్ టేబుల్ టెన్నిస్ (యుటీటీ) జాతీయ ర్యాంకింగ్ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లో తెలంగాణ యువ, స్టార్ ప్లేయర్ సురావజ్జుల స్నేహిత్ కాంస్య పతకంతో మెరిశాడు. మోకాలి గాయం నుండి కోలుకుని మెడల్‌తో రీ ఎంట్రీ ఇచ్చాడు. గాయం తరువాత బరిలోకి దిగిన తొలి టోర్నీలోనే అతడు సత్తా చాటాడు. హర్యానాలోని పంచకులతో జరిగిన ఈ టోర్నీ పురుషుల సింగిల్స్ సెమీ ఫైనల్లో స్నేహిత్ 4-11 11-5, 11-7, 8-11, 10-12, 5-12తో పయాన్ జైన్ చేతిలో ఓడి చివరకు కాంస్యం ఖాతాలో వేసుకున్నాడు. తొలి గేమ్‌ను ప్రత్యర్థికి చేజార్చుకున్న స్నేహిత్ వరుసగా రెండు, మూడు గేముల్లో గెలిచి పోటీలోకి వచ్చాడు. అ తర్వాత వరుసగా మూడు గేములు చేజార్చుకుని ఫైనల్‌కు వెళ్లే అవకాశాన్ని కోల్పోయాడు.

## గవాస్కర్ ట్రోఫీలో 218 పరుగుల ఆధిక్యంలో టీమిండియా

**ఢిల్లీ:** బోర్డర్ గావస్కర్ ట్రోఫీ తొలి టెస్టులో భారత్ పట్టు బిగిస్తోంది. రెండో రోజు శనివారం ఆట ముగిసే సమయానికి సెకండ్ ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియాపై భారత్ 216 పరుగుల ఆధిక్యంలో కొనసాగుతోంది.. తొలి రోజు కెప్టెన్ జస్ప్రిత్ బుమ్రా నిప్పులు చెలరేగడంతో ఆసిస్‌ను ఆలౌట్ ప్రమాదంలో నెట్టిన టీమిండియా రెండో రోజు సంపూర్ణ ఆధిపత్యం చలాయించింది. ఆస్ట్రేలియా బ్యాటర్లు తడబడిన చోట ఓపెనర్లు యశస్వీ జైస్వాల్ 90 పరుగులతో నాటౌట్‌గాను, కేఎల్ రాహుల్ 62 పరుగులతో నాటౌట్‌తో కుమ్మేశారు. ప్రపంచ స్థాయి పేస్ దళాన్ని అలవోకగా ఎదుర్కొన్న ఈ జోడీ అజేయ అర్థ శతకాలతో కంగారూ బౌలర్లను కంగారెత్తించింది. బంతి మరీ బౌన్స్ కాకపోవడంతో నింపాదిగా ఆడుతూ టీమిండియా ఆధిక్యానిన 200 దాటించారు. రెండో రోజు ఆట ముగిసే సరకి భారత్ జట్టు వికెట్ కోల్పోకుండా 172 పరుగులు చేసింది.

దాంతో బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో టీమిండియా బోణీ కొట్టే దిశగా సాగుతోంది. ఓవర్ నైట్ స్కోరుతో రెండో రోజు న్నింగ్స్ ప్రారంభించిన ఆస్ట్రేలియా జస్ప్రిత్ 5/30, హర్షిత్ రానా 3/48ల ధాటికి తొలి సెషన్‌లోనే కుప్పకూలింది. దాంతో టమిండియాకు పరుగుల ఆధిక్యం లభించింది. అయితే ఆస్ట్రేలియా పేసర్లకు ఏ మాత్రం అవకాశం ఇవ్వకుండా ఏ పొరపాటు చేయకుండా ఆడారు. ఓపెనర్ యశస్వీ, రాహుల్ స్వల్ప ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్‌కు వీళ్లు అదిరే ఆరంభానిచ్చారు. మొదటి రోజులా పిచ్ అనూహ్యంగా బౌన్స్ కాలేదు. దాంతో నఆస్ట్రేలియా పేస్ దళం ఏ మాత్రం ప్రభావం చూపలేకపోయింఇ. కాసేపు ఓపికగా డిఫెన్స్ ఆడిన ఈ ఇద్దరూ ఆ తర్వాత బ్యాట్ ఝుళిపించారు యశస్వీ దూకుడు కనపరిచినా రాహుల్ మాత్రం తొందర పడ లేదు. కంగారూ కెప్టెన్ కమిన్స్ హ్యూహాలను దెబ్బకొడుతూ ఈ ఇద్దరు చకచక సింగిల్స్, డబుల్స్ తీశారు. లియాన్‌ను సైతం సమర్థవంతంగా ఎదుర్కొన్న రాహుల్, యశస్వీల జోడీని విడదీసేందుకు కమిన్స్ ఎన్ని ఎత్తులు వేసిన ఫలించ లేదు. వీరిద్దరూ అర్ద శతకాలు బాదడంతో రెండో రోజు ఆట పూర్తియ్యే సరిగి టీమిండియా 218 పరుగుల ఆధిక్యంలో నిలిచింది.







## అదానీకి తెలిసే జరిగాయని అమెరికా కోర్టులో వాదనలు

**వాషింగ్టన్, నవంబరు 23:** అదానీ లంచాల కుంభకోణంలో తవ్వేకొద్ది కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ క్రమంలో అదానీ కంపెనీలో టోటల్ ఎనర్జీ పెట్టుబడుల వ్యవహారంపై కూడా పెద్ద చర్చ కొనసాగుతోంది. గౌతమ్ అదానీసాగర్ అదానీలు భారత దేశంలోని అతిపెద్ద సోలార్‌పార్క్‌లో కొంతభాగాన్ని ఫ్రాన్స్‌కు చెందిన టోటల్ ఎనర్జీస్‌కు విక్రయించిన సంగతి తెలిసిందే. పెట్టుబడుల్లో భాగంగా అదానీకి చెందిన రెన్యూవబుల్ ఎనర్జీ సంస్థలో ఫ్రాన్స్ సంస్థ పెట్టుబడులు పెట్టే సమయానికి అదానీకి అమెరికాలో అనుమానాస్పద లంచాల గురించి దర్యాప్తు జరుగుతున్న సంగతి తెలుసని ప్రాసిక్యూటర్లు వెల్లడించినట్లు రాయిటర్స్ వార్తా సంస్థ చూసిన చట్టపరమైన పత్రాల్లో ఉన్నట్లు వెల్లడించింది. సదరు విదేశీసంస్థ ఖవ్డా సోలార్ వాటాను కొనుగోలు చేసినప్పుడు ఆరోపించిన లంచం, మోసం స్కీమ్‌పై యూఎస్ అధికారులు అదానీలను విచారిస్తున్నారని తమకు తెలుసా అనే దానిపై వివరణ కోసం శుక్రవారం చేసిన అభ్యర్థనకు టోటల్ ఎనర్జీస్ వెంటనే స్పందించ లేదు. సోలార్ ప్రాజెక్ట్ విజయవంతం కావడానికి 2024 మధ్యకాలంలో భారతీయ అధికారులకు వాగ్దానంచేసి, ఆ తర్వాత అక్రమచెల్లింపులు చేశారని, భారతీయ వ్యాపారవేత్త గౌతమ్‌అదానీ, అతని మేనల్లుడు సాగర్ అదానీతో పాటు అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్‌కి చెందిన మాజీ సీఈవో సహా 8మందిపై యుఎస్ ప్రాసిక్యూటర్లు అభియోగాలుమోపారు. సెప్టెంబర్ 2024లో ఖవ్డా సోలార్ పార్క్‌లో 1.15 గిగావాట్ల సోలార్ ఇన్‌స్టాలేషన్‌లలో 50 వాటా కోసం అదానీ గ్రీన్ ఎనర్జీతో జాయింట్ వెంచర్‌లో టోటల్ ఎనర్జీస్ 444మిలియన్ డాలర్లు చెల్లించింది. వాస్తవానికి ఇది లంచం ఆరోపణలకు కేంద్రంగాఉన్న ప్రాజెక్ట్.అయితే ప్రస్తుతం కొనసాగుతున్న క్రిమినల్‌కేసులో ఫ్రెంచ్ ఆయిల్ అండ్ గ్యాస్ కంపెనీ పేరులేదు. అయితే ఈ మొత్తం వ్యవహారంపై అదానీ గ్రూప్ ఆరోపణలను పూర్తి నిరాధారమైనవిగా పేర్కొంది. నేరారోపణల ప్రకారం ఎఫ్‌బిఐ ప్రత్యేక ఏజెంట్లు అదానీ గ్రీన్ ఎనర్జీ ఎగ్జిక్యూటివ్‌డైరెక్టర్ సాగర్‌అదానీకి సెర్చ్‌వారెంట్, గ్రాండ్ జ్యూరీ సబ్ పోనాతో మార్చి 2023లో సేవలందించారు.



## సిల్వర్ ఇటిఎఫ్‌లకు డిమాండ్

**కోల్‌కతా, నవంబరు 23:** ఇటీవల కొత్తగా ఈటీఎఫ్‌ల పెట్టుబడులు ఆకట్టుకుంటున్నాయి. దీంతో యేడాది కాలంగా ఇటిఎఫ్ నిర్వహణలోని ఆస్తులు (ఏయూఎం) విలువ నాలుగు రెట్లు ఎగిసింది. వెరసి గత నెల వెండి ఇటిఎఫ్‌ల ఏయూఎం రూ. 12,331 కోట్లను తాకింది. 2023 అక్టోబర్‌లో ఈ విలువ కేవలం రూ.2,845 కోట్లుగా నమోదైంది. ఇన్వెస్టర్లు సిల్వర్‌ను దేశీయంగా పెరుగుదలతో పాటు, రాజకీయ, భౌగోళిక అనిశ్చితులకు హెడ్జింగ్‌గా భావించడం ఇందుకు జతకలిసినట్లు రేటింగ్ సంస్థ పేర్కొంది. ఈ వివరాల ప్రకారం, సిల్వర్ ఇటిఎఫ్‌లకు 2022లో తెరతీశారు. వీటి అందుబాటు, పారదర్శకతల కారణంగా రిటైల్ ఇన్వెస్టర్ల నుంచి వీటికి డిమాండ్ పెరుగుతోంది. దీంతో సిల్వర్ ఇటిఎఫ్ ఫోలియోల సంఖ్య 215 శాతం జంప్ చేసి 4:47 లక్షలకు చేరింది. 2023 అక్టోబర్‌లో ఇది 1.42 లక్షలు మాత్రమే. ఈ కాలంలో నికర పెట్టుబడులు 24శాతం ఎగశాయి. రూ.643 కోట్లను చేరాయి. మరోపక్క మార్కెట్లో 2023 ఏప్రిల్‌లో 8 వెండి ఇటిఎఫ్‌లు నమోదుకాగా, 2024 ఆగస్టు 12కు పెరిగిన ఇక్రా అనలిటిక్స్ మార్కెట్ డేటా హెడ్, సీనియర్ వీపీ అశ్వినీ కుమార్ వెల్లడించారు. ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు, రాజకీయ, భౌగోళిక అనిశ్చితులు కొనసాగుతుండడంతో సిల్వర్ ఇటిఎఫ్‌లకు డిమాండ్ కొనసాగుతున్నట్లు కుమార్ అంచనావేశారు. సులభంగా స్టోర్ చేయగలగడం, తగినంత లిక్విడిటీ, చౌక వ్యయాలు వంటి అంశాలు సిల్వర్ ఇటిఎఫ్‌లకు ఆకర్షణను పెంచుతున్నాయి. ఫిజికల్ కొనుగోళ్లకు జీఎస్టీ వర్తించే సంగతి తెలిసిందే. స్టాక్ ఎక్స్‌చేంజీలలో లిస్ట్ కావడంతో పెట్టుబడులకు లిక్విడిటీ కూడా ఉంటుంది. యూనిట్ల రూపంలో సులభంగా లావాదేవీలు చేపట్టవచ్చని కుమార్ తెలియజేశారు. ఇతరత్రా పెట్టుబడులు ఉత్తమ రిటర్నులను కూడా అందజేస్తాయి. నెలరోజుల్లో 7.6శాతం, 3నెలల్లో 16 శాతం, 6 నెలలు పరిగణిస్తే 20.25 శాతం సగటున రాబడినిచ్చాయి. ఏడాది కాలాన్ని తీసుకుంటే 32.5 శాతం రిటర్నులు అందించాయి. ఇదేకాలంలో గోల్డ్‌ఇటిఎఫ్ రాబడులతో తరచుగా ఇవి అధికం కావడం విశేషం.




## వచ్చే యేడాది నుంచే టెలికం కొత్త రూల్స్

**న్యూఢిల్లీ, నవంబరు 23:** ప్రభుత్వం టెలికాం నిబంధనలను ఎప్పటికప్పుడు మారుస్తుంది. టెలికాం చట్టంలో కొన్ని కొత్త నిబంధనలు చోటు చేసుకున్నాయి. రిలయన్స్ జియో, ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా, బీఎస్ఎన్ఎల్ సహా దేశంలోని అన్ని టెలికాం సర్వీస్ ప్రొవైడర్లను ప్రభావితం చేసే ఒక ప్రధాన నియమమార్పు జనవరి 1, 2025 నుండి అమలులోకి రాబోతోంది. రైట్‌ఆఫ్ వే పర్మిట్ రూల్ జనవరి1 నుంచి అమలులోకి వస్తుంది. అన్ని రాష్ట్రాలు దీనిని అనుసరించాలని ఆదేశించింది. ఆప్టికల్ ఫైబర్ లైన్లు, టెలికాం టవర్ల సంస్థాపనను పెంచడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్ (డాట్) సెక్రటరీ నీరజ్ మిట్టల్ ఒక లేఖలో, రో పాలసీలలో రాబోయే మార్పుల గురించి సంబంధిత అధికారులకు తెలియ జేయాలని రాష్ట్రాలను కోరారు. కొత్తఆర్‌ఒడబ్ల్యూ నియమాలు దేశంలో టెలికాం మౌలిక సదుపాయాల నిర్మాణాన్ని పెంచుతాయని, భారతదేశం అంతటా 5జి టెక్నాలజీని వేగంగా రోల్ అవుట్ చేయడానికి కూడా దోహద పడుతుందని మిట్టల్ చెప్పారు. నవంబర్ 30లోగా సమాధానం ఇవ్వాలి. ఇది ఆప్టికల్ ఫైబర్, టెలికాం టవర్లను ఏర్పాటు చేయడంలో వేగవంతం చేయనుంది. టెలికాం ఆపరేటర్లు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రొవైడర్లు కూడా దీని నుండి చాలా సహాయం పొందబోతున్నారు. ఈ విషయమై అన్ని రాష్ట్రాల కార్యదర్శులకు డీఓటీ సెక్రటరీ నీరజ్ మిట్టల్ లేఖ రాశారు. నవంబరు 30 లోగా ప్రతి ఒక్కరూ భరోసా కల్పించాలని. జనవరి 1 నుంచి రో పోర్టల్ కొత్త నిబంధనలు అమల్లోకి వస్తాయని తెలిపారు.కొత్త రూల్ జనవరి 2025 నుండి అమలులోకి రావాలని, ప్రస్తుతం ఉన్న రో రూల్ ఇక్కడితో ఆగాలని లేఖలో పేర్కొన్నారు. అంటే ఇప్పుడు కొత్త రూల్ అమల్లోకి రానుంది. కొత్త రూల్ వచ్చిన తర్వాత, రాష్ట్రాలకు మరింత అధికారం ఇవ్వనుంది. తద్వారా ఈ విషయంపై అధికారానికి స్పష్టత ఇవ్వవచ్చు. రో రూల్ అంటే ఏమిటి? ఆర్‌ఒడబ్ల్యూ నియమం అనేది ప్రభుత్వ లేదా ప్రైవేట్ ఆస్తిపై మొబైల్ టవర్లు, ఇతర టెలికాం స్థాపన కోసం ప్రమాణాలను తప్పనిసరి చేసే సూచనల సమితి. ప్రజా భద్రత, పారదర్శకతకు ప్రాధాన్యతనిస్తుంది. అందుకే ఈ నియమాన్ని ఆస్తి యజమానులు, టెలికాం ప్రొవైడర్లు ఇద్దరూ తప్పనిసరిగా అనుసరించాలి. ప్రాపర్టీ యజమానులు, టెలికాం ప్రొవైడర్లు రో నియమాలను మాత్రమే అనుసరిస్తారు. ఎందుకంటే దీని కింద ప్రజల భద్రత, పారదర్శకతకు చాలా ప్రాముఖ్యతఇస్తుంది. జనవరి1, 2025 నుండి కొత్త నియమం రాబోతోంది.



## స్టాక్ మార్కెట్‌పై మహారాష్ట్ర ఎన్నికల ప్రభావం..


**ముంబై, నవంబరు 23:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు స్టాక్ మార్కెట్లపై ప్రభావం చూపిస్తాయా లేదా, చూపిస్తే వచ్చే సోమవారం స్టాక్‌మార్కెట్ తీరు ఎలా ఉంటుంది. గతంలో ఎలా ఉందనే విషయాలను ఇక్కడ తెలుసుకుందాం. స్టాక్ మార్కెట్‌పై మహారాష్ట్ర ఎన్నికల ప్రభావం తగ్గుతుందా, పెరగనుందా.. ఈ ఎన్నికల్లో ఎగ్జిట్ పోల్స్‌లో చాలా సర్వేలు బీజేపీ నేతృత్వంలోని కూటమి గెలుస్తుందని చెప్పాయి. ఈ క్రమంలో వెలువడిన ఫలితాలలో బీజేపీకూటమి మెజారిటీ 145 స్థానాల కంటే ఎక్కువ ప్రాంతాల్లో ఆధిక్యంలో ఉంది. అయితే ఈ ఎన్నికల ఫలితాల ప్రభావం వచ్చే సోమవారం స్టాక్ మార్కెట్లపై ప్రభావం చూపుతుందా.. చూపితే ఎలా ఉంటుందనే వివరాలను ఇక్కడ తెలుసుకుందాం. దీనికి ముందు పలు ఎగ్జిట్ పోల్స్‌లో సర్వేలు బీజేపీ కూటమి గెలుస్తుందని చెప్పడంతో శుక్రవారం స్టాక్‌మార్కెట్లు పుంజు కున్నాయి. స్టాక్ మార్కెట్లు 7వారాల క్షీణత తర్వాత అద్భుతమైన పునరాగమనం చేశాయి. దీనికి ముందు అదానీ లంచం కేసు కూడా స్టాక్‌మార్కెట్ సెంటిమెంట్‌ను ప్రభావితం చేసింది. మహారాష్ట్రలో ఎన్నికల ఫలితాల తర్వాత బీజేపీ నేతృత్వంలోని మహాకూటమి విజయం సాధిస్తే స్టాక్‌మార్కెట్లు ఇంకా పుంజుకుంటాయని పలువురు నిపుణులు అభిప్రాయం వ్యక్తంచేశారు. కానీ మరికొంతమంది మాత్రం తగ్గే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. మహారాష్ట్ర అసెంబ్లీలో హంగ్ ఏర్పడే అవకాశం ఉంటే స్టాక్ మార్కెట్లు ఒడిదొడుకులకు లోనుకావచ్చని నిపుణులు చెబుతున్నారు. బీజేపీ విజయం మార్కెట్ సెంటిమెంట్‌ను మెరుగుపరుస్తుందని అంటున్నారు. మరి కొంత మంది మాత్రం స్టాక్ మార్కెట్ ప్రభావాన్ని అతిగా అంచనా వేయవద్దని హెచ్చరిస్తున్నారు. అయితే గతంలో ఎన్నికల సమయంలో స్టాక్ మార్కెట్లు ఎలా ప్రభావితం అయ్యాయనే విశేషాలను కూడా ఇప్పుడు చుద్దాం. గతంలో స్టాక్ మార్కెట్ తీరు మహారాష్ట్ర ఎన్నికల సమయంలో స్టాక్ మార్కెట్ పనితీరు గతంలో ఎలా ఉందంటే, 2004-2009 సమయంలో నిఫ్టీ 165.43 స్థాయికి చేరుకుంది. (2009-2014)లో 53, (2014-2019)లో 45.31, (2019-2024)లో 119.85 పెరిగింది. ఇదే సమయంలో సెన్సెక్స్ 197.04, 59.75, 45.44, 93.62 వృద్ధి చెందింది. ఇది ఆర్థిక వృద్ధి, సంక్షోభాల నుంచి కోలుకోవడం, కోవిడ్19 వంటి సవాళ్ల సమయంలో హెచ్చుతగ్గులకు లోనైంది.



## వాణిజ్యం

## ప్రపంచ కుబేరుడిగా 'మస్క్'

**వాషింగ్టన్, నవంబరు 23:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయంలో ఎలాన్ మాస్క్ (ఎలోన్ మస్క్) కీలకపాత్ర పోషించిన విషయం తెలిసిందే. ఈ కారణంగానే ఆయన సంపద కూడా భారీగా పెరుగుతోంది. తాజాగా 334.3 బిలియన్ డాలర్ల నికర సంపదతో కనిపిస్తున్నాయి. ఎన్నికల రోజు నుంచి టెస్లా స్టాక్ 40 శాతం పెరగ్గా, శుక్రవారం ఒక్కరోజే 3.8 శాతం పెరిగింది. దీనితో మాస్క్ సంపద 320 బిలియన్ డాలర్ల మార్కును దాటేశారు. ప్రస్తుతం ఆయన 334.3 బిలియన్ డాలర్ల నికర సంపదతో ప్రపంచ కుబేరుడిగా చరిత్ర సృష్టించారు. అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్‌తో సన్నిహిత సంబంధాల కారణంగానే మాస్క్ సంపద భారీగా పెరిగినట్లు నిపుణులు వెల్లడిస్తున్నారు. అదేక్రమంలో ట్రంప్ తన కార్యవర్గంలో మసక్కు కీలక బాధ్యతలు అప్పగించిన విషయం తెలిసిందే. ఇది కూడా ఓ కారణంగా చూస్తున్నారు. ఇక, అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌నకు మాస్క్ మద్దతు తెలిపిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఆయనతో కలిసి ప్రచారం చేయడంతో పాటు పెద్ద మొత్తంలో విరాళాలు కూడా ఉన్నాయి. ఎన్నికల్లో ట్రంప్ విజయం సాధించాక మసక్కు ఆయన కార్యవర్గంలో కీలక బాధ్యతలు అప్పగించారు. డిపార్ట్మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియెన్సీ (డోజ్) సంయుక్త సారథులుగా మాస్క్, వివేక్ రామస్వామిలను నియమించారు.



## బిట్‌కాయిన్ ఆల్‌టైమ్ రికార్డు

**వాషింగ్టన్, నవంబరు 23:** అమెరికలో ఇటీవల జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించిన విషయం విదితమే. ట్రంప్ అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత క్రిప్టో కరెన్సీ బిట్ కాయిన్ విలువ క్రమక్రమంగా పెరుగుతోంది. ఫస్ట్ టైం 99వేల డాలర్లు దాటి రికార్డు సృష్టించింది. త్వరలోనే బిట్‌కాయిన్ విలువ లక్ష డాలర్లకు చేరుకునే అవకాశాలున్నాయని మార్కెట్ నిపుణులు భావిస్తున్నారు. కాగా క్రిప్టో కరెన్సీల విషయంలో ట్రంప్ వైఖరి పాజిటివ్‌గా ఉండొచ్చనే అంచనాలే ఈ కాయిన్ వాల్యూ పెరగడానికి కారణమని విశ్లేషిస్తున్నారు. గత రెండు వారాల్లో బిట్ కాయిన్ విలువ 40శాతం పెరిగింది. 2022లో 17వేల డాలర్లుగా ఉన్న క్రిప్టో కరెన్సీ వాల్యూ ఆ తర్వాత రెండేళ్లలో లక్ష డాలర్ల రికార్డుకు చేరువవ్వడం విశేషం. మరోవైపు మునుపెన్నడూ లేని విధంగా బిట్‌కాయిన్ వాల్యూ పెరగడంతో సెంట్రల్ బ్యాంకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. క్రిప్టో కరెన్సీ విలువ ఇలానే పెరిగితే పలు దేశాల ఆర్థిక వ్యవస్థలు దెబ్బతినే ప్రమాదముందని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.